తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ : fb.com/vaartha
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
15-2-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 14 పేజీలు: 10+4 వెల: 6.50





శుక్రవారం గాంధీభవన్‌లో పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌కు హాజరైన మంత్రులు, అధికారులు

# ప్రధాని మోడీ 'కన్వర్టెడ్ బిసి'

>> ఉన్నతవర్గంలో ఉన్న ఆ కులంను ఆయన ముఖ్య మంత్రి కాగానే బిసిల్లో చేర్చారని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రధానమంత్రి కన్వర్టెడ్ బిసి అని ఆయన కులం గురించి ఆపా మహిగా చెప్పకంటేదని అన్ని తెలుసుకొని మాట్లాడుతున్నానన్నారు. ప్రజలు మీరే ఆలోచించుకోవాలని ఆయన కోరారు. దేశ వ్యాప్తంగా కుల గణన చేయాల్సి వస్తుందని బిజెపి నేతలు వ్యతిరేకిస్తున్నారు. దేశంలో అత్యంత ముఖ్యమైన రెండు సమస్యలకి మన రాష్ట్రంలో పరిష్కారం దొరికింది. ప్రభుత్వం మీద ఆరోపణలు, అపోహలు సృష్టించాలని ఎంతో మంది ప్రయత్నం చేస్తున్నారు. రాహుల్ గాంధీ సామాన్య ప్రజల కోసం వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. పక్క రాష్ట్రంలో పార్టీకి సీట్లు రావని తెలిసిన, దేశంలో అధికారం కోల్పోయిన తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధీ. మైనార్టీలు రిజర్వేషన్లు పొందడం రాజ్యాంగం కల్పించిన హక్కు. సమగ్ర కుటుంబ సర్వే అధికారికంగా ఎందుకు వెబ్సైట్‌లో పెట్టలేదు. సర్వేలో పేర్లు నమోదు చేయనప్పుడు కెసిఆర్ కుటుంబంకు తెలంగాణలో నివసించే హక్కు లేదు. జన జీవన స్రవంతిలో కెసిఆర్ కుటుంబం లేదని ఎద్దేవా చేశారు. కెసిఆర్ కుటుంబం, గ్యాంబ్లర్ల లెక్కలు బయట పడతాయని కుల గణనలో పాల్గొనలేదు. కొంత మంది తెలవకుండా కెసిఆర్ కుట్రలకు సహకరిస్తున్నారని రేవంత్ ఆవేదన చెందారు. కులగణన, ఎస్సీ వర్గీకరణపై పక్కాగా చేసిన మాలెక్కను తప్పంటారా అని బిఆర్ఎస్‌ను నిలదీశారు. కెసిఆర్ ఒక్క రోజే సర్వే చేసి కాకిలెక్కలు చూపించారని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. చెట్ల మీద విస్తరాకులు కుట్టినట్టుగా గతంలో సర్వే చేశారు. గ్యాంబ్లర్స్ అంతా బీఆర్ఎస్‌లోనే ఉన్నారు. కులాల లెక్కలు ఎప్పటికీ తేలకూడదనే ఆ పార్టీ నేతలు పన్నాగం పన్నుతున్నారు. కెసిఆర్ లాంటి వాళ్లు తెలిసి, బలిసి సర్వేలో పాల్గొనలేదు. జనాభా లేకపోయినా రావులంతా పదవులు పంచుకున్నారు. బిసిలు ఆ లెక్కలు అడుగుతారని అడ్డుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన నా కోసం కాదు.. క్రమశిక్షణ కలిగిన సిఎంగా కులగణన చేయించా. దొంగ లెక్కలు చెప్పాలనుకుంటే మా కులాన్ని ఎక్కువ చూపించేవాళ్లం. బిసి కులగణనకు రెండో విడత కూడా అవకాశం ఇచ్చాం. కులగణన సర్వేలో పాల్గొనని కెసిఆర్, కెటిఆర్, హరీశ్‌రావును సామాజిక బహిష్కరణ చేయాలని తీర్మానం చేశాం. లెక్కల్లో పాల్గొనాలని కెసిఆర్, కెటిఆర్ ఇక్క ముందు దప్పు కొట్టండి" అని అన్నారు.

**అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్‌కు రెండుకళ్ల సిద్దాంతం : టిపిసిసి చీఫ్ ఎమ్మెల్సీ మహేష్**

కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణ చారిత్రాత్మక నిర్ణయాలు అని టిపిసిసి చీఫ్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ల సిద్ధాంతంతో కాంగ్రెస్ పాలన సాగుతోందని వివరించారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్దత కల్పిస్తామని అన్నారు. స్వాతంత్రం వచ్చాక దేశంలో తొలిసారిగా కులగణన సర్వేను జరుపాలనే సంకల్పంతో నిర్ణయం తీసుకొందని ఇది తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందని అన్నారు. వచ్చే కాంగ్రెస్ కార్యకర్తల కృషితో పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆయన అన్నారు. సిఎం రేవంత్, మంత్రుల బృందం చిత్త శుద్ధితో పాలనను సాగిస్తోందని ఆయన కితాబు ఇచ్చారు. రాహుల్ గాంధీ ఆలోచన, ఆశయం మేరకు కులగణన సర్వే నిర్వహించాం అని అన్నారు. 40 ఏళ్ల కలను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది. పిసిసి కార్యవర్గంతో పాటు ఇతర పదవులకు భర్తీ కోసం కసరత్తు జరుగుతోందని అన్నారు. కులగణన సర్వేను శాస్త్రీయ బద్ధంగా ప్రభుత్వం నిర్వహించామని తెలిపారు. కుల సర్వేపై ప్రతిపక్షాలు పనికట్టుకొని అసత్యాలు ప్రచారం చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీలోని కొంతమంది కార్యకర్తలు తండ్రి మీద కొడుకులకి అలక బూనిన మాట వాస్తవం.వారందరికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను అని అన్నారు.

కుల సర్వే, ఎస్సీ వర్గీకరణను గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ నేతలు, కార్యకర్తల మీద ఉందని తెలిపారు. ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అణగారిన కులాల్లో అసమానతలు రూపుమాపడానికే రిజర్వేషన్లు వర్గీకరిస్తున్నామని అన్నారు. ఈ వర్గీకరణ ఏ కులానికో, వర్గానికో వ్యతిరేకం కాదు తెలిపారు. అన్నదమ్ములుగా ఎవరి వాటా వారు తీసుకుందామని చెప్పారు. ఒక కుటుంబంలా కలిసుందాం అనిపిలుపు నిచ్చారు. మనందరి నాయకుడు, మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పిన సమానత్వాన్ని సాధిద్దాం అని అన్నారు. షెడ్యూల్ కులాలకు రాజ్యాంగం 15 శాతం రిజర్వేషన్లు కల్పించింది. ఈ రిజర్వేషన్లను కొన్ని కులాల ప్రజలు సమర్థవంతంగా ఉపయోగించుకుని లబ్ది పొందగా, వారితో పోటీ పడలేక మరికొన్ని కులాల ప్రజలు వెనుకబడిపోయారు. దీనివల్ల షెడ్యూల్ కులాల్లో అసమానతలు పెరిగిపోయాయి. ఈ అసమానతలు ప్రజల్లో అసంతృప్తికి, అభద్రతకు, ఆందోళనలకు కారణమయ్యాయి. రాజ్యాంగం అమలులోకి వచ్చిన 25 సంవత్సరాలకే ఈ అసంతృప్తి పెరిగింది. ఈ అసమానతలను తగ్గించడానికి, మొదటగా 1975లో పంజా బ్‌లో నాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేసిందని గుర్తుచేశార. 59 షెడ్యూల్డ్ కులాలను ఎబిసిడి గ్రూపులుగావిభజించి, వర్గీకరణ అమలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, దామోదర్ రాజా నర్సింహ, పొన్నం ప్రభాకర్‌లతో పాటు ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ లు, ఎమ్మెల్సీలు నాయకులు పాల్గొన్నారు.



శుక్రవారం బెంగుళూరులో అంతర్జాతీయ మహిళాసదస్సును ప్రారంభిస్తున్న రాష్ట్రపతి ముర్ము, చిత్రంలో రవిశంకర్

# బిసి రిజర్వేషన్లపై రెండు బిల్లులు!

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** బిసి రిజర్వేషన్లకు సంబంధించి రెండు బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించేందుకు కసరత్తు చేస్తోంది. ఇందుకు గాను స్థానిక సంస్థల్లో బిసిలకు రిజర్వేషన్ల పెంపు, విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం మరొక బిల్లును పెట్టాలనే దిశగా ఆలోచన చేస్తున్నట్లు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారవర్గాల ద్వారా సమాచారం అందింది. ఈ రెండు బిల్లులను అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టే వీలుంది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల కోసం బి వెంకటేశ్వరరావు నేతృత్వంలోని ప్రత్యేక కమిషన్ ఇప్పటికే ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఈ విధంగానే విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీ రిజర్వేషన్లకు కూడా మరో కమిషన్ ఉండాలని భావిస్తోంది. విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు పెంచాలంటే దానికి కమిషన్ నిర్ధారించే అవసరం తప్పనిసరిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే కమిషన్ నివేదికను ప్రామాణికంగా తీసుకుని సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తోంది. అవసరమవుతుంది. బిసిలకు విద్య, ఉద్యోగ రంగాల్లో ఇప్పటివరకు ఉన్న ప్రాతినిధ్యాన్ని లెక్కించి, పరిశీలించి, కమిషన్ నివేదిక ఇస్తేనే ఆ ప్రక్రియకు బలం చేకూరుతుంది. ఈ నేపథ్యంలో రెండు ప్రత్యేక బిల్లులు అవసరమని భావిస్తోంది. అయితే స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు సంబంధించిన అంశాలపై ఇప్పటివరకు దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వమూ ఒకే బిల్లును పెట్టలేదు. తమిళనాడులో రిజర్వేషన్లు అధికంగా విద్య, ఉద్యోగాల్లో మాత్రమే 69 శాతం మేర అమల్లో ఉన్నాయి. అక్కడ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు లేవు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో బిసి రిజర్వేషన్ల విషయమై పటిష్టమైన విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

# రూ.3.86 లక్షల కోట్ల రుణాలు

>> జరిగింది.

**రాష్ట్రంలో వేగంగా వృద్ధి రేటు: విక్రమార్క**

ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రూ.15.2 లక్షల కోట్ల జిఎస్‌డీపీతో, 14.5 శాతం వృద్ధి రేటుతో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో ఒకటన్నారు. తెలంగాణ వార్షిక తలసరి ఆదాయం రూ.3.56 లక్షలుగా చెప్పారు. గ్రామీణ వర్గాల ప్రయోజనం కోసం అంచనా వేసిన లక్ష్యాలను పూర్తిగా అధిగమించేలా బ్యాంకులు పని చేయాలన్నారు. రాష్ట్రంలో సమర్థవంతమైన వ్యవసాయం, నీటి పారుదల రంగాలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సబ్సిడీల సాయంతో శాస్త్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలన్నారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ దిశగా కృషి చేస్తుందని చెప్పారు. బిందు సేద్యం ద్వారా తక్కువ నీటి వినియోగంతో ఉత్పాదకతను సాధించాలని, ఇందుకు సహకరించాలన్నారు.

**వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత: తుమ్మల**

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయం మరియు అనుబంధ రంగాల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తుమ్మల మాట్లాడుతూ రైతులు పొందిన రుణాలను రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకులకు చెల్లించిందన్నారు. ఆయిల్ పామ్ సాగుకు అన్ని జిల్లాల్లో అర్హత ఉన్న 20 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ఉచిత విద్యుత్, నీటిపారుదల ద్వారా రైతులకు ప్రభుత్వం మద్దతు ఇస్తోందని వెల్లడించారు. రైతులు మాత్రమే కాకుండా వారి కుటుంబాలు కూడా ఎదిగేలా రుణాలు అందించడం ద్వారా మద్దతు ఇవ్వాలని బ్యాంకులను కోరారు. అలాగే నూనెగింజల, పండ్లు, కూరగాయల ఉత్పత్తి, నిల్వమరియు ఎగుమతి మొదలైన వాటిని ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతీయ కార్యాలయం నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ బి ఉదయ్ భాస్కర్ ప్రసంగిస్తూ దేశంలోనే తెలంగాణ అతి చిన్న రాష్ట్రం అన్నారు. అయితే జాతీయ సగటు రూ.2.12 లక్షల కంటే 1.6 రెట్లు ఎక్కువ తలసరి ఆదాయంతో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా పేర్కొన్నారు. బియ్యం ఉత్పత్తిలో దేశంలోనే అగ్రగామిగా నిలిచేందుకు తెలంగాణ అద్భుతమైన పురోగతి సాధించిందని చెప్పారు. భారతదేశ మొత్తం బియ్యం ఉత్పత్తికి 12 శాతం మేర రాష్ట్రం తోడ్పడుతుందన్నారు. అలాగే పౌల్ట్రీ ఉత్పత్తిలో రాష్ట్రం 3వ స్థానంలో ఉందని వివరించారు. దేశంలోని మొత్తం బియ్యం ఉత్పత్తిలో 9.39 శాతం, మరియు మాంసం ఉత్పత్తిలో 4వస్థానంలో ఉంది, రాష్ట్రంలో వ్యవసాయం మరియు గ్రామీణాభివృద్ధి యొక్క ఉమ్మడి లక్ష్యాన్ని సాధించడానికి నాబార్డ్ రాష్ట్ర ప్రభుత్వంతో సన్నిహిత సమన్వయం మరియు సహకారంతో పనిచేస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

# మీనాక్షి నటరాజన్

>> -జమ్మూకాశ్మీర్, లడఖ్‌లకు ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. 9 రాష్ట్రాలకు కొత్తగా నియ మితులైన ఎఐసిసి ఇన్‌ఛార్జ్‌లు వీరే... రజనీ పాటిల్ - హిమాచల్ ప్రదేశ్, చండీగఢ్, బి.కె. హరిప్రసాద్ - హర్యానా, హరీష్ చౌదరి - మధ్యప్రదేశ్, గిరీష్ చోడంకర్ - తమిళనాడు, పుదుచ్చేరి, అజయ్ కుమార్ లల్లు - ఒడిశా, కె. రాజు - జార్ఖండ్, మీనాక్షి నటరాజన్ - తెలంగాణ, సప్తగిరి శంకర్ ఉలక - మణిపూర్, త్రిపుర, సిక్కిం, నాగాలాండ్, కృష్ణ అల్లవారు -బీహార్ నియమితులయ్యారు. కాగా, ఎఐసిసి తరఫున తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా మీనాక్షి నటరాజన్‌కు రాష్ట్ర కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. మీనాక్షి నటరాజన్‌కు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఎఐసిసి ఇంచార్జ్‌గా మీనాక్షి నటరాజన్ నియామకం మంచి పరిణామం.. ఆమె అత్యంత నిజాయితీ గల నేత, అతి సామాన్య జీవితాన్ని గడుపుతూ అందరికి ఆదర్శంగా ఉండే నాయకురాలు అని చెప్పారు. ఆమె రాజకీయ జీవితం కాంగ్రెస్‌లో ఎన్ఎస్‌యుఐ నుంచి ఉంది. ఎన్ఎస్‌యుఐ జాతీయ అధ్యక్షురాలిగా ఆమె పని చేసారు. ఇప్పుడు రాజీవ్ గాంధీ పంచాయతీ సంఘటన్ జాతీయ అధ్యక్షురాలుగా పని చేస్తున్నారు. ఆమె పనితీరు అందరికి ఆదర్శమని తెలిపారు.

# హైకోర్టుకు ముగ్గురు శాశ్వత న్యాయమూర్తులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి14:** తెలంగాణ హైకోర్టులో అదనపు న్యాయమూర్తులుగా పని చేస్తున్న ముగ్గురు శాశ్వత న్యాయమూర్తులుగా నియామమయ్యారు. జస్టిస్ లక్ష్మీనారాయణ అలిశెట్టి, జస్టిస్ అనిల్‌కుమార్ జూకంటి, జస్టిస్ సుజనను శాశ్వత న్యాయమూర్తులుగా నియమిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. వారితో హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ శుక్రవారం ప్రమాణస్వీకారం చేయించారు. ముగ్గురు న్యాయమూర్తులు 2023 జులై 31న అదనపు న్యాయమూర్తులుగా బాధ్యతలు చేపట్టారు. వీరిని శాశ్వత న్యాయమూర్తులుగా నియమించేందుకు ఇటీవల సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసులను పరిగణనలోకి తీసుకున్న కేంద్రం ఆ ముగ్గురిని శాశ్వత న్యాయమూర్తులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఈ క్రమంలో మొదటి కోర్టు హాలులో తాతాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ ప్రమాణస్వీకారం చేయించారు.

# బహిరంగ చర్చకు సిద్ధమా?

>> చెల్లెళ్లకు ఉన్నతవిద్యాసంస్థల్లో ప్రవేశాలు లభిస్తున్నాయన్నారు. ఒకటా రెండా? బిసిల అభ్యున్నతికోసం మోదీ ప్రభుత్వం చేస్తున్న పనుల జాబితాను నేను ఇవ్వగలను, మరి మీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తోంది? అని ప్రశ్నించారు. కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు.. రాష్ట్రమంతా అట్టహాసంగా సర్వే నిర్వహించి తమకు అన్యాయం చేశారని బిసి సంఘాలే విమర్శలు చేస్తున్నాయి. ఇంత అసమగ్రంగా సర్వే చేశారంటూ మండిపడుతున్నాయి. దీన్నుంచి తప్పించుకోవడానికి, మీరు మోదీ మీద విమర్శలు చేస్తున్నారు. మీ అసమర్థతమీద చర్చను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల వాగ్దానం సందర్భంగా.. ఐదేళ్లకు లక్షకోట్లు, ఏడాదికి రూ.20వేల కోట్ల బడ్జెట్ ఇస్తామని అని.. ఎంతవరకు పూర్తిచేశారో ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకోండి అని అన్నారు. ఇచ్చిన వాగ్దానాన్ని నిలుపోలేక.. మోదీని తక్కువచేసి తప్పించుకుందామనుకుంటున్నారు. ఇదేనా మీ చిత్తశుద్ధి అని ప్రశ్నించారు.తెలంగాణలో బీసీల పురోగతికోసం రాష్ట్ర బడ్జెట్‌లో రేవంత్ సర్కారు ఎంత కేటాయించింది? ఎంత విడుదల చేసింది? ఒక్కటంటే ఒక్క బిసి వర్గమైనా మీ పాలనలో సంతోషంగా ఉన్నారా? అని ప్రశ్నించారు. నామినేటెడ్ పోస్టుల విషయంలోనూ బిసిలకు అన్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ కాదా? 75 ఏళ్లో ఒక్క బిసినైనా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిని చేసిందా? అని ప్రశ్నించారు. తెలంగాణలో అధికారంలోకి వస్తే.. బిసిని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించిన పార్టీ బిజెపి అనవసరంగా బిజెపిపై, మోడీపై విమర్శలు చేస్తే.. ప్రజలు ఊరుకోరు. మోడీని విమర్శిస్తే బిసి సమాజమే సరైన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు.

# డిటెన్షన్ విధానం!

>> చేస్తారు. అంటే మొదటి సంవత్సరంలో 40 క్రెడిట్స్ ఉంటే వాటిలో 10 క్రెడిట్స్ పాసైతే రెండోసంవత్సరంలోకి ప్రమోట్ చేస్తారు. అదే ఉస్మానియా యూనివర్సిటీలో అయితే మొత్తం క్రెడిట్లలో కనీసం 50 శాతం స్కోర్ చేస్తేనే రెండో సంవత్సరంలోకి ప్రమోట్ చేస్తారు. ఇక స్వయంప్రతిపత్తి (అటానమస్) కలిగిన ఇంజనీరింగ్ కళాశాలలు డిటెన్షన్ కోసం వారి స్వంత నిబంధనలను అమలు చేస్తున్నాయి. డిటెన్షన్ విధానంలో ఉన్నటువంటి ఈ పరిస్థితుల మూలంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలోనే రానున్న విద్యా సంవత్సరం నుంచి డిటెన్షన్ విధానంలో మార్పు తీసుకురావాలని ఉన్నత విద్యా మండలి భావిస్తోంది. ఇంజనీరింగ్ సిలబస్‌ను సవరించడానికి నిపుణుల కమిటీని ఏర్పాటు చేసిన తెలంగాణ ఉన్నత విద్యా మండలి త్వరలో విశ్వవిద్యాలయాల కోసం డిటెన్షన్ విధానానికి నిబంధనలను నిర్ణయించడానికి సిద్ధపడుతోంది. ఇంజనీరింగ్ విద్యలో కొనసాగుతున్న డిటెన్షన్ విధానంలో జెఎన్‌టీయూ హైదరాబాద్ అనుసరిస్తున్న నిబంధనలనే రాష్ట్రంలోని మిగిలిన యూనివర్సిటీల్లోనూ అమలు పరిచేలా నిబంధనలను మార్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

# అక్రమ వలసదారులను తీసుకొస్తాం

## అమెరికాలో ప్రధాని మోడీ

**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** చట్టవిరుద్ధంగా అమెరికాలో నివసిస్తున్న భారతీయులను స్వదేశానికి తీసుకువస్తామని ప్రధాని నరేంద్రమోడీ అమెరికా గడ్డమీదనే ప్రకటించారు. ఒకదేశంలోకి చట్టవిరుద్ధంగా ప్రవేశించేవారికి అక్కడ నివసించే హక్కు ఉండదని ఈ విదానం ప్రపంచమంతటికీ వర్తిస్తుందని అన్నారు. ఇరుదేశాల అధినేతలమధ్య జరిగిన కీలకభేటీ అనంతరం ట్రంప్, మోడీ ఇద్దరూ కలిసి మీడియా సమావేశంలోపాల్గొన్నారు. ఈసందర్భంగా అక్రమ ఇమ్మిగ్రేషన్‌పైమీడియా ప్రశ్నలకు ట్రంప్ సమాధానం ఇచ్చారు. అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న 104 మంది భారతీయులను ఇటీవలే తిప్పిపంపించింది. యువత పేదరికంలో ఉన్నవారు మోసపూరితంగా వలసదారులుగా మారుతున్నాంన్నారు. డబ్బు, ఉద్యోగాల ఆశచూపించి కొంతమంది వీరిని మోసంచేస్తున్నారని వారు అటుపై అక్రమ వలసదారులవుతున్నారని, వారికి తెలియకుండానే మానవ అక్రమరవాణా కూపంలోకి వెళుతున్నారన్నారు. ఈ దారుణాలను సమూలంగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఈ ప్రయత్నాల్లో భారత్‌కు ట్రంప్ పూర్తి సహకారం అందిస్తారని ఆశిస్తున్నట్లుమోడీ అన్నారు.

# తహవ్వుర్‌రాణాను భారత్‌కు అప్పగించేందుకు ట్రంప్ గ్రీన్‌సిగ్నల్!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** ముంబై ఉగ్రదాడి ఘటనలో దోషిగా తేలిన తహవూర్ రాణాను భారత్‌కు అప్పగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 26/11 ముంబై ఉగ్రదాడిలో నిందితుడైన అత్యంత ప్రమాదకరమైన వ్యక్తిని భారత్‌కు అప్పగిస్తున్నామంటూ ట్రంప్ విలేకరులతో అన్నారు. అంతేకాదు మరింత మంది నేరగాళ్ల విషయంలోనూ అదే నిర్ణయం తీసుకుంటామని ట్రంప్ హెచ్చరించారు.

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అమెరికా పర్యటనలో ఉన్న సమయంలో ట్రంప్ నుంచి ఈ ప్రకటన వచ్చింది. ట్రంప్ ప్రకటనపై మోదీ హర్షం వ్యక్తం చేశారు. ముంబై ఉగ్రదాడి నేరస్థుడిని భారత్‌కు అప్పగించే ప్రక్రియను వేగవంతం చేసిన ట్రంప్‌నకు ధన్యవా దాలు తెలిపారు. 64 ఏళ్ల తహవూర్ రాణా పాకిస్థాన్ మూలాలతో ఉన్న కెనడా పౌరుడు. 26/11 ముంబయి ఉగ్రదాడుల్లో కీలక సూత్రధారిగా అతడిని గుర్తించారు. ప్రస్తుతం రాణా లాస్ ఏంజెల్స్ జైల్లో శిక్ష అనుభవిస్తున్నాడు. అతడిని భారత్‌కు అప్పగించాలని భారత్ గత కొంతకాలంగా అమెరికాను కోరుతోంది. భారత ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి అమెరికా గతంలోనే సానుకూలంగా స్పందించింది.

# సదస్సుకు రండి

>> సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అందిస్తున్న ప్రోత్సాహకాలనువివరించారు. పారిశ్రామికాభివృద్ధిలో ఇతర రాష్ట్రాల కంటే వేగంగా దూసుకెళ్తున్న తెలంగాణకు కేంద్రం అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ జిల్లా రుక్మాపూర్, జనగాం జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ మెగా లెదర్ పార్కులు, నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలెప్‌మెంట్ కార్పోరేషన్(ఎన్ఐసీడీసీ) జహీరాబాద్ నోడ్ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# నేడు గిరిజన ఉద్యోగులకు ప్రత్యేక సెలవు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి14:** గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 15న ప్రభుత్వం సెలవు ప్రకటించింది.గిరిజన ఉద్యోగులకు శనివారం ప్రత్యేక క్యాజువల్ లీవ్ ఇస్తున్నట్లు జీవో జారీ చేసింది. అన్ని శాఖల్లో పనిచేస్తున్న గిరిజన ఉద్యోగులకు ఈ ఆదేశాలు వర్తిస్తాయని సిఎం శాంతికుమారి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అయితే పబ్లిక్ హాలిడే ఇవ్వాలని గిరిజన సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతుండగా, క్యాజువల్ లీవ్‌ను మంజూరు చేసింది.

# పరస్పరం అంగీకారం

>> విషయాల్లో మరింత ముందుకు వెళుతున్నారని ఐరోపా చర్యలు అమెరికాకు సంతృప్తికరంగా లేవన్నారు. ఇక చైనా మరింత భయంకరంగా ఉందని, కొత్తగా మొదటిసారి హయాంలో పదిశాతం కూడా పన్నులుండేవి కావని, తాను పగ్గాలుచేపట్టాక వందల బిలియన్ డాలర్లు పన్నుల రూపంలో వసూలుచేసామని ఆయన గుర్తుచేసారు. మిషన్ 500 పేరిట 2030నాటికి 500 బిలియన్ డాలర్లు ఇరుదేశాలమధ్య వాణిజ్య లక్ష్యం అని ట్రంప్ మోడీలు ప్రకటించారు. ఇరుదేశాధినేతల మధ్యజరిగిన చర్చల్లో కొత్తగా పదేళ్ల అమెరికా భారత్ కీలక రక్షణరంగ భాగస్వామ్య ఒప్పందంపై సంతకంచేసారు. జావెలిన్ యాంటి ట్యాంక్ క్షిపణులు, స్ట్రైకర్ సాయుధ పోరాట వాహనాలు, మరో ఆరు పి81 మారిటైమ్ సర్విలెన్స్ ఎయిర్‌క్రాఫ్ట్‌ల కొనుగోలుకు ఒప్పందంజరిగింది. ఆయుధనిబంధనలపరంగా అంతర్జాతీయ ట్రాఫిక్ నిబంధనలను అనుసరించి సాంకేతికత పరస్పర మార్పిడికి అవగాహనకు వచ్చినట్లు తెలిపారు. అలాగే పరస్పర రక్షణరంగ కొనుగోళ్ల ఒప్పందంతోపాటు ఇరుదేశాలనుంచి రక్షణకొనుగోళ్లకు సంబంధించిన ఒప్పందంపైనా సంతకాలుచేసినట్లు తెలిపారు. క్షిపణి, మారిటైమ్, సముద్రగర్భంలో యుద్ధసామగ్రి వంటి వాటిపైనా చర్చలు జరిగాయి. అలాగే ఐదోతరం యుద్ధవిమానాలు, సముద్రగర్భంలోని ఆయుధ వ్యవస్థను భారత్‌కు సరఫరాచేసేందుకు అంగీకారానికి వచ్చారు. బోయింగ్ సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్‌కు సంబంధించి 60యూనిట్లు సరఫరా, తక్కువ ప్రీక్వేన్సీ యాక్టివ్ టోడ్ సోనార్స్ సరఫరా వంటి వాటికి ఒప్పందాలు కుదిరాయి. రెండుదేశాలమధ్య మిషన్500 పేరిట ద్వైపాక్షిక వాణిజ్యం 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు చేరుకోవాలని లక్ష్యం విధించారు. అన్నిరంగాలను కవర్‌చేస్తూ వాణిజ్య ఆంక్షలను పరిష్కరించుకుంటూ పరస్పర సుంకాలపైనా ఒక అవగాహనకు వచ్చినట్లు తెలిపారు. అమెరికాలో 7.355 బిలియన్ డాలర్ల భారత పెట్టుబడులకు ఆమోదం తెలిపిదే 3వేలకుపైగా హైక్వాలిటీ ఉద్యోగాల కల్పనకు అమెరికా ముందుకువచ్చింది. ఇరుదేశాల ప్రభుత్వాలు, విద్యారంగం, ప్రైవేటురంగాల్లో ఆధునిక టెక్నాలజీల అన్వయింపుకోసం కూడా ఒప్పందంజరిగింది. భావితరం డేటాసెంటర్లు, కృత్రిమమేధ ప్రాసెసింగ్ భాగస్వామ్యాలను కూడా ప్రకటించారు. ఇక అంతరిక్షం, ఇంధనం, బయోటెక్నాలజీ రంగాల్లో ఇండస్ ఇన్నొవేషన్‌పేరిట రెండుదేశాలు సంయుక్త కృషిచేస్తాయి. అమెరికాలో భారత ఫార్మారంగం విస్తరణకు అంగీకారం కుదిరింది. సంక్లిష్ట ఔషధాలను అమెరికాలోకూడా తయారుచేసేందుకు ట్రంప్ మోడీలమధ్య అవగాహనేర్పడింది. లిథియం కోబాల్ట్ వంటి ఖనిజవనరులు హైటెక్ పరిశ్రమలకు మరింతగా అందించేందుకు నిర్ణయించారు. ఆదునిక టెక్నాలజీలపై మరింత పరిశోధనలకు రెండుదేశాల మధ్య ఒప్పందం చేసుకున్నారు. ఇంధన సంరక్షణ భాగస్వామ్యంపట్ల ప్రధాని మోడీ అమెరికా ట్రంప్‌లమధ్య కీలక అవగాహనకు వచ్చారు. అంతర్జాతీయ ఇంధన ఏజెన్సీలో శాశ్వత సభ్యత్వానికి ట్రంప్ మద్దతిచ్చారు. భారత్ అమెరికా 123 పౌర అణు ఒప్పందంతో మరింత ముందుకువెళ్లాలని, అమెరికా డిజైన్‌తో ఉన్న రియాక్టర్లను భారత్‌లోస్థాపించేందుకు నిర్ణయించారు. ఉగ్రవాదంపై ఉమ్మడిపోరుకు ఇరుదేశాలు అంగీకరించాయి. అలాగే ముంబయిదాడులు, పఠాన్‌కోట్ దాడులకు పాకిస్తాన్‌దే బాధ్యత అని మోడీ ప్రకటించారు. ఇక ముంబయిదాడుల సూత్రధారి తహావుర్ రాణాను భారత్‌కు అప్పగించేందుకు ట్రంప్ అంగీకరించారు.

# హీరోవిజయ్‌కి వైప్లస్ కేటగిరీ భద్రత!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** తమిళగ వెట్రి కళగం(టివికె) అధ్యక్షుడు ప్రముఖ తమిళ హీరో విజయ్ భద్రత పరంగా కేంద్ర హోంశాఖ కీలక నిర్ణయం ప్రకటించింది. ఆయనకు వైప్లస్ కేటగిరీ భద్రతను కొనసాగిస్తామని వెల్లడించింది. ఈమేరకు హోంశాఖ ఉత్తర్వులుసైతం జారీచేసింది. ఆయనభద్రతకు పొంచిఉన్న ముప్పును దృష్టిలో ఉంచుకుని ఇంటెలిజెన్స్ వర్గాల నివేదికల ఆధారంగా ఆయనకు వైప్లస్ కేటగిరీ భద్రతను కల్పిస్తున్నట్లు హోంశాఖ వెల్లడించింది. పార్టీ ఆవిర్భావంనుంచే టివికెకు భారీ సంఖ్యలో కార్యకర్తలుచేరడం, విజయ్‌పై అభిమానం చూపించడం వంటివి పెరిగిపోయాయి. ఈక్రమంలో రాష్ట్రంలో మారుతున్న రాజకీయ సమీకరణాలను పరిగణనలోనికి తీసుకుని టివికె చీఫ్ కూడా అడుగులువేస్తున్నారు. ఈక్రమంలోనే ఆయనకు భద్రత కల్పించాలన్న విజ్ఞప్తులు కూడా భారీగా అందాయి. వాటన్నింటిని పరిగణనలోనికి తీసుకున్న హోంశాఖ నిఘా వేగుల నివేదికల ఆధారంగా ఆయనకు వైప్లస్ కేటగిరీ భద్రతను ఏర్పాటుచేసింది. ఈ కేటగిరీలో ఇద్దరు వ్యక్తిగత సెక్యూరిటీ అధికారులతోపాటు మొత్తం 11 మంది భద్రతా సిబ్బంది ఆయనకు రక్షణగా ఉంటారు.

# పసిడి మరింత పైపైకి

>> రోజు 88,100గా ఉన్న ధరలు ఒక్కసారిగా 89వేలు దాటేసింది. అలాగే వెండిదరలు కూడా కిలో ఒక్కింటికి మళ్లీ లక్షరూపాయల మార్కుదాటింది. గురువారం రూ.98 వేలుగా ఉన్న దీనిధర ఒక్కోరోజులోనే రూ.2వేలు పెరిగి నాలుగునెలల గరిష్టానికి చేరింది. 99.5శాతం స్వచ్ఛత కలిగిన బంగారం సైతం రూ.1300 పెరిగి రూ.89వేలకు చేరింది. ఫ్యూచర్ కమోడిటీ మార్కెట్‌లో ఏప్రిల్ డెలివరీ బంగారం కాంట్రాక్టు పదిగ్రాములకు రూ.184 పెరిగి రూ.85,993కి చేరి పెరుగుదలనమోదుచేసింది. ఇక అంతర్జాతీయంగా బంగారం ఔన్సు ధర శుక్రవారం అత్యధికంగా 2960 డాలర్లకు చేరింది. వెండికూడా ఔన్స్ బంగారందర 34 డాలర్లకు చేరింది. అమెరికా దిగుమతులపై ఛార్జీలు విధించే అన్ని దేశాలపై ప్రతీకారసుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ప్రకటించడంప్రపంచ వాణిజ్యాన్ని అనిశ్చితిలోకి నెట్టింది. ఇప్పటికే చైనా వస్తువులపైసుంకాలువిదించారు. అమెరికా అధ్యక్షుడినుంచి కొనసాగుతున్న ఈ నేపథ్యంలో సురక్షిత పెట్టుబడులకు కేంద్రంగాభావిస్తు పసిడికొనుగోళ్లక ఇన్వెస్టర్లు మొగ్గుచూపుతున్నారు.

# మోడీకి ట్రంప్ అపురూప కానుక




**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** అమెరికాలో పర్యటించిన ప్రధాని మోడీకి అగ్రరాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ అరుదైన బహుమతిని మోడీకి ఇచ్చారు. రెండురోజుల పర్యటనలో ఉన్న ప్రధానిమోడీని అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ కలుసుకుని వివిధ అంశాలపై ఆయనతో భేటీ అయ్యారు. మిమ్మల్ని నేను చాలా మిస్ అయ్యాను మిత్రమా అని మోడీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇరువురూ కాసేపు ముచ్చటించుకన్నారు. తన ఫ్రెండ్‌మ ఓడీకి ట్రంప్ స్పెషల్ గిఫ్ట్ ఇచ్చారు. తాను స్వయంగా రాసిన అవర్ జర్నీ టుగెదర్ అనే పుస్తకాన్ని ప్రధానికి కానుకగా ఇచ్చారు. అది ఒక ఫోటోబుక్ గతంలో ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలోకీలక సందర్భాలు, స్పెషల్ ఈవెంట్స్‌లో మోడీతో ఉన్న ఫోటోలను అందులో చేర్చారు. 2019లో మోడీ అమెరికాలో పర్యటించారు. హూస్టన్‌లో నిర్వహించిన హౌడీమోడీ కార్యక్రమం నిర్వహించారు. తర్వాత 2020లో ట్రంప్ భారత్‌పర్యటనకు వచ్చినపుడు నమస్తేట్రంప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ రెండు కార్యక్రమాల ఫోటోలు ఈ పుస్తకంలో ఉన్నాయి. ఈ బుక్‌పై 'మిస్టర్ ప్రైమ్ మినిష్టర్ యూ ఆర్ గ్రేట్' అని రాసి ట్రంప్ సంతకంచేసి మోడీ చేతికి ఇచ్చారు. అంతేకాకుండా ఈపుస్తకంలో ఇద్దరూ ఉన్న ఫోటోలను మోడీకి ట్రంప్‌చూపించారు.

## వారం - వర్జ్యం

తేది : 15-02-2025, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
తదియ రా.11.53
ఉత్తర రా.1.38
వర్జ్యం : ఉ.7.05-8.51
దు.ఉ.6.43-8.17
శుభసమయం : ఉ.8.30-9.00
సా.5.40-6.40
రాహుకాలం – ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. పనులు సకాలంలో పూర్తి.

**వృషభం :** గృహం, వాహనాలు, విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ప్రయాణాలు.

**మిథునం:** బంధువుల నుండి శుభవార్తలు అందుకొంటారు. ఉద్యోగాలలో ప్రమోషనులు.

**కర్కాటకం :** మిత్రులతో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకొంటారు. స్వల్పధనలాభం.

**సింహం:** ఉద్యోగాలలో బాధ్యతలు పెరిగిన సమర్థవంతంగా నిర్వహిస్తారు. వాహన సౌఖ్యం.

**కన్య :** కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందిస్తారు. ఆరోగ్యం జాగ్రత్త.

**తుల :** ముఖ్యమైన వ్యవహారాలలో నిదానం అవసరం. వివాదాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం:** ఉద్యోగాలలో స్వల్పమార్పులు చోటు చేసుకొంటాయి. ప్రముఖుల కలయిక.

**ధనుస్సు:** మీ ఆశలు నెరవేరే సూచనలు కనబడుట లేదు. జాగ్రత్తలు అవసరం.

**మకరం:** శ్రమపడ్డా ఫలితం ఉండదు. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహం.

**కుంభం:** నూతన ప్రయత్నాలు కలిసివస్తాయి. సంఘంలో గౌరవం పొందుతారు.

**మీనం :** చిన్ననాటి మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోరి, హైదరాబాద్



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

15-2-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 14 పేజీలు: 10+4 వెల: 6.50



ఫోన్ ట్యాపింగ్ కేసు: ప్రణీత్‌రావుకు బెయిలు 5లో

ఎపిలో యువతిపై యాసిడ్ దాడి 7లో


## వాషింగ్టన్‌లోని వైట్‌హౌస్‌లో అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అయిన ప్రధాని మోడీ

పలు ద్వైపాక్షిక అంశాలపై ఉభయుల మధ్య సుదీర్ఘ చర్చ

భారత్‌ను మిత్రదేశం అంటూనే వడ్డింపులకు వెనుకాడని ట్రంప్

రక్షణరంగ కొనుగోళ్ల ఒప్పందంపై సంతకాలు

భారత్‌కు 5వ తరం యుద్ధవిమానాల సరఫరాకు అమెరికా అంగీకారం



శుక్రవారం వాషింగ్టన్‌లోని వైట్‌హౌస్‌లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అయిన ప్రధాని మోడీ

# బంధం పటిష్టం

## అమెరికాలో భారత్ ఫార్మారంగ విస్తరణకు పరస్పరం అంగీకారం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** భారత్ అమెరికాలమధ్య ద్వైపాక్షిక బందాన్ని మరింతముందుకు తీసుకుపోవడంతోపాటు వాణిజ్యం, రక్షణరంగం, పెట్టుబడులు, ఇంధనం, సృజనాత్మకత, అంతర్జాతీయ భాగస్వామ్యాలపై రెండుదేశాల అధినేతలు కీలక అవగాహనకు వచ్చినట్లు ఇరుదేశాల అదినేతలు ప్రకటించారు. శ్వేతసౌధంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌తో భేటీ అయిన తర్వాత ప్రధాని మోడీ, ట్రంప్ ఇరువురూ కలిసి మీడియాతో మాట్లాడారు. ఈసందర్భంగా కాంపాక్ట్ కార్యాచరణ అమలుకు ఇరుదేశాలు అంగీకరించాయి. అయితే సుంకాలపరంగా మాత్రం ట్రంప్ వెనక్కి తగ్గలేదు. తమపై ఎక్కువ సుంకాలు విధించేదేశాలకు ప్రతిగా సుంకాలు విధిస్తామని, తక్కువ సుంకాలు విధించే దేశాలకు తక్కువగానే పరస్పర సుంకాలు విధించడం జరుగుతుందని చెప్పారు. దీనితో ఇపుడు ఇరుదేశాల్లో దిగుమతయ్యే ఉత్పత్తులపై అదనపు సుంకాలు పడేపరిస్థితి ఏర్పడింది. ఎంత మిత్రదేశం అయినప్పటికీ కూడా పరస్పర పన్నులపరంగా తగ్గేది లేదని ట్రంప్ సున్నితంగా తేల్చిచెప్పేసారు. మా మిత్రదేశం ఎలా స్పందిస్తే అదేరీతిలో స్పందిస్తామని, భారత్ అయినా మరే దేశం అయినా సరే మాపై తక్కువ సుంకాలు విధిస్తే మేంకూడా అలాగే కొనసాగుతామని, ఎంతశాతం పన్నులు వేస్తే మేం కూడా అంతే స్థాయి సుంకాలు విదిస్తామని ట్రంప్ స్పష్టంచేసారు. ఇపుడుమాముందు ఐరోపా కూటమి సమస్యాత్మకంగా ఉందని, కనీవినీఎరుగని స్థాయిలో సుంకాలు వేస్తున్నారని చాలా >>2


మోడీకి ట్రంప్ అపురూప కానుక 2లో




జస్టిస్ సుజన, జస్టిస్ అనిల్ కుమార్, జస్టిస్ లక్ష్మీనారాయణ చేత ప్రమాణం చేయిస్తున్న సిజె జస్టిస్ సుజయ్ పాల్


హైకోర్టుకు ముగ్గురు శాశ్వత న్యాయమూర్తులు 2లో


## రాష్ట్ర కాంగ్రెస్ కొత్త ఇన్‌ఛార్జిగా మీనాక్షి నటరాజన్

దీపాదాస్ మున్షీని తొలగించిన అధిష్ఠానం

పలు రాష్ట్రాలకు జనరల్ సెక్రటరీలు, ఇన్‌ఛార్జిల నియామకం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి14:** వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రాంతీయంగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కొత్త ఎఐసిసి ప్రధాన కార్యదర్శులు, ఇన్‌ఛార్జ్‌లను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించింది. ఈ క్రమంలో తెలం గాణలో ప్రస్తుతం దీపాదాస్ మున్షీ ఎఐసిసి వ్యవ హారాల ఇంచార్జిగా ఉండగా ఆమెకు ఉద్వాసన పలికారు. ఆమె స్థానంలో మీనాక్షి నటరాజన్‌ను ఈ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈమేరకు కెసి వేణు గోపాల్ శుక్రవారం రాత్రి పత్రికా ప్రకటన విడుదల చేశారు.

ఈ నియామకాలు తక్షణమే అమలులోకి వస్తాయని పేర్కొన్నారు. కొత్తగా ఇద్దరు రెండు రాష్ట్రాలకు ప్రధాన కార్యదర్శులు నియమితులయ్యారు. భూపేష్ బఘేల్- పంజాబ్ ప్రధాన కార్యదర్శిగా, డాక్టర్ సయ్యద్ నసీర్ హుస్సేన్ >>2

# ప్రధాని మోడీ 'కన్వర్టెడ్ బిసి'

## సంచలన వ్యాఖ్యలు చేసిన సిఎం రేవంత్

నేనే ఆఖరి 'రెడ్డి' సిఎం అయినా పర్వాలేదు..

దేశంలో కులగణన చేసిన ఏకైక ప్రభుత్వం మాది

సర్వేలో పాల్గొనని కెసిఆర్, కెటిఆర్, హారీష్‌ను సామాజిక బహిష్కరణ చేయండి

కులగణన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌లో ముఖ్యమంత్రి



శుక్రవారం గాంధీభవన్‌లో జరిగిన పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌లో మాట్లాడుతున్న సిఎం రేవంత్

**హైదరాబాద్,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:** నేను ఆఖరి 'రెడ్డి' ముఖ్యమంత్రిని అయినా ఫర్వాలేదని, కానీ తమ నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టేందుకు క్రమశిక్షణ కలిగిన ముఖ్యమంత్రిగా బాధ్యతను తీసుకున్నానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ప్రకటనల చేశారు. గాంధీ భవన్‌లోని ప్రకాశం హాల్‌లో శుక్రవారం కులగణన ఎస్సీ వర్గీకరణ అంశాలపై పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. కుల గణన సందర్భంగా కులాల లెక్కలను పక్కాగా తేల్చామని, మా నాయకుడి ఆదర్శాన్ని నిలబెట్టేందుకు నేను కార్యకర్తగా మిగిలేందుకు కూడా సిద్ధమేనని వ్యాఖ్యానించారు. నా కోసమో, నాపదవి కోసమో కులగణన చేయలేదన్నారు. కులాల లెక్కలను పక్కాగా తేల్చామని ఆయన అన్నారు. ఇదీ తన నిబద్ధత అన్నారు. కొందరు ఆరోపిస్తున్నట్లుగా కుల గణనలో ఎలాంటి పొరపాటు జరగలేదన్నారు. కుల గణన సర్వేను తప్పుబడితే బీసీలు శాశ్వతంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ బిసి కాదని 2002 వరకు >>2


మా బహిష్కరణ నీవల్ల కాదు: హారీష్‌రావు 7లో




## పసిడి మరింత పైపైకి

24 కేరెట్లు: 10 గ్రా రూ. 87,050

**ముంబయి, ఫిబ్రవరి 14:** ఈ ఏడాది ప్రారంభం నుంచి కూడా బంగారంధరలు పైపైకి పోతూనే ఉన్నాయి.తాజాగాసరికొత్త రికార్డుకూడా నమోదు చేసింది. గడచిన కొద్దిరోజులుగా బంగారం నిరాఘాటంగా ధరలు పెరుగుతున్నాయి. ఒక్క రోజులోనే రూ.1300 పెరిగింది. రాజధాని ఢిల్లీలో పదిగ్రాముల మేలిమి బంగారం అంటే 99.9 శాతం స్వచ్ఛత కలిగిన బంగారంధరలు రూ.89,400కకు చేరింది. గురువారం >>2

# బహిరంగ చర్చకు సిద్ధమా?

## సిఎం రేవంత్‌కు సవాల్ విసిరిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

ప్రధాని మోడీపై అవాకులు చవాకులు పేలడాన్ని ఖండిస్తున్నా..



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి14:** మోడీ కన్వర్టెడ్ బిసి అంటూ సిఎం రేవంత్ చేసిన కామెంట్స్‌పై కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అవగాహనారాహిత్యంతో కూడుకున్నవని తప్పుపట్టారు. రాజకీయ విమర్శలుచేసే క్రమంలో.. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న విషయాన్ని మరిచిపోయి.. నోటకొచ్చినట్లు అవాక్కులు, చెవాక్కులు పేలడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు శుక్రవారం సాయంత్రం ప్రకటించారు.ప్రధానమంత్రి బిసినా కాదా? అని అంశంపై ముఖ్యమంత్రి బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసురుతున్నట్లు తెలిపారు. రోజురోజుకూ రాష్ట్రంలో, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో పట్టుకోల్పోతున్న నేపథ్యంలో.. అసహనంతో రేవంత్ ఇలా మాట్లాడుతున్నారని అన్నారు.

కేంద్రంలో వరుసగామూడోసారి అధికారానికి దూరమవడం, మొన్నటి ఢిల్లీ ఎన్నికల్లో డబుల్ హ్యాట్రిక్ గుండుసున్నాలతో అవమానం పాలవడాన్ని తట్టుకోలేక కాంగ్రెస్ పార్టీలో, రేవంత్ రెడ్డిలో అసహనం కట్టలు తెంచుకుంటోందన్నారు. ఆకాశం పైకి ఉమ్మేస్తే పెద్దోడిని అయిపోతానని రేవంత్ రెడ్డి అనుకుంటే అది ఆయనపైనే పడుతుందనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. స్వతహాగా బిసి వర్గానికి చెందిన వ్యక్తిగా.. దేశంలో బిసి అభ్యున్నతికి చిత్తశుద్ధితో పనిచేస్తున్న నాయకుడిగా ప్రధానమంత్రికి ప్రజలు బ్రహ్మారథం పడుతుంటే కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేకపోతోందన్నారు. సామాజిక సమరసతతో విషయంలో బిజెపికి, నరేంద్రమోడీకి రేవంత్ రెడ్డి సర్టిఫికెట్స్ అవసరం లేదని, బిసి కమిషన్‌కు రాజ్యాంగ హోదా కల్పించిన నరేంద్రమోడీ ప్రభుత్వమన్నారు. కేంద్ర మంత్రివర్గంలో 27 మంది ఓబిసిలకు, 12 మంది ఎస్సీలకు, 8 మంది ఎస్టీలకు, ఐదుగురు మైనార్టీలకు అవకాశం కల్పించిన ఘనత నరేంద్రమోడీదే నన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు, ఇలా సామాజిక సమరసతతో పనిచేసిన సందర్భాలున్నాయా? అని రేవంత్ లెక్క చెప్పగలరా? అని ప్రశ్నించారు. మోదీ సర్కారు వచ్చిన తర్వాత నీట్ పరీక్షల్లో బిసిలకు 27శాతం రిజర్వేషన్లు కల్పించి నందునే.. ఇవాళ బిసి తమ్ముళ్లు, >>2

## ఇంజనీరింగ్‌లో ఒకే తరహా డిటెన్షన్ విధానం!



25 శాతం క్రెడిట్స్ పాసైతేనే తదుపరి యేడాదికి ప్రమోట్

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో ఇకపై డిటెన్షన్ విధానం ఒకేమాదిరిగా అమలు కానుంది. ఇప్పటి వరకు యూనివర్సిటీల వారీగా అమలు చేసిన డిటెన్షన్ విధానాన్ని మార్చి 2025-26 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఒకే మాదిరిగా ఉండేలా రూపకల్పన చేయాలని ఉన్నత విద్యా మండలి భావిస్తోంది. ఈ మేరకు ఇంజనీరింగ్ కాలేజీలు కొనసాగుతున్న ఉస్మానియా, కాకతీయ, జేఎన్‌టీయూ మూడూ యూనివర్సిటీలతో ఉన్నత విద్యామండలి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనుంది. ఈ సమావేశంలో ఇకపై ఇంజనీరింగ్ విద్యార్థులకు ఒకేమాదిరిగా డిటెన్షన్ విధానాన్ని అమలు చేసేలా చూడాలని భావిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ విశ్వవిద్యాలయంతోపాటు స్వయంప్రతిపత్తి కలిగిన ఇంజనీరింగ్ కళాశాలలు వాటి స్వంత డిటెన్షన్ ప్రమాణాలను కొనసాగిస్తున్నాయి. ఒక సంవత్సరం నుంచి మరో సంవత్సరానికి ప్రమోట్ చేయాలంటే ప్రస్తుతం ఉన్న మొత్తం క్రెడిట్లలో 25 శాతం నుండి 50 శాతం క్రెడిట్స్ వరకు ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది. జెఎన్‌టియూ హైదరాబాద్ తమ విద్యార్థులు 25 శాతంక్రెడిట్స్ పాసైతే ఇంజనీరింగ్ మొదటి నుంచి రెండో సంవత్సరానికి ప్రమోట్‌న >>2

## హుటాహుటిన ఢిల్లీకి సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి14:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి శుక్రవారం రాత్రి హుటాహుటిన ఢిల్లీకి వెళ్లారు. పార్టీ అధిష్ఠానం పిలుపుతో ఆయన ఢిల్లికి వెళ్లినట్లు సమాచారం. ఆయన పర్యటన శుక్రవారం మధ్యాహ్నం వరకులేదని, సాయంత్రం ఖరారు అయిందని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. రాష్ట్రంలో ప్రభుత్వ,పార్టీ కార్యక్రమాలపై పార్టీ పెద్దలతో చర్చించనున్నట్లుగా సమాచారం. ఇందులో ప్రధానంగా కులగణనలో పాల్గొనని వారి నుంచి సమాచారాన్ని సేకరించడా నికి ఈనెల 16 నుంచి 28 వరకు ప్రత్యేక సర్వే చేపట్టడం, సర్వే పూర్తి అయ్యాక దానికి చట్టబద్దత కల్పించి దానికి కేంద్రానికి పంపించడం, స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా, పిసిసి కార్యవర్గం ఖరారు,తదితర అంశాలపై చర్చించనున్నట్లుగా తెలిసింది.

# రూ.3.86 లక్షల కోట్ల రుణాలు

గత ఏడాది కంటే 37.80 శాతం ఎక్కువ

వ్యవసాయానికి రూ.1.63 లక్షల కోట్లు

పంట రుణాలుగా రూ.87 వేల కోట్లు

నాబార్డు వార్షిక ప్రణాళిక విడుదల చేసిన డిసిఎం భట్టి



శుక్రవారం రాష్ట్ర క్రెడిట్ సెమినార్‌లో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** వచ్చే 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను తెలంగాణలో రూ.3.86 లక్షల కోట్లు రుణ లక్ష్యంగా జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు) నిర్ణయించింది. ఇది గత సంవత్సరం కంటే 37.80 శాతం వృద్ధి రేటుగా ఉంది. ఈ మేరకు నాబార్డు రాష్ట్ర వార్షిక ప్రణాళిక-2025-26ను హైదరాబాద్‌లో శుక్రవారం రాష్ట్ర క్రెడిట్ సెమినార్‌లో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క వ్యవసాయ మంత్రి తమ్మల నాగేశ్వరావుతో కలిసి విడుదల చేశారు. ఈ మొత్తంలో ప్రాధాన్యతా రంగాల వారీగా నాబార్డు లక్ష్యాలను నిర్ధారించింది.

ఈ లక్ష్యంలో వ్యవసాయానికి అంచనా వేసిన మొత్తం ఋణ సామర్థం రూ.1.63 లక్షల కోట్లు కాగా, ఇందులో రూ.87 వేల కోట్లు పంట రుణంగా ఇవ్వనుంది. అలాగే రూ.7 వేల కోట్ల వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలకు వర్కింగ్ క్యాపిటల్‌గాను, మరో 69 వేల కోట్ల వ్యవసాయం మరియు అనుబంధ రంగాలకు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే ఎంఎస్ఎంఇకి రూ.2.03 లక్షల కోట్లు, ఇతర ప్రాధాన్యతా రంగాలకు రూ.19 వేల కోట్లు ఋణ సామర్థ్యాన్ని అంచనా వేయడం >>2

## బయో ఆసియా సదస్సుకు రండి

కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌ను ఆహ్వానించిన మంత్రి శ్రీధర్ బాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి14:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ నెల 25,26 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'బయో ఏషియా 2025' సదస్సుకు హాజరుకావాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖా మంత్రి పీయూష్ గోయల్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు కోరారు. శుక్రవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేకంగా కలిసి ఆహ్వానించారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా, హెల్త్ కేర్ రంగాలకు చెందిన ఇన్నోవేటర్స్, పాలసీ మేకర్స్, ఇండస్ట్రీ లీడర్స్‌ను ఈ సదస్సు ద్వారా ఒకే వేదికపైకి తీసుకొస్తున్నామన్నారు. >>2

వార్త

కళ్లలంగా ఉన్న కొలనులో నిశ్చలమైన ప్రతిబింబం కనపడదు. అలాగే నిలకడలేని మనసులో శాంతి నిలబడదు.

-కె.స్టాన్‌స్లావిస్కి

# 'మత్తు'ను ఉపేక్షిస్తే ఉపద్రవమే


మాదక ద్రవ్యాల వ్యసనం వినాశానికి దారితీస్తుందని దానిని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతోకాలంగా పాలకులు చెప్తున్నారు. కానీ అంతకు రెట్టింపు స్థాయిలో యేడాది యేడాదికి విస్తరిస్తుండడం ఆందోళన కలిగించే అంశం. ముఖ్యంగా ఈ వ్యసనం ఇరవైయేళ్లలోపు పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. మరోవైపు నేరాలసంఖ్య అదుపు లేకుండా పెరిగిపోతున్నది. మాదకద్రవ్యాల మత్తులోవారు ఏం చేస్తున్నారో వారికే తెలియని పరిస్థితుల్లో చేయరాని, చేయకూడని పనులకు పాల్పడుతున్నారు. అవి కప్పిపుచ్చుకోవడానికి హత్యలు చేయడానికి కూడా వెనుకాడడంలేదు. ఇక్కడా అక్కడా అని కాదు. దేశమంతా విస్తరిస్తున్నది. ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా కూడా మాదకద్రవ్యాల వినియోగం, వ్యాపారం ఒక సవాలుగా మారిపోయింది. మాదకద్రవ్యాల ముఠా ప్రమాదకరంగా తమ సామ్రాజ్యాన్ని విస్తరిస్తున్నాయి. మెక్సికోలోని మాదకద్రవ్యాల అక్రమరవాణా వ్యాపారం లక్షల కోట్లల్లోకి చేరిందని అనధికార వర్గాలు చెబుతున్నాయి. ఇది యేడాది యేడాదికి పెరిగిపోతున్నది. అఫ్ఘానిస్థాన్ ఇతర గల్ఫ్‌దేశాల్లో పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. భారత్‌లో కూడా పరిస్థితి ఇందుకు విరుద్ధంగా లేదు. నార్కోటిక్ నియంత్రణ బ్యూరో పోలీసులు కలిపి గత యేడాది దాదాపు పదిహేడువేల కోట్ల రూపాయల విలువైన మాదకద్రవ్యాలను పట్టుకున్నాయి. భారతదేశ చరిత్రలో ఇదోక రికార్డు అనికేంద్ర హోంమంత్రి ఇటీవల బహిరంగంగానే ప్రకటించారు. 2004-14 మధ్య కాలంలో దేశీయంగా మూడు లక్షల అరవైమూడువేల కిలోల మత్తుమందు పట్టుకోగా 2014-24 మధ్య పదేళ్ల కాలంలో అది ఇరవైనాలుగు లక్షల కిలోలకు పెరిగిందని హోంమంత్రి వెల్లడించారు. కానీ పోలీసులకు, నార్కోటిక్ విభాగానికి పట్టుబడుతున్నది, వినియోగం అవుతున్న దాంట్లో పదోవంతు కూడా ఉండకపోవచ్చునని అధికార వర్గాలే అంగీకరిస్తున్నాయి. భారతదేశాన్ని 2047 నాటి కల్లా మత్తుపదార్థాలరహితంగా మార్చడానికి అందరూ కృషి చేయాల్సి ఉందని కేంద్ర పెద్దల లక్ష్యం కనుచూపు మేరలో నెరవేరే అవకాశాలు కన్పించడం లేదు. ఆన్‌లైన్ నిపుణులు, క్రిప్టోకరెన్సీ, చివరకు డ్రోన్ల ద్వారా, డార్క్ నెట్ ఉపయోగించి వీటి రవాణా పెంచుకుపోతున్నారు. భారత్‌తోసహా బల్గేరియా, అమెరికా, మయన్మార్, అఫ్ఘాన్, టర్కీ దేశాల్లో మాదకద్రవ్యాల వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నది. దేశంలో ప్రతి ఇరవై మందిలో ఒకరు ఆల్కాహాల్, ప్రతి నలభైమందిలో ఒకరు ఈ మత్తుపదార్థాలకు అలవాటుపడుతున్నారని అనేక అనర్థాలకు దారితీస్తున్నట్లు అధ్యయనాలు వివరిస్తున్నాయి. ఇవి మెదడు, గుండె, జీర్ణాశయం, కాలేయం వంటి శరీరభాగాలపై ప్రభావం చూపడంతో వ్యాధిగ్రస్తులవుతున్నారు. అన్నింటి కంటే మించి నల్లమందుతో ఆరోగ్యాన్ని సర్వనాశనంచేసుకుంటున్న యువత భారీగానే ఉన్నట్లు చెప్తున్నారు. బంగ్లాదేశ్, పాకిస్థాన్, కజికిస్థాన్ లాంటి దేశాల్లో నిషేధిత మందులను దాదాపు ముప్పైకోట్ల మంది వాడుతున్నట్లు అంచనా. ఇక థాయిలాండ్, కాంబోడియా, మయన్మార్, మాఫియా రాజ్యత్రయంగా రూపాంతరం చెందాయి. ఆ దేశాల నుంచి అనేక రహస్యమార్గాల ద్వారా బంగ్లాదేశ్ చేరుకొని అక్కడ నుండి సరిహద్దులు దాటి భారత్‌లోకి చేరవేస్తున్నారు. నగరాల శివారులలోని పారిశ్రామిక వాడల దాకా వ్యాపించిన ఈ దుస్సంస్కృతి జాతి భవితను ప్రశ్నార్థకం చేస్తున్నది. పట్టణాలు, నగరాల్లోని పిల్లలను మాదక ద్రవ్యాల మాఫియా ముఠాలు లక్ష్యంగా చేసుకొని వాళ్లను ఒకవ్యూహం ప్రకారం ఉచ్చులోకి దించడంద్వారా వ్యాపా రాన్ని విస్తరించుకుంటున్నది. సూట్‌కేసులు, బ్యాగులు, కొరియర్ ప్యాకేజీలు, చివరకు ప్రయాణీకుల కడుపుల్లో దాచుకున్న ప్లాస్టిక్ సంచుల ద్వారా రవాణా చేయడానికి కూడా తెగబడుతున్నారు. ఇటీవల కాలంలో నిఘాను తప్పించుకోవడానికి బొగ్గుపొడి, ఐరన్ ఆక్సైడ్ తదితరాలు కలిపి నల్లకుకేన్ రవాణా చేయడం కూడా ఎక్కువైంది. గత డిసెంబరులో అండమాన్ దీవులకు సమీపంలో ఒక చేపల పడవ నుంచి భారత్ కోస్ట్‌గార్డు సిబ్బంది ఇరవైవేల కోట్ల రూపాయలకుపైగా విలువైన ఐదున్నర టన్నుల మెథామ్ ఫైటమైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. గుజరాత్ పోర్‌బందర్ సమీపంలో ఒక నౌక నుంచి ఏడువందల కిలోల మెథామ్ ఫైటమైన్ స్వాధీనం చేసుకున్నారు. ఇంత ప్రమాద కరంగా విస్తరిస్తున్న ఈ మాదకద్రవ్యాలను, రవాణాను, వినియోగానికి అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు ఆశించిన ఫలి తాలు ఇవ్వలేకపోతున్నాయి. దాడులు చేసి పట్టుకోవడమో, ఆకస్మిక తనిఖీల్లో బయటపడినప్పుడు కేసులుపెట్టి చేతులు దులుపు కుంటున్నారు. కేసుల్లో శిక్షలుపడినవారు జైలుకు వెళ్లి శిక్ష అనుభవించి తిరిగివచ్చి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. ముఖ్యంగా నైజీరియన్లు పెద్దఎత్తున పట్టుబడుతున్నారు. కోట్లాది రూపాయల విలువైన మాదకద్రవ్యాలు పట్టుబడుతున్నా పెద్ద ఎత్తున అరెస్టులు చేస్తున్నా ఈవ్యాపారం మాత్రం ఆగడం లేదు. ఇందులో కొందరు సినీప్రముఖుల ప్రమేయం ఉన్నట్లు కూడా వార్తలువచ్చాయి. ఏదిఏమైనా యువత భవిష్యత్‌ను తీవ్రంగా దెబ్బతీస్తున్న ఈమాదకద్రవ్యాల సవాల్‌ను సమర్థంగా ఎదుర్కోవాల్సిన తరుణమిది. మాటలతో కాకుండా ఆచరణలో చూపినిర్మూ లించాల్సిన సమయమిది. ఇది ప్రభుత్వంపైనే పూర్తి బాధ్యత వదిలిపెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, పౌరులు, అందరూ కలిసికట్టుగా త్రికరణశుద్ధిగా మాదకద్రవ్యాల నిర్మూలన యజ్ఞంలో పాల్గొంటే తప్ప ఈ ముప్పు తప్పే అవకాశాలు లేవు.

ఓ మర్రిగింజ మహావృక్షమైనట్లే, చిత్తశుద్ధితో చేసే చిన్న సత్కార్యం మహా ఫలితాలు ఇస్తుంది.



డ్రాయిడెన్

ఉత్తముల్ని గౌరవించడం, సేవకుల్ని దయతల్చడం, శత్రువుల్ని క్షమించడం అభివృద్ధికి ఆధారాలు.



జీన్ ఫ్రాగనార్డ్

# ప్రజావాక్కు



## నేటి ఉచితాలు రేపు డిమాండ్లు

ఎన్నికలవాగ్దానాలలో ఉచితాలనుప్రవేశపెట్టి ఓట్లు దండుకోవడం అన్ని పార్టీలకు ఆనవాయితీగా మారిపోయింది. తరువాతి ఎన్నికలలో మరిన్ని ఎక్కువ ఉచితాలను ఇస్తే తప్ప ఓట్లుపడవు. అప్పట్లో ఎవరో కోర్టుకెక్కితే ఉచితాలు మా పరిధిలోకి రావనిచెప్పింది. ఇంట్లో కూర్చుంటే డబ్బు వట్టి పుణ్యాన వచ్చి పడుతుంటే పనులకెవరు వెడతారు. వెళ్ళినా గతంలోయిచ్చే దానిమీద మూడింతలు అడుగుతున్నారు. సోమరులను తయారు చేయడానికే ఉచితాలు అని కోర్టులే అంటున్నాయి. రాష్ట్ర ఖజానాను ఉచితాలు ఖాళీ చేస్తున్నాయి. ప్రభుత్వాలు ఉపాధి కల్పన చేయలేకపోతున్నాయి. దేశం మొత్తం మీద రాష్ట్రపతి పాలన ఒక ఏడాదిపాటు విధించి ఉచితాలను పూర్తిగా ఉపసంహరించాలి. పనిచేసే ఓపిక ఉన్న వారందరికి వయసుతో నిమిత్తం లేకుండా ఏదోఒక ఉద్యోగం చూపించాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## రాజీనామానే సరైన పరిష్కారం

ముఖ్యమంత్రి బెరెన్ రాజీనామాతో మణిపూర్ మంటలు ఇకనైనా చల్లారుతాయ్ అనిపిస్తుంది. అయితే ఒక వ్యక్తి రాజీనామాతో అంత మారిపోతుంది. ముఖ్యమంత్రి స్థానంలోని వ్యక్తేసమాజం నిలువునా చిలడానికి కారణమైనప్పుడు వెనుక కేంద్రంఅండదండలు ఉన్నప్పుడు స్పీకర్ స్థానంలోని వ్యక్తి సహా సొంతపార్టీ నేతలే వెనుకఅడుగు వేసిన నేపథ్యం రాజకీయం బయట పడుతుందని లేదా బజారున పడుతుందని భావించిన అధిష్టానం ఇకనైనా బీరేన్ను తప్పించాలి.

-భారత అవినాష్, జనగామ

## పూర్తి రోజు కాంప్లెక్స్‌లను నిర్వహించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం ప్రతినెలా మూడవశనివారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ఏర్పాట్లు చేస్తున్నట్లు పాఠశాల విద్యా శాఖ ప్రకటించింది. అయితే ఆ రోజు మెడికల్ లీవ్ తప్ప ఎటువంటి సెలవులు ఉపాధ్యాయులు వినియోగించుకోరాదని నిబంధన విధించడం సరికాదు. సెలవులు అవసరమైన ఉపాధ్యాయులు వినియోగించుకోవడానికి అవకాశం కల్పించాలి. అదే విధంగా ఉదయం పాఠశాల పూర్తి చేసి మధ్యాహ్నం పిల్లలకు భోజనాలు పెట్టించిన తర్వాత ఒంటి గంట లోపల క్లస్టర్ కు హాజరు కావాలని చెబుతున్నారు. కానీ ఇది సాధ్యం కాని పని.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

## కృత్రిమ మేధోవిప్లవం

రానున్న కాలం కృత్రిమమేధదే. ప్రపంచాన్ని పాలించబోతోంది. అందుకు తగ్గట్టుగా సన్నద్ధత చూపని దేశం వెనకబడక తప్పదు. అదే సమయంలో దాన్ని విశ్వమానవ శ్రేయస్సుకి పూర్తిగా ఉపయోగపడేలా జాగ్రత్తవహించాలి. అందులో భాగంగా ఏభైకి పైగా దేశాలు కలిసి ఒక సదస్సు ఫ్రాన్స్‌లో నిర్వహించాయి. అందులో ముఖ్య భూమిక భారత్ తీసుకుంది. రెండో సమావేశం భారత్‌లో జరపబోతున్నట్లు ప్రకటించింది. ఎందుకీ సన్నద్ధత అంటే కృత్రిమమేధ సంబంధిత విజ్ఞానం ఏ ఒక్కరి దగ్గరో పోగుపడి వారి స్వార్థానికే ఉపయోగపడేలా కాకుండా అందరికీ అందడానికి. మేలైన పరిశోధనలు జరిగి, ఆ ఫలాలు ఉమ్మడిగా పొందడానికి. ఇంతవరకూ అమెరికా కృత్రిమ మేధ పరిశోధనల్లో ముందుంది. చాట్ జీపీటీ ద్వారా ప్రపంచానికి ఆ విజ్ఞాన ఫలాన్ని పరిచయం చేసినా, పరిశోధన కొనసాగేందుకు వీలైన సమాచారాన్ని, సాంకేతికతను మిగతా దేశాలకు దూరంగా ఉంచింది. లేదా బాగా ఖరీదైన వ్యవహారంగా ఉంచింది.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

## ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళుతున్నాయి!

ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దక్షిణ భారత తీర్థయాత్రలు పూర్తిగా వారి వ్యక్తిగతం! అయితే నలభై అయిదు రోజుల క్రితం ఇకపై నెలలో పద్నాలుగు రోజులు ప్రజల్లోనే ఉంటానని చెప్పారు. కానీ ఆ దిశగా అడుగు ముందుకు పడలేదు. ఉప ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్నవారు కొంత నిబద్ధత కలిగి ఉండాలని ప్రజలు ఆశిస్తున్నారు! వారు ముఖ్యమంత్రికి కూడా అందుబాటులో లేదన్నది మరో వార్త. వారు తీవ్రమైన నడుం నొప్పితో ఉన్నారని, తనకు అందుబాటులో ఉన్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు! అయితే సోషల్ మీడియాలో కొంత మంది వారు సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారంటూ ప్రచారం చేశారు! సమాచార లోపం, సరైన వివరణలు లేకుంటే ప్రజలు తప్పుగా అర్థం చేసుకునే ప్రమాదం ఉంది?

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## బిసిలకు న్యాయం చేయాలి

బిసి జనాభా లెక్కలను పునః పరిశీలిస్తామని, సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొనని వారికి మరో అవకాశం కల్పిస్తామని, బిసిలకు చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానికసంస్థల ఎన్నికల నిర్వహిస్తామని మంత్రి ప్రకటించారు. గతంలో మాదిరిగా కాకుండా మాట నిలబెట్టుకోవాలి.

-బూర్గుపల్లి కృష్ణ యాదవ్, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# నేర చరితులను తిరస్కరించలేమా?

**తాము చేసిన తప్పులు ఎక్కడ తమను భూస్థాపితం చేస్తాయనే అనుమానంతో, పదవీవ్యామోహంతో భయపడిపోయి ఆత్మవిశ్వాసం కోల్పోయి, నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చి ప్రజాస్వామ్య సంప్రదాయాన్ని మంటకలిపిన కొన్ని పార్టీలకు చెందిన కొందరు నేతల అరాచకాలు ఈ నీచ సంకుచిత పరిణామాలకు తోడ్పడుతున్నాయి. అందులో భాగంగా నేరచరితులు నేరుగా రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారు. రాజకీయ పార్టీల నేతలేకాదు రాజ్యాంగ నిపుణులు, మేధావులు, న్యాయకోవిదులు, మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన తరుణమిది. ప్రజలు కూడా ఆలోచించాలి. ఇదే పరిస్థితి కొనసాగితే నేరచరితులను రాజకీయాల్లోకి రాకుండా నిరోధించలేకపోతే ప్రజాస్వామ్య ఉనికే ప్రశ్నార్థకంగా మారక తప్పదు. బడిత కలవాడిదే బర్రె అన్నట్లుగా నేర చరితులదే రాజ్యమవుతుంది. అరాచకం ప్రబలిపోతుంది.**

దామెర్ల సాయిబాబ

ఎన్నో ప్రజాసమస్యలు, ప్రభుత్వ విధానాలు, కూలంకషంగా చర్చించి, నిర్ణయాలు తీసుకొని దేశప్రజలకు దిశ, దశ నిర్దేశించాల్సిన ప్రజాప్రతినిధుల సభల్లో నేరచరితులు ప్రవేశిస్తుండడం పట్ల ఏనాటి నుంచో ఆందోళనలు, ఆవేదనలు వ్యక్తమవుతున్నాయి. దేశ అత్యున్నత న్యాయస్థానం మొన్న సోమవారం నాడు మరొకసారి ఈ విషయంలో ఆవేదన వ్యక్తంచేసింది. దేశ రాజకీయాలు నేరమయమైపోతున్నాయని, ఇది దేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య అని వ్యాఖ్యానించింది. ప్రధానంగా క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన వ్యక్తులు తిరిగి పార్లమెంటు, శాసనసభల్లోకి ప్రవేశిస్తుండడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. నేరచరిత ఉన్న నేతలు పార్టీలు నడపకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపైఉందని స్పష్టం చేసింది. గత ప్రజాప్రతినిధులపై ఉన్న క్రిమినలను త్వరగా విచారించడంతోపాటు న్యాయస్థానాల్లో దోషులుగా తేలిన నేతలు తిరిగి ఎన్నికల్లో పోటీ చేయడానికి జీవిత కాలం నిషేధం విధించాలని న్యాయవ్యాధి అశ్వనీ ఉపాధ్యాయ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వాజ్యంపై జస్టిస్ దీపాంకర్ దత్త, జస్టిస్ మన్మోహన్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం సోమవారం విచారించింది. ప్రజాప్రాతినిధ్యం చట్టంలోని ఎనిమిది, తొమ్మిది సెక్షన్ల చెల్లుబాటుపై పిటిషనర్ వ్యక్తం చేసిన అభ్యంతరాలపై మూడువారాల్లో సమాధానం ఇవ్వాలని కేంద్ర ఎన్నికల సంఘానికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. ఈ సందర్భంగా న్యాయమూర్తులు కొన్ని కీలక ప్రశ్నలు సంధించారు. ఒకసారి దోషిగా తేలిన తర్వాతదాన్ని హైకోర్టు కూడా నిర్ధారించిన పిదప తిరిగి పార్లమెంటుకు, శాసనసభకు, రాజకీయ నేతలు ఎలా వస్తారనేది ప్రశ్నించింది. ఒక ప్రభుత్వ ఉద్యోగి అవినీతి కేసుల్లో కానీ, విశ్వాస ఘాతకుడి కేసులో దోషిగా తేలితే సర్వీసులో కొనసాగడానికి పనికిరాడు, కానీ అతను మంత్రిగా కొనసాగవచ్చు అంటూ వ్యాఖ్యానించింది. ఇప్పుడే కాదు ఐదేళ్ల క్రితం కూడా సుప్రీంకోర్టు నేరమయ రాజకీయాలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ కొన్ని మార్గదర్శక సూత్రాలు కూడా జారీ చేసింది. భారత దేశంలో నేరమయ రాజకీయాల సమస్య ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మారకముందే పార్లమెంటు చట్టంతెస్తుందనే విశ్వాసం తమకు ఉందని సుప్రీంకోర్టు ఆనాడే వెల్లడించింది. క్రిమినల్ కేసుల్లో అభియోగాలు నమోదైన దశలోనే అనర్హత వేటు వేయాలని పబ్లిక్ ఇంట్రెస్టెడ్ ఫౌండేషన్ సంస్థ, మరొక బిజెపి నాయకుడు తదితరులు సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను విచారిస్తూ సుప్రీంకోర్టు ఆనాడే ఈవ్యాఖ్యలుచేసింది. ఈ కేసు సందర్భంగా తీర్పు చెబుతూ నేరస్తులు రాజకీయాల్లోకి ప్రవేశించకుండా కొత్త చట్టం కోసం భారత ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారని ప్రజాస్వామ్యదేశంలో రాజ్యాంగ బద్ధమైన పాలనలో జీవించాలన్న ఆకాంక్షను సమాజం వ్యక్తం చేస్తున్నదని ఐదుగురు సభ్యులతోకూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. రాజకీయాలు నేరమయం కావడం ప్రజాస్వామ్య వెన్నులో వణుకు పుట్టిస్తుందని, రాజ్యాంగపరమైన ఆదేశాలను దెబ్బతీస్తున్నదని, చివరకు ప్రభుత్వమూలాలపై కూడా దాడి చేస్తున్నదని, నేరచరితులను రాజకీయాల్లో నిషేధించడం ద్వారానే దీనికి అడ్డుకట్టవేయవచ్చునని అభిప్రాయపడింది. అర్థబలం, అంగబలం, అన్నింటికంటే గొప్ప శక్తులుగా మారినప్పుడు దేశం నష్టపోతుందంటూ ఈ విషయంలో చట్టంచేయాల్సిన బాధ్యత పార్లమెంటుకే వదిలిపెట్టింది. ఈ సందర్భంగా కొన్ని మార్గదర్శకాలు కూడా

ఒక్క మాట

సుప్రీం జారీచేసింది. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు సమర్పించే దరఖాస్తుల్లో తమపై ఉన్న క్రిమినల్ కేసు వివరాలను పేర్కొనడమే కాక ఎలక్ట్రానిక్ మీడియా, దినపత్రికల ద్వారా ప్రజలకు తెలియచేయాలని సూచించింది. అయినా పరిస్థితుల్లో పెద్దగా మార్పు కన్పించడం లేదు. క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నవారు కేసుల విచారణలో జరుగుతున్న జాప్యం కారణంగా ప్రజాప్రతినిధులుగానే కొనసాగుతున్నారు. ప్రజాస్వామ్యవాదులు దీన్ని అడ్డుకొనేందుకుఎన్ని ప్రయత్నాలు చేసినా, న్యాయస్థానాలు మరెన్నిసార్లు మందలించినా రాజకీయాల్లో నేరచరితులు రానురాను పెరిగిపోతున్నారు. వాస్తవంగా ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయాల నుండి నేరచరితులను దూరంచేయాలనే నినాదం చాలాకాలంగా వినిపిస్తున్నది. 1960 దశకంలో నేరచరితులను పక్కన కూర్చోబెట్టుకోవడానికి ప్రజలు ఏమనుకుంటారో ననే జంకు, భయం ఆనాటి నేతల్లోఉండేది. కాలంతోపాటు పరిస్థితులు కూడా మారిపోయాయి. నేరచరితులను నేరుగా రాజకీయాల్లోకి దింపే దురదృష్టపు రోజులు దాపురించాయి. ఇది ఎంతోకాలంగా గౌరవప్రదంగారాజకీయమే జీవనంగా సాగించే కొందరునేతలకు మనోవేదనగా మారింది. అప్పుడప్పుడు ఆ వేదన కట్టలు తెంచుకుంటూ బయటపడుతున్నది. నేరచరితులను దూరం పెట్టాలనే విషయంలో గతంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఒక దశలో ఏకాభిప్రాయానికి వచ్చాయి. కొన్ని స్వచ్ఛంద సంస్థలు వివిధరాజకీయ పార్టీలకు చెందిన పలువురు నేరచరితుల పేర్లను బయటపెట్టాయి. కానీఆయా పార్టీలు వారికి టిక్కెట్లు ఇవ్వకుండా ఉండలేకపోయాయి. అప్పట్లోనేఒకసారి ఈ విషయం ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుకు విచిత్రమైన అనుభవం ఎదురైంది. కరీంనగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ నేరచరితులకు, సారారాజులకు టిక్కెట్లు ఇవ్వరాదని తమపార్టీ నిర్ణయించినట్లు బహిరంగంగానే ప్రకటించారు. ఆతర్వాత ఆదిలాబాద్ జిల్లాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో అలా ప్రకటించారుకదా, అలాంటి వారికి మీరెందుకు టిక్కెట్లు ఇచ్చారని ఒక విలేకరి ప్రశ్నకు ఎన్టీఆర్ స్పందిస్తూ 'ఏమి చేయమంటావు బ్రదర్ వజ్రాన్నివజ్రంతోనే కోయాలి, దుష్టుడిని దుష్టుడితో కొట్టాల'ని జవాబు ఇచ్చారు. ప్రత్యర్థులు దుష్టులు అవునోకాదో కానీ తమ పార్టీ తరపున పోటీ చేసేవారిలో కొందరు దుష్టులున్నారని ఎన్టీఆర్ తేల్చేశారు. ఇది ఆయన చుట్టూ వేదికమీద ఉన్న ఆనాటి కొందరు తెలుగుదేశం నేతలకు కొంతఇబ్బంది కలిగించింది. కానీ వాస్తవంగా చూస్తే ఎన్టీఆర్ అన్నది నూటికి నూరుపాళ్లు నిజం. ఇలా ఒకరినిచూసి మరొకరు నేరచరితులను రంగంలోకి దింపుతున్నారు. నేరచరితుల నినాదం కేవలం తమ ప్రత్యర్థులను దెబ్బతీయడానికి ఉపయోగపడుతున్నదే తప్ప రాజకీయాల్లోకి వారిని రానీయకుండా నిరోధించలేకపోతున్నారు. కులం, డబ్బుతోపాటు నేరచరిత కలిగిన అభ్యర్థిత్వాలు పార్టీలు పరిశీలనలోకి తీసుకుంటున్నాయి. అలాంటి వారిని రెడ్‌కార్పెట్‌తో పార్టీలోకి స్వాగతం పలుకుతున్న సందర్భాలు కూడా లేకపోలేదు. కోట్లాది రూపాయలు వెచ్చించి ఎన్నికల్లో నెగ్గిన వ్యక్తి ఆ డబ్బును తిరిగిరాబట్టుకోకుండా ఉంటాడా? ప్రజాస్వామాన్ని దోచుకోకుండా ఎలా ఉండగలుగుతారు? అందుకే రాజకీయాలు సామాన్య కార్యకర్తలనే కాకుండా ఆదర్శవిధానాలు, నీతినిజాయితీలకు కూడా దూరంగా నెట్టబడుతున్నాయి. గెలుపుగుర్రాల కోసం పార్టీలు కూడా అన్వేషిస్తున్నాయి. ఏమిచేసైనా మరెన్ని తప్పులకు పాల్పడైనా విజయం దక్కించుకోగలడనే నమ్మకంతో టిక్కెట్లు కేటాయించే దుష్టసంప్రదాయానికి రాజకీయం దిగజారింది. తాము చేసిన తప్పులు ఎక్కడ తమను భూస్థాపితం చేస్తాయనే అనుమానంతో పదవీవ్యామోహంతో భయపడిపోయి ఆత్మవిశ్వాసం కోల్పోయి, నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చి ప్రజాస్వామ్య సంప్రదాయాన్ని మంటకలిపిన కొన్ని పార్టీలకు చెందిన కొందరు నేతల అరాచకాలు ఈ నీచ సంకుచిత పరిణామాలకు తోడ్పడుతున్నాయి. అందులో భాగంగా నేరచరితులు నేరుగా రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారు. రాజకీయ పార్టీల నేతలే కాదు రాజ్యాంగ నిపుణులు, మేధావులు, న్యాయకోవిదులు, మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన తరుణమిది. ప్రజలు కూడా ఆలోచించాలి. ఇదే పరిస్థితి కొనసాగితే నేరచరితులను రాజకీయాల్లోకి రాకుండా నిరోధించలేకపోతే ప్రజాస్వామ్యఉనికే ప్రశ్నార్థకంగా మారక తప్పదు. బడిత కలవాడిదే బర్రె అన్నట్లుగా నేర చరితులదే రాజ్యమవుతుంది. అరాచకం ప్రబలిపోతుంది. ●

# అణుశక్తిని పెంచుకునే దిశగా ఉత్తర కొరియా

కనుమ ఎల్లారెడ్డి

డొనాల్డ్ ట్రంప్ అధికారం స్వీకరించిన తరువాత ప్రపంచ రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయాయి. మెక్సికొ, కెనడా దేశాలపై సుంకాలు విధించడం, పనామా కాలువను స్వాధీనం చేసుకోవడం ఒక ఎత్తు అయితే మరోవైపు తమకు దక్షిణ కొరియా, జపాన్, అమెరికాలతో ముప్పు ఉందని, తమ దేశ భద్రతకు, సార్వభౌమాత్వాన్ని రక్షించుకొనుటకు మా అణుశక్తిని బలోపేతం చేసుకుంటామని కిమ్ తేల్చి చెప్పారు. ఆసియా దేశాలైనా జపాన్, దక్షిణ కొరియాలతో అమెరికా త్రైపాక్షిక సంబంధాలు కలిగి ఉండటం కిమ్ తీవ్రంగా దుయ్యబట్టారు. ఇది చాలా ప్రమాదకరమని, దక్షిణ కొరియాతో మాకు సంబంధాలు అంతంతమాత్రమేనని, దాడికి ప్రతి దాడి ఉంటుందని అందు నిమిత్తమే దశల వారీగా మా అణుశక్తిని బలోపేతం చేస్తామని కొరియన్ పీపుల్స్ ఆర్మీలో ప్రకటించారు. తమ సైనికులు రష్యాకు బాసటగా నిలుస్తున్నారని, రష్యా తన భద్రతను కాపాడుకోవటానికి శక్తి యుతంగా పోరాడుతుందని దాదాపు మూడు సంవత్సరాల నుంచి ఈ యుద్ధం ఎడతెరిపిలేకుండా కొనసాగుతోందని, ఉక్రెన్‌కు అమెరికా, దాని మిత్రదేశాలు ఆయుధాలు చేరవేయటమే ప్రధాన కారణం. అందుకు మేము కూడా ఇతోధికంగా రష్యాకు సహాయ పడవలసి వచ్చిందని కిమ్ చెప్పడం గమనార్హం. ఒక్క రోజులో యుద్ధాన్ని ముగిస్తాను అన్న వ్యక్తి ఆ దిశలో ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ట్రంప్ దృష్టి అంతా దేశాలపై సుంకాలు విధించటం, అమెరికాలో అక్రమ వలసలు వచ్చిన వారి



పైనే ఉంది. ముందు రష్యా, ఉక్రెన్ యుద్ధం ఆగాలి అందుకు ట్రంప్ చర్యలు తీసుకోవాలి. ఉత్తర కొరియాతో సంబంధాలు మెరుగుపరచుకోవాలి. అమెరికా వల్లనే మా ఆయుధ సామాగ్రిని పెంచుకోవాలనే, మేము అణుశక్తిని ధృడతరం చేస్తాం. ఇందుకు ఎవరికీ భయపడం. అణు నిరోధక సంధి (కంప్రెహెన్సివ్ టెస్ట్ బ్యాన్ ట్రీటి )అమలులో ఉన్నా మా దేశ రక్షణ కోసం మేము అణుధార్మిక శక్తిని వీడం అన్న దిశలో ఉత్తరకొరియా ఉంది. ఇటీవలే పలు డ్రోన్లు కూడా ఉత్తరకొరియా ప్రదర్శించింది. దానికి జడిసే దక్షిణ కొరియా అమెరికాతో స్నేహ హస్తం చాపింది అని భోగట్టా. దానితో పాటు జపాన్ కూడా చేయి కలపడంతో ఉత్తర కొరియా అప్రమత్తమైంది. ఆసియా దేశాలతోఅమెరికా చేయి కలపడం ఉత్తర కొరియాకు సహించడంలేదు. దేశాలు అణుశక్తిని కలిగి ఉండటం మామూలే. అయితే మితి మీరి అణు ప్రయోగాలు కలిగి ఉండటం ప్రమాదకరమే. సఖ్యత, అభివృద్ధి, సుస్థిరత మా అభిమతం అని అమెరికా, జపాన్, దక్షిణ కొరియా ప్రకటించాయి. అందు నిమిత్తమే మూడు దేశాల కలయుక. మరి ఉత్తర కొరియా ఎందుకు జడుసుకుంటుందో, ఎందుకు అణుశక్తిని బలోపేతం చేయాలి అనుకుంటుందో అంతు పట్టని విషయం. ప్రపంచంలో అన్ని దేశాలు స్నేహ వాతావరణం కలిగి ఉండాలి. దేశాల పై ఆంక్షలు ఉండరాదు, బెదరింపు ధోరణి పనికి రాదు. సహాయ, సహకారాలతో, ఉద్రిక్తతలు వదిలి అభివృద్ధి, ప్రగతి పథంలో దేశాలు పయనించాలని, ఆ దిశ లోనే నేతలు తమ పాలన సాగిస్తారని ఆశిద్దాం. ●

# సిఎం రాజీనామాతో మంటలు తగ్గేనా?



ఎన్.సీతారామయ్య

మణిపూర్‌లో మైతేయిలు, కుకీల మధ్య సోదరభావం రావాలి అప్పుడే శాంతి సామరస్యాలు వెల్లివిరుస్తాయి. దాదాపు రెండేళ్లనాడు హత్యలూ, అత్యాచారాలూ, గృహ దహనాలతో అట్టుడికి ప్రపంచవ్యాప్తంగా మన దేశ పరువు ప్రతిష్ఠలను మంటగలిపిన ఆ రాష్ట్రం 650 రోజులైనా ఇప్పటికీ పూర్తిగా కోలుకోలేదు. రెండేళ్లుగా భయభ్రాంతులతో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న ఆ రాష్ట్ర ప్రజల జీవితంలో ఈ పరిణామం ఇప్పటికిప్పుడు ఎలాంటి మార్పునూ తీసుకురాకపోవచ్చు. శాంతిభద్రతలు ఇప్పటికిప్పుడు గాడిన పడకపోవచ్చుకానీ, హింసాయుత వాతావరణం నెలకొన్నచోట ఓ శాంతి సుమం విచ్చుకునేందుకు దోహదపడవచ్చు. 2023 మే 3న రాష్ట్రంలో ప్రధాన తెగలైన మెయితీలకూ, కుకీలకూ మధ్య రాజుకున్న ఘర్షణలు చూస్తుండగానే కార్చిచ్చులా వ్యాపించగా అధికారిక లెక్కల ప్రకారమే 260 మంది ప్రాణాలు కోల్పోయారు. 60,000 మంది ఇప్పటికీ తమ స్వస్థలాలకు వెళ్లలేక సహాయ శిబిరాల్లో బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. భద్రతా బలగాల పహారా కొనసాగుతున్నా మెయితీలు, కుకీలు ఒకరి ప్రాబల్య ప్రాంతాల్లోకి మరొకరు ప్రవేశించే సాహసం చేయటం లేదు. అందువల్ల నిరుపేదల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింది. మణిపూర్ హింసాకాండ సాధారణమైనది కాదు. అనేకచోట్ల మహిళలను వివస్త్రలను చేసి, వారిపై అత్యాచారాలకు పాల్పడిన ఉదంతాలు దిగ్భ్రాంతికి గురిచేశాయి. దేశానికి బలమైన రాజ్యాంగం ఉన్నా మణిపూర్లో కొనసాగుతున్న దారుణ హింసను అన్ని వ్యవస్థలూ చేష్టలుడిగి చూస్తూ ఉండిపోయాయి. అది మన దేశంలో అంతర్భాగమని, అక్కడి ప్రజలు కూడా ఈ దేశ పౌరులేనని గుర్తించనట్టే ప్రవర్తించాయి. గవర్నర్ మొదలుకొని న్యాయవ్యవస్థ వరకూ అందరికందరూ మౌనంగా మిగిలారు. ఇలాంటి సమయాల్లో జోక్యం చేసుకోవాల్సిన కేంద్రం తన కర్తవ్యాన్ని మరిచింది. పోలీసు స్టేషన్లపై, సాయుధ రిజర్వ్ బెటాలియన్ స్థావరాలపై దాడులకు దిగి తుపాకులు, మందుగుండు ఎత్తుకుపోయిన ఉదంతాలు కోకొల్లలు. రాష్ట్రంలోని రెండు జాతుల వారు కలహించుకుంటున్నప్పుడు ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నవారు ఒక వర్గాన్ని వెనకేసుకొస్తే ఎంతటి విపత్కర పరిస్థితి ఎదురవుతుందో మణిపూర్లో స్పష్టంగా రుజువైంది. ఆ రాష్ట్రంలో సాయుధదళాల ప్రత్యేక అధికారాల చట్టం అమలును ఉపసంహరించిన తరవాత మెయితీలు మరీ రెచ్చిపోయారు. మెయితీ దళాలు వాహనాలను కూడా వినియోగించడం ప్రభుత్వ పెద్దల ఆశీస్సులకు నిదర్శనం. ఇది అరాచకాన్ని ప్రోత్సహించడమే. రాష్ట్రంలోని కుకీల మీద కక్షకట్టినట్టు ప్రవర్తించడమే. సుప్రీంకోర్టు పరిశీలనలో ఉన్న టేపుల్లో బీరేన్ గొంతు93శాతం సరిపోలిందని ట్రూత్ ల్యాబ్స్ నిర్ధారించిన ఐదురోజుల్లోనే ఆయన





తప్పుకున్నారు. అది ప్రైవేటు సంస్థ కనుక, సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబరేటరీ (సిఎఫ్ఎస్ఎల్)లో పరీక్షచేయించాలని సొలిసిటర్ జనరల్ సుప్రీంకోర్టుకు చెప్పుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మరి కాస్తంత సమయం సంపాదించి పెట్టారు. కానీ, జస్టిస్ ఖన్నా ఇచ్చింది మూడువారాలగడువే కనుక, సదరు ప్రభుత్వ సంస్థనుంచి ఇందుకు పూర్తివిరుద్ధమైన నివేదిక వస్తే తప్ప సుప్రీంకోర్టు నుంచి బీరేన్‌ను కాపాడటం అసాధ్యం. ఆయన ఆదివాసీవ్యతిరేక, మైతీ అనుకూల వైఖరులు, విధానాలు పూర్తిగా ఆయన సొంతంకాదని, ఢిల్లీపెద్దల రక్షణల మధ్య ఆయన చెలరేగిపోయారని అందరికీ తెలుసు. పోలీసుల సహకారంతో, వారు అందించిన, వారినుంచి దోచుకున్న ఆయుధాలతో వారి వాహనాల్లోనే ప్రయాణిస్తూ మైతీ మిలిటెంట్ గ్రూపులు కుకీలపై అఘాయిత్యాలకు పాల్పడ్డాయన్న ఆరోపణలను ఈ ఆడియో టేపులు నిజమని నిర్ధారిస్తున్న నేపథ్యంలో, రేపు సర్వోన్నత న్యాయస్థానంలో బీరేన్ ఇరుక్కోవడం ఖాయం. కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులకు, కమిటీలకు ఈ టేపులు ఇచ్చినా ఫలితం లేకపోవడంతో, కుకీ హ్యూమన్‌రైట్స్ ఆర్గనైజేషన్ (కోహుర్) సుప్రీంకోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది. మణిపూర్‌లో 21 నెలలుగా జరుగుతున్నదేమిటో ఈ టేపులు తేల్చేశాయి. బీరేన్ తప్పుకోవాలని ఆదివాసీ తెగలు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నందున, ఇప్పుడు వాళ్లు కాస్తంత శాంత పడవచ్చు. కనీసం ఇప్పుడైనా అందరూ కదిలి క్షతగాత్రంగా మిగిలిన మణిపూర్లో ఉపశమన చర్యలు తీసుకుంటారా? మాయమైన మనుషులు, ధ్వంసమైన ఇళ్లు, ఛిద్రమైన బతుకులు, మానప్రాణాలు తీసే మృగాళ్లు, జీవికకోల్పోయి ఎలా బతకాలో తెలియక కుమిలిపోతున్న కుటుంబాలు మణిపూర్ వర్తమాన ముఖచిత్రం ఇది. అందుకే ఆయుధాలు సమకూర్చుకుని అధికారంలో ఉన్నవారి అండదండలతో ఇన్నాళ్లనుంచీ రెచ్చిపోతున్న ముఠాల ఆటకట్టించటం తక్షణావసరం. వారూ వీరూ తేడా లేకుండా ప్రతీ మిలిటెంట్ గ్రూపునుంచీ ఆయుధాల స్వాధీనం జరగాలి. గాలివార్తలకు గ్రామాలు తగలబడుతూ, అనుమానాలు, భయాల మధ్య పరస్పర అవిశ్వాసంతో ఎవరికివారుగా ఉంటున్న అన్ని తెగలూ, జాతులూ సొంతిళ్లకు చేరి, సయోధ్యతో జీవించగలగాలి. ఇప్పుడు ముఖ్యమంత్రి పగ్గాలు ఎవరికి అప్పగిస్తారనేది కీలకమైన ప్రశ్న. ముఖ్యమంత్రి పదవిని చేపట్టేవారెవరైనా ప్రస్తుత సంక్షోభానికి చరమగీతం పాడగలిగే సత్తా ఉన్న నాయకుడై ఉండాలి. అల్లర్లకు కారణమైన ప్రధానవర్గాల నేతలను చర్చలకు రప్పించడమే కాదు, రాజకీయ నేతలు, ప్రభుత్వాధికారులతోపాటు పౌరహక్కుల నేతలకూ చర్చలలో ప్రాతినిధ్యం కల్పించడం ముఖ్యం. అంతకంటే ముందు, ఇరు వర్గాలు పోలీస్ స్టేషన్ల నుంచి అపహరించిన, అక్రమంగా కూడగట్టుకున్న ఆయుధాలన్నింటినీ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. మైతీలు, కుకీలమధ్య సోదరభావం పాదుగొని, ఇకపై కలసిమెలిసి జీవించేందుకు అవసరమైన చర్యలు చేపడితే, నిరాశ్రయులైన ప్రజలు ధైర్యంగా స్వస్థలాలకు చేరుకోగలుగుతారు. మణిపూర్‌లో శాంతిసుమాలు విరబూసేందుకు ఆస్కారం ఏర్పడుతుంది. అప్పుడే శాంతి సామరస్యాలు వెల్లివిరుస్తాయి. సంక్షుభిత మణిపూర్ మళ్లీచిగురిస్తుంది. బీరేన్ కారణంగా నిలువుగా చీలిపోయిన సమాజం ఒక్కటికావాలి. ●

# ఇందిరా మహిళాశక్తి ద్వారా మహిళలకు ప్రమాద బీమా

హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త : స్వశక్తి సంఘాల మహిళలకు ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ప్రమాద బీమా, లోన్ బీమా సౌకర్యాన్ని కల్పిస్తోంది. దీనిపై సెర్ప్ సిబ్బంది మహిళా సంఘాలతో నిర్వహించే సమావేశాల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఈ పథకంతో మహిళలకు భరోసా కల్పించినట్లయింది. మహిళల్లో పొదుపు అలవాటు చేసేందుకు 1992లో అప్పటి కేంద్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసింది. 10 నుంచి 15 మంది సభ్యులతో సంఘాలను ఏర్పాటు చేసి వారిచే పొదుపు చేసే విధానాన్ని అలవాటు చేశారు. నెలకు 50 నుంచి 100 రూపాయల వరకు క్రమం తప్పకుండా ఏదాది నుంచి రెండేళ్ల వరకు పొదుపు చేసే ద్వారా సంఘాలను ప్రోత్సహించేందుకు ఒక్కో సంఘానికి రూ.10 వేల చొప్పున సహాయాన్ని అందించారు. ఆ డబ్బులతో సంఘాల మహిళలు స్వయం ఉపాధి పనులు చేసుకునేలా ప్రోత్సహించారు. క్రమంగా మహిళల్లో పొదుపు చేయడం అలవాటుగా మారడంతో ఆ సంఘాల ద్వారా మహిళలు కుటుంబాలనే పోషించే స్థాయికి ఎదిగారు. గ్రామాలే గాకుండా పట్టణాల్లోనూ మహిళా సంఘాలను ఏర్పాటు చేశారు. డ్వాక్రా సంఘాలు కాస్త మహిళా సంఘాలుగా మారాయి.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం గ్యారంటీగా ఉండి బ్యాంకు రుణాలు ఇప్పిం చింది. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పావలా వడ్డీకే బ్యాంకు లింకేజీ రుణాలను ఇప్పించారు. ఆ తర్వాత 2012లో కిరణ్ కుమార్‌రెడ్డి సీఎం అయిన తర్వాత జీరో వడ్డీకే బ్యాంకు లింకేజీ రుణాలు ఇచ్చారు.

రెగ్యులర్‌గా రుణాలు చెల్లించే మహిళా సంఘాలకు ప్రతి ఆరు మాసాలకోసారి వారి ఖాతాల్లో వడ్డీ సొమ్మును జమ చేశారు. బ్యాంకు రుణాలే గాకుండా స్త్రీనిధి బ్యాంకును ప్రభుత్వం ఆరంభించి తద్వారా మహిళలకు వ్యక్తిగతంగా రుణాలు ఇవ్వడం ప్రారంభించారు. ఏవైనా కారణాలతో రుణాలు పొందిన మహిళలు సాధారణంగా, ప్రమాదవశాత్తు మరణించినా వారు తీసుకున్న రుణాలు మాఫీ అయ్యేవి కావు. తప్పనిసరిగా కుటుంబ సభ్యులు చెల్లించాల్సి ఉండే.

**ఇందిరా మహిళా శక్తి పథకంతో బీమా**

యేడాది క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్లలో మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంగా పెట్టుకుంది. అందులో భాగంగా ఇందిరా మహిళా శక్తి పథకాన్ని తీసుకువచ్చింది. ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి పనులు చేసుకునేందుకు మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా జీరో వడ్డీకే రుణాలు ఇప్పిస్తున్నారు. ప్రభుత్వం గ్యారంటీగా ఉండి రుణాలు కల్పిస్తున్నారు. అలాగే స్వశక్తి సంఘాల్లో సభ్యులుగా ఉన్న వారందరికీ ప్రమాద బీమా సౌకర్యంతో పాటు రుణాలు పొందిన వారందరికీ లోన్ బీమా సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది.

# పోప్‌ఫ్రాన్సిస్‌కు తీవ్రఅస్వస్థత

## రోమ్ ఆసుపత్రికి తరలింపు



వాటికన్‌సిటీ, ఫిబ్రవరి 14: పోప్‌ఫ్రాన్సిస్ వృద్ధాప్యసమస్యలతో సతమతం అవుతున్నారు. 88 యేళ్ల వయసున్న పోప్ కొద్దిరోజులుగా అస్వస్థతతో ఉన్నారు. వలుమార్లు కిందపడిపోవడంతో గాయాలు అయినట్లు వాటికన్ ప్రతినిధులు వెల్లడించారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు కూడా సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. తాజా మరోసారి ఆయన తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో ఆయన్ను హుటాహుటిన రోమ్ ఆసుపత్రికి తరలించారు. రెగ్యులర్ పరీక్షల బ్రాంకైటిస్ చికిత్స కోసం పోప్‌ఫ్రాన్సిస్ ఆసుపత్రిలోచేరారని వాటికన్ సిటీలోని పోప్ ప్రధాన కార్యాలయం ధృవీకరించింది. ఈనెల ఆరవ తేదీ పోప్‌కు బ్రాంకైటిస్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. అయినా కూడా ఆయన నివాసమైన కాశా శాంటా మార్టాలో విధులు నిర్వర్తించారు. ఆదివారం యథావిధిగా అన్ని కార్యక్రమాలకు అధ్యక్షత వహించారు. పోప్ చాలాకాలంగా అనారోగ్యంతోనే కొనసాగుతున్నారు. యవ్వనంలో ఉండగానే ఊపిరితిత్తుల్లో కొంతభాగం తొలగించారు. ఇక శీతాకాలంలో తరచూ తీవ్రస్థాయి బ్రాంకైటిస్‌తో బాధపడుతున్నారు. ప్రస్తుతం ఆయన వీల్‌చైర్‌కే పరిమితం అయ్యారు. ఇటీవల రెండుసార్లు పడిపోవడంతోచేయి విరగడం గడ్డందగ్గర గాయాలయ్యాయి. ప్రస్తుతం పోప్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.


# ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రణీత్‌రావుకు బెయిల్ మంజూరు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఫిబ్రవరి 14: తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో అరెస్ట్ అయిన మాజీ డీఎస్పీ ప్రణీత్ రావుకు బెయిల్ మంజూరు అయ్యింది. శుక్రవారం నాంపల్లి సెషన్స్ కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. లక్ష రూపాలతో పాటు రెండు పూచీకత్తులు సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. అలాగే పోలీసుల విచారణకు సహకరించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. అలాగే ఈ కేసులో సాక్షులను ప్రభావితం చేయవద్దని ఆదేశించింది. ఈ కేసులో ఇప్పటికే ఏఎస్పీలు తిరుపతన్న, భుజంగరావు, టాస్క్‌ఫోర్స్ మాజీ డీజీపీ రాధాకిషన్ రావు బెయిల్‌పై విడుదలైన విషయం తెలిసిందే. ఈ కేసులో అరెస్ట్ అయిన ప్రణీత్ రావు దాదాపు 11 నెలల పాటు రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఏ2 నిందితుడు ప్రణీత్ రావు బెయిల్ మంజూరు చేయాల్సిందిగా నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై పలు మార్లు విచారణ జరిపిన న్యాయస్థానం ఎట్టకేలకు ఆయనకు బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. కాగా.. ఈనెల 11న ప్రణీత్ రావు తరఫున న్యాయవాది ఉమామహేశ్వరరావు 1వ అదనపు జిల్లా కోర్టులో వాదనలు పూర్తి చేశారు. అయితే ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాంబశివారెడ్డి గైర్హాజరు కావడంతో పీపీ వాదనల కోసం విచారణను ఈరోజుకు వాయిదా వేస్తూ జడ్జి రమాకాంత్ ఉత్తర్వులు జారీ చేశారు. సోమిరెడ్డిపై ఆక్రమ కేసు.. అనేది విషయమిదే. అయితే గత విచారణలో భాగంగా ఈ కేసులో అరెస్ట్ అయిన వారందరూ బెయిల్‌పై విడుదలయ్యారని, ప్రణీత్ రావు ఒక్కరే జైలులో ఉన్నట్లు కోర్టుకు తెలిపారు. ఇదే కేసులో ఉన్న భుజంగరావు, మాజీ డీసీపీ ప్రభాకర్‌రావుకు జనవరి 31న మధ్యంతర బెయిల్ మంజూరు చేసిందని చెప్పారు. అలాగే ఏఎస్పీ తిరుపతన్నకు కూడా సుప్రీంకోర్టు ధర్మాసనం బెయిల్ మంజూరు చేసిన విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు న్యాయవాది. కేసులో వాదనలు విన్న న్యాయమూర్తి.. ప్రణీత్ రావుకు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేస్తూ తీర్పు ఇచ్చారు. దీంతో శనివారం ఉదయం ప్రణీత్ రావు బెయిల్‌పై జైలు నుంచి బయటకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# తెలంగాణ ఉద్యమంపై లోతైన చర్చ జరగాలి

## దేవేందర్‌గౌడ్ 'విజయ తెలంగాణ' పుస్తకావిష్కరణ సభలో సిఎం రేవంత్

### పాల్గొన్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మంత్రి పొన్నం, కెకె తదితరులు




శుక్రవారం నెక్లెస్‌రోడ్డులోని జలవిహార్‌లో మాజీహోంమంత్రి తూళ్ల దేవేందర్‌గౌడ్ రచించిన విజయ తెలంగాణ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వేదికపై హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపి లక్ష్మణ్, మంత్రి పొన్నం, కెకె తదితరులు

హైదరాబాద్ (బేగంపేట) ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమంలో ఒక కుటుంబమే పాల్గొన్నట్లు కొందరు వక్రీకరించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నెక్లెస్‌రోడ్డులోని జలవిహార్‌లో మాజీ హోంమంత్రి, మాజీ రాజ్యసభ సభ్యుడు తూళ్ల దేవేందర్‌గౌడ్ రచించిన విజయ తెలంగాణ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఆచార్య తిరుమల, తూళ్ల వీరేందర్‌గౌడ్ అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లా డుతూ తెలంగాణ ఉద్యమంపై లోతైన చర్చ జరగాలన్నారు. ఉద్య మంలో ఎన్నో వర్గాలు పాల్గొన్నా, ఒక కుటుంబమే పాల్గొన్నట్లు వక్రీక రించారన్నారు. దేవేందర్‌గౌడ్ తెలంగాణ ఉద్యమంలో ఎన్నో ఒడి దుడుకులు ఎదుర్కొన్నారన్నారు. తన రాజకీయ జీవితాన్ని పణంగా పెట్టి ఉద్యమంలో పాల్గొన్నారని అన్నారు. గోదావరి జాలాలు తెలం గాణలో పారించేందుకు ఆయన ఉద్యమం చేపట్టారని అన్నారు. దేవేందర్‌గౌడ్ పాదయాత్ర వల్లనే ఆనాటి ప్రభుత్వం ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టును చేపట్టిందని, ఉద్యమం సమయంలో ప్రజలంతా టిజి అని వాహనాలు బోర్డులు, గుండెలమీద రాసుకున్నారని, ప్రజలు కోరుకున్న విధంగానే తాను ముఖ్యమంత్రి అయిన వెంటనే టీఎస్‌ను టీజీగా మార్చినట్లు ఆయన వివరించారు. వ్యక్తిగతంగా తాను అభిమానించే నాయకులలో దేవేందర్‌గౌడ్ మొదటిస్థానంలో ఉంటారని, ఆయన రచించిన పుస్తక ఆవిష్కరణకు తాను ముఖ్యఅతిధిగా రావడం గొప్ప సందర్భమన్నారు. బండారు దత్తాత్రేయ, కేకే. మంత్రి పొన్నం తదితర పెద్దలతో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. దేవేందర్‌గౌడ్ రాసిన పుస్తకంలో తెలంగాణ ఉద్యమం సమయంలో జరిగిన సంఘటనలు ఉన్నాయన్నారు. తెలంగాణ నేలపైన అమరులైన వారి పోరాట స్ఫూర్తిని గుర్తు చేసుకోవాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిపై శాసన సభలో చర్చ జరగాలని తాను కోరానన్నారు. 10 సంవత్సరాలు నిప్పుల కొలిమిలో ఉన్న జయ జయహే తెలంగాణా గీతాన్ని వెలుగులోకి తీసుకువచ్చామన్నారు. శాశ్వతంగా చరిత్ర పుటలలో ఉండాలనే అలా చేసామన్నారు.

చట్ట సభల్లో మాట్లాడే ముందు దేవేందర్‌గౌడ్ లైబ్రరీల్లో గంటల సమ యం గడిపేవారన్నారు. అనుభవం అన్నింటికంటే గొప్పదన్నారు. తెలంగాణలో ఒకనాటి చరిత్రలో, మర్రి చెన్నారెడ్డి, పివి నరసింహా రావు, తర్వాత తరంలో దేవేందర్‌గౌడ్, జైపాల్‌రెడ్డి, ఉన్నారన్నారు. ముందు తరంవారు టెస్ట్‌మ్యాచ్‌లు ఆడితే మీ తరం వన్‌డే మ్యాచ్‌లు ఆడారని, మా తరం నాకు ఇష్టం లేకున్నా, కష్టంగా ఉన్నా తాను ట్వంటీ ట్వంటీ మ్యాచ్ ఆడుతున్నానన్నారు. గెలవాలన్న ఉద్దేశంతోనే తాను ఆడుతున్నానన్నారు. లేకుంటే తాను ఔటవుతానన్నారు.

హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ ఈ పుస్తక కార్యక్రమానికి తనను ఆహ్వానించడం తనకెంతో సంతోషాన్ని కల్గించిందన్నారు. పార్టీ కంటే తెలంగాణ ఏర్పాటే ముఖ్యమని దేవేందర్ గౌడ్ ముందుకు రావడం ఆదర్శమని అన్నారు.

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న గొప్ప వ్యక్తి దేవేందర్‌గౌడ్ అన్నారు. దేవేందర్‌గౌడ్ ఎంతోమంది తెలంగాణ ఉద్యమకారుల గురించి తన పుస్తకంలో రాసారన్నారు. తెలంగాణ ప్రజల పోరాటాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. రాజ్యసభ సభ్యుడు డా.కె.లక్ష్మణ్ మాట్లాడుతూ విజయ తెలంగాణ పుస్తకం ప్రత్యేక మైందన్నారు. తెలంగాణ చిన్నమ్మగా పిల్చుకునే సుష్మా స్వరాజ్ జయంతి రోజే ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు.

పుస్తక రచయిత తూళ్ల దేవేందర్‌గౌడ్ మాట్లాడుతూ ఈ ప్రాంతానికి ఘనమైన చరిత్ర ఉందన్నారు. నిజాంలు ఈ ప్రాంతాన్ని పాలించింది కొన్నిరోజులే కానీ అనేక రాజవంశాలు ఈ ప్రాంతాన్ని వందల సంవత్స రాలు పాలించారన్నారు. ఈ శుభ సందర్భం నాకు సంతోషంగా ఉందన్నారు. అనేక అంశాలను పరిగణనలోకి తీసుకుని భవిష్యత్ తరాలకు కూడా తెలిసేలా ఉండాలని విజయ తెలంగాణ పుస్తకాన్ని రాసానని ఆయన తెలియజేసారు.

# న్యాయమూర్తిపై దాడికి నిరసనగా విధులు బహిష్కరించిన న్యాయవాదులు

హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త : రంగారెడ్డి జిల్లా కోర్టులో న్యాయమూర్తిపై నిందితుడు కరణసింగ్ దాడి చేయడం పట్ల తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ పిలుపుమేరకు నాంపల్లి క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. కోర్టు భవనము ప్రధాన ప్రవేశ ద్వారం వద్ద న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా నాంపల్లి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి న్యాయవాదులను ఉద్దేశించి మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న మహిళా న్యాయవాదిపై నిందితుడు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సంఘటన న్యాయవ్యవస్థకే తీరని అవమానమని ఆవేదనను వ్యక్తపరిచారు. ఈ ఘాతకాన్ని పాల్పడిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇది వరలో న్యాయవాదుల మీద దాడులు, హత్యలు జరిగాయని ఇప్పుడు ఏకంగా కోర్టు హాలులో న్యాయమూర్తి పై దాడి చేయడం అత్యంత శోచనీయమన్నారు. ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా కోర్టులో రక్షణ చర్యలు కట్టుదిట్టం చేయాలన్నారు. నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, ఎలేటి యాదగిరి, లక్ష్మన్, మల్లికార్జున్, చంద్రమోహన్, దొనికిని సత్యనారాయణ, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎసిబికి చిక్కిన పంచాయతీ అధికారులు

గద్వాల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త : జోగులాంబ గద్వాల జిల్లా డీపీఓ శ్యామ్‌సుందర్ సూచన మేరకు రూ.2 లక్షలు లంచం తీసుకుంటుండగా ఉన్న పలంగా పుల్లూరు పంచాయితీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి ని ఏసీబీ అధికారులు శుక్రవారం పట్టుకున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం లో పుల్లూరు పంచాయతీ సెక్రటరీ ప్రవీణ్ కుమార్ రెడ్డి ,ఎసిబీ అధికారులకు చిక్కారు. పుల్లూరు గ్రామ శివారులో ఓ వెంచర్ మేనేజర్ తో డీపీఓ శ్యామ్ సుందర్ సూచన మేరకు పుల్లూరు పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి రూ.2 లక్షల రూపాయలు లంచం తీసుకుంటుండగా, తన సిబ్బంది తో రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ పట్టుకున్నారు.



# సుచిత్ర వద్ద ముకుంద జ్యుయెలర్స్ నూతన బ్రాంచ్ ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: సుచిత్ర దగ్గర మొట్టమొదటిసారి జ్యూయెలరీ ఫ్యాక్టరీ ఔట్‌లెట్ నూతన బ్రాంచ్ ముకుంద జ్యువెలర్స్ ప్రారంభించారు. శుక్రవారం ఉదయం 11.30 గంటలకు సుచిత్ర దగ్గర ప్రారంభించారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానందగౌడ్, జీడిమెట్ల కార్పొరేటర్ సితారా చంద్రారెడ్డి బ్రాంచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ కేపీహెచ్‌బీ, కొత్తపేట, సోమాజిగూడ, ఖమ్మం, హనుమకొండ నందు తమ బ్రాంచిలను ప్రారంభించామని తాము ఊహించినదానికంటే ఎక్కువ సక్సెస్ కావడంతో నేడు సుచిత్ర దగ్గర తమ నూతన బ్రాంచ్‌ను ప్రారంభించడం జరిగిందని సంస్థ ఎండీ నరసింహా రెడ్డి తెలిపారు. తమను ప్రోత్సహిస్తున్న కస్టమర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మరెన్నో బ్రాంచ్‌లను ప్రారంభిస్తామని తెలిపారు.

# సిఎంకు కృతజ్ఞతలు తెలిపిన మాదిగ ఇంటలెక్చువల్ ఫోరం



ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 14: సుదీర్ఘకాలం పెండింగ్‌లో ఉన్న ఎస్సీ ఉపకులాల వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేయడంలో చొరవ చూపినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాదిగ ఇంటలెక్చువల్ ఫోరం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ నియమించడమే కాకుండా కమిషన్ నివేదికను కేబినెట్, శాసనసభలో ఆమోదింప జేయడాన్ని ప్రస్తావిస్తూ ఫోరం ప్రతినిధులు, మేధావులు ముఖ్యమంత్రికి అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు వారు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిశారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ ప్రక్రియను ప్రారంభించినందుకు ముఖ్యమంత్రికి మాదిగ మేధావులు కృతజ్ఞతలు తెలిపారు. వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి రేవంత్ రెడ్డి చూపిన చొరవకు ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యమంత్రిని కలిసినవారిలో ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం, ఓయూ వైఎస్ చాన్స్‌లర్ ప్రొ.ఎం.కుమార్, ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. సి.కాశీం, ప్రొ. గడ్డం మల్లేశం, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్,తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యుడు డాక్టర్ చారకొండ వెంకటేష్,తెలంగాణ వర్సిటీ ప్రొ. నంద్రు మోహన్‌బాబు, మహాత్మాగాంధీ వర్సిటీ ప్రొ.మద్దిలేటి మధు,ప్రొ.మేడి శ్రీను,య ప్రొ.కొర్రెముల శ్రీనివాస్‌లతో పాటు ఇతర ప్రముఖులు ఉన్నారు.

# బకాయిల విడుదలకు ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్

## ఎపి మంత్రి సవిత

సచివాలయం,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త : పెండింగ్ ట్యూటర్స్ హానరోరియంకు సంబంధించి 485హాస్టళ్లలో 2024మార్చి వరకు గత ప్రభుత్వం పెట్టిన రూ.2.02కోట్ల బకాయిలు, విడుదల చేసినందుకు బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ ఏడాది ఫిబ్రవరి వరకు చెల్లించాల్సి ఉన్న రూ.2.33కోట్ల బకాయిలు మొత్తం కలిపి రూ.4.35కోట్లు చెల్లించాలి ్స ఉందని అధికారులుసీఎం దృష్టికి తీసుకురాగా,వెంటనే చెల్లించేందుకు అనుమతి ఇచ్చారు.డైట్ చార్జెస్‌కు సంబంధించి రూ.185.27కోటు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు వివరించగా ప్రస్తుతం రూ.110.52కోట్ల చెల్లింపుకు సీఎం అంగీకారం తెలిపారు.అదే విధంగా కాస్మోటిక్ బిల్లులు రూ.29కోట్లు చెల్లించాలని ఆదేశించారు.హాస్టళ్ల విద్యుత్ సరఫరాకు సంబంధించిన పెండింగ్ బిల్లులు కూడా వెంటనే చెల్లించాలని సూచిం చారు. సత్యసాయి జిల్లాలోని ననకోట, ఆత్మకూరు బిసి సంక్షేమ బాలికల పాఠశాలలను రెసిడెన్షియల్ బిసి గర్ల్ ్స కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు సీఎం సుముఖత వ్యక్తంచేశారు. కుప్పంలోనూ బిసి బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ విషయంపై రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం నాయకులు కేశాని శంకరరావు బిసి ఉద్యోగ సంఘం నాయకులు దాసరి దయానంద రాజు బిసి సంక్షేమ శాఖమంత్రిని కలసి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా పోరాడిన నాయకులు చరిత్రకారులవుతారు

## మందకృష్ణ మాదిగను అభినందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పోరా డిన నాయకులు చరిత్ర కారులవుతారని ప్రజలు ప్రభుత్వం అందరి గుర్తింపు మెప్పునకు నోచుకుంటారని, మంద కృష్ణమాదిగ కూడా న్యాయ మైన డిమాండ్‌తో దశాబ్ద కాలంగా అలు పెరుగని పోరాటం చేసి విశాల ప్రజల అభిమానం చూర గొన్నారని ఆర్ అండ్ బి మంత్రి కోమట రెడ్డి వెంకటరెడ్డి అన్నారు. డా. బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో శుక్రవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మర్యాదపూర్వకంగా ఎంఆర్పీఎస్ నేత మందకృష్ణ మాదిగ కలిశారు. పద్మశ్రీ అవార్డు గెలుచు కోవడంతో పాటు



ఎస్సీ వర్గీకరణను సాధిం చినందుకు కృష్ణమాదిగను శాలువాతో మంత్రి సత్కరించి అభినందించారు. ఎంఆర్పీఎస్ పోరాటం, ఎబీసీడీ వర్గీకరణ వరకు ముప్పై యేళ్ల పోరాటాన్ని ఇరువురు నేతలు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హృద్రోగ పసిపిల్లల కోసం కూడా మంద కృష్ణ చేసిన పోరాటం అనేక వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేసిందని ఎంతో మందికి ఆయన ప్రాణం పోశారని అన్నారు. మందకృష్ణ మాదిగ కేవలం కులానికి మాత్రమే ప్రతినిధి కాదని విశాల ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రతినిధిగా ఆయన నిలిచారని హృద్రోగస్తుల కోసం చేసిన ఆయన పోరాటం ఆధారంగానే మనం ఆయన పోరాటపటిమను అంచనా వేయవచ్చని అన్నారు.

# కెసిఆర్ పాలనలో తెలంగాణ అప్పుల కుప్ప కాలేదు

## సీతారామన్‌పై మాజీ ఎంపి వినోద్‌కుమార్ ఆగ్రహం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఫిబ్రవరి 14: విభజనకు ముందు మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఉన్న తెలంగాణ అప్పులకుప్పగా మారిందన్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మాజీ ఎంపీ వినోద్‌కుమార్ మీడియాతో మాట్లాడారు. 'కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రాజ్యసభలో తెలంగాణపై బాధ్యతారాహిత్యంగా మాట్లాడారని తప్పుపట్టారు. 'తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసమే ఏపీ రాష్ట్ర పునర్విభజన చట్టం వచ్చింది. ఈ చట్టానికి సీతారామన్‌కు గానీ, ఇప్పటి బీజేపీ ప్రభుత్వానికి గానీ సంబంధం లేదు. తెలంగాణ ప్రజలు, గులాబీ జెండా ఆ చట్టాన్ని సాధించుకున్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనను సీతారామన్ చాలా చిన్నచూపుతో మాట్లాడారని తప్పుపట్టారు. తెలంగాణను 1956లో ఆంధ్రాతో కలిపినపుడే తెలంగాణ మిగులు బడ్జెట్‌తో ఉన్నది. ఆర్థికవేత్త బీపీఆర్ విఠల్ కూడా తన పుస్తకంలో తెలంగాణ సర్ ప్లస్ బడ్జెట్ అని చెప్పారని తెలిపారు. '2014లో కూడా తెలంగాణ ఏర్పడ్డప్పుడు కూడా సర్ ప్లస్ బడ్జెటే. ఏదో కొత్త విషయం చెప్పినట్టు నిర్మలా సీతారామన్ చెప్పారు. ఇది అందరికీ తెలిసిందే. తెలంగాణ అప్పుల కుప్ప కాలేదు నిర్మలా సీతారామన్.. మైండ్ ఇట్'అని వినోద్ కుమార్ హెచ్చరించారు. అప్పులు తెచ్చి కేసీఆర్ వృథాగా ఖర్చు చేయలేదు.. ఆస్తులు సృష్టించారు. జిల్లా కలెక్టరేట్లు కట్టారు, కాళేశ్వరం కట్టారు, రేవంత్ రెడ్డి రోజూ కూర్చునే పోలీస్ కమాండ్ కంట్రోల్ కేసీఆర్ కట్టలేదా..? కేసీఆర్ ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ కట్టారు.. అది ఆస్తా..? అప్పా..? అని ప్రశ్నించారు. కాళేశ్వరం కింద భారీ రిజర్వాయర్లు కట్టాము. సమ్మక్క సారక్క యూనివర్సిటీ తెలంగాణ హక్కు.. ఆ పేరు కూడా కేసీఆర్ పెట్టిందే.. సీతారామన్ మాటలు చూస్తే నవ్వొచ్చింది.జన్‌ధన్ ఖాతాలు, వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లు తెలంగాణకు ఇచ్చామంటున్నారు.. ఇవి తెలంగాణకే ఇచ్చారా? దేశమంతా ఇచ్చారా? హైవేలు దేశమంతా ఇచ్చారు. తెలంగాణకే ప్రత్యేకంగా ఇచ్చారా..? మెదక్ రైల్వే స్టేషన్ కట్టామని గొప్పలు చెప్పుకున్నారు.. ఎన్నో యేండ్ల తర్వాత అది పూర్తయ్యిందని వినోద్ కుమార్ తెలిపారు.తెలంగాణ అప్పుల గురించి సీతారామన్ మాట్లాడారు.. మరి గొప్పల గురించి మాట్లడారా..? అని ప్రశ్నించారు. ఎన్నో రెట్లు పెరిగిన తెలంగాణ తలసరి ఆదాయం, జీఎస్డీపీ గురించి ఎందుకు సీతారామన్ మాట్లాడలేదు. తెలంగాణ సొంత రాబడి ఐదు రెట్లు పెరిగిన విషయం సీతారామన్ ఎందుకు మాట్లాడలేదు. అని ప్రశ్నించారు. సీతారామన్ రెండు రోజులు తెలంగాణ పర్యటనకు వస్తే ఇక్కడి అభివృద్ధి తెలుస్తుందన్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణను బద్నామ్ చేస్తున్నట్టే సీతారామన్ కూడా బద్నామ్ చేసేలా మాట్లాడారని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణను బద్నామ్ చేసే కుట్రను ప్రజలు గమనిస్తున్నారని, వారి ఆటలు సాగవన్నారు. సీతారామన్ వెనక తెలంగాణ వ్యతిరేక శక్తులు ఉన్నాయని, సీతారామన్ తన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# రంజాన్ మాసం వస్తోంది: ఉపవాసదీక్షలకు సిద్ధం కండి

## హాఫీజే ఖుర్ ఆన్ మౌలానా రేహాన్ సాహెబ్ పిలుపు

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త ముస్లింలు ప్రపంచ వ్యాప్తంగా పవిత్రంగాను,భక్తి భావానికి నిదర్శనంగా భావించే రంజాన్ మాసం వస్తుందని ఉపవాసదీక్షలకు సిద్ధం కావాలని హాఫీజే ఖుర్ ఆన్ మౌలానా రేహాన్ సాహెబ్ పిలుపు నిచ్చారు. షబ్బెబరాత్ సందర్భంగా గురువారం రాత్రి శ్రీకాళహస్తిలోని 14 మసీదుల్లో భక్తి శ్రద్ధలతో నమాజులను ఆచరించారు. మసీదులు భక్తులతో కిట కిట లాడాయి. జామియా మస్‌జిద్‌లో మౌలానా రేహాన్,నూర్‌ఏ మస్‌జిద్‌లో హాఫీజే ఖుర్ ఆన్ మౌలాన మహమ్మద్ ఆలి సాహెబ్‌లు షబ్బె బరాత్ సందర్భంగా ప్రాధాన్యతను వివరిస్తూ ఈ రాత్రి అల్లాహ్ ఆ ఏడాదిలో ప్రతి ఒక్కరికి ఏడాదిలో ఇచ్చే వరాలను నిర్ధారిస్తారన్నారు. వ్యాపారాల్లో లాభాలు, కుటుంబానికి సంబం ధించిన అంశాలు,ఆయుషుకు సంబంధించి అల్లాహ్ దైవ దూతలకు సూచిస్తారని వివ రించారు. అంతేకాక ఈ రాత్రి ఎంతో మహోన్నతమైనదన్నారు, భక్తి శ్రద్దలతో అల్లాహ్ వద్ద కన్నీరుమున్నీరుగా తాము తెలిసి తెలియక చేసిన తప్పులను మరో సారి చేయనంటూ వేడుకుంటే క్షమించే రాత్రిగా వివరించారు. అయి తే ఈ రాత్రి కూడా ఇద్దరి ప్రార్థనలను అల్లాహ్ ఆమోదించరని వివరిస్తూ విగ్రహారాధన, ఇతరులకు సంబందించి చెడుగా ఆలోచించే వారి ప్రార్థనలను ఆమోదించరని వివరించారు. కాబట్టి నిత్యం దేవుడు ఒక్కడే అని ఆతనే సర్వం నడుపుతున్న శక్తి అని ఆతనితో సమానంగా మరొకరు లేదని ఆరాధనకు ఆతనొక్కడే అర్హుడని నమ్మాలన్నారు. అంతేకాక పరనిందతో దూరంగా ఉండాలన్నారు. ఈ రాత్రి వరాల జల్లు, పాపవిమోచనానికి సంబంధించి ప్రార్థించే సుదినంగా వివరించారు. శుక్రవారం మధ్యా హ్నం ప్రార్థనలకు మసీదులు కిట కిట లాడాయి. ఈ సందర్భంగా హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ జామియా మస్‌జిద్‌లో ప్రార్థిస్తూ మనిషి తన జీవిత రహస్యాన్ని తెలుసుకోలేక తల్లడిల్లుతున్నా డన్నారు. ఈ ప్రపంచం మనిషికి ' ఓ మజిలి' అని మరచిపోరాదన్నారు.మానవుని జీవితం, శరీరం ఆశాశ్వతమైనదనే వాస్తవాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలన్నారు.


**BEFORE THE HONE'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
**O. A. No. 535 of 2024**
BETWEEN
HDFC Bank Limited ...Applicant
And
M/s. Sri Rupesh Traders And Others ...Defendant(s)
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
To,
1. M/s. Sri Rupesh Traders, D. No. 2-99/4, Main Road, Near Bus Stop, Wankidi, Komaram Bheem Asifabad, District - 504295, Telangana State, E-mail: givindareddych24@gmail.com ...Borrower ...Defendant No. 1
Please take the summons in the above O.A. No. 535 of 2024 filed by the Applicant for recovery of money of Rs. 31,37,509.87 PS against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "Vaartha Telugu Daily", Asifabad District Edition Newspaper and posted the matter to 26-03-2025.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 26.03.2025 at 10.30 a.m. at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this the 14th day of February 2025.
(By order of the Court)
Asst Registrar
Debts Recovery Tribunal - II
Hyderabad.

## దామోదరం సంజీవయ్య జయంతి..
## నివాళులు అర్పించిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఫిబ్రవరి 14:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా శుక్రవారం ఉదయం జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పుష్పాంజలి ఘటించారు. సంజీవయ్య చిత్రపటానికి నివాళులు అర్పించినవారిలో సిఎం రేవంత్‌రెడ్డితోపాటు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, కార్పొరేషన్ ఛైర్మన్‌లు పటేల్ రమేష్ రెడ్డి, మానాల మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రాజేందర్ రెడ్డి, కుంభం అనిల్ కుమార్‌రెడ్డి, ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యులు చారగొండ వెంకటేశ్, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ తదితరులు ఉన్నారు.

**నిజాయితీ, నిరాడంబరత్వానికి నిలువెత్తు రూపం : మంత్రి దామోదర రాజనర్సింహా**

నిజాయితీ, నిరాడంబరత్వానికి.. విలు వలకు మారుపేరు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ తొలిదళిత మాజీ ముఖ్యమంత్రి దామో దరం సంజీవయ్య అని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని తన నివాసంలో మంత్రి దామోదర రాజనర్సింహ.. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

**సంజీవయ్య విగ్రహానికి ప్రముఖుల నివాళలు**

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దామో దరం సంజీవయ్య ట్రస్ట్ ఛైర్మన్ వి.హనుమంత రావు ఆధ్వ ర్యంలో శుక్రవారం ఎల్‌బి స్టేడియం సమీపంలోని ఆయన విగ్రహం వద్ద జయం తి వేడుకలు ఘనంగా జరిగా యి. ఆయన విగ్రహానికి రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మాజీ ఎంపి వి.హ నుమంతరావు, పిసిసి కార్య దర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్ యాదవ్, నాయకులు దిడ్డి రాంబాబు, బోల్లు కిషన్, లక్పతి యాదగిరిగౌడ్, అఫ్సర్, యూసఫ్‌బాయి, జగన్, రమేష్‌బాబు రామ్మోహన్ పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



నివాళులు అర్పిస్తున్న గడ్డం ప్రసాద్‌కుమార్, విహెచ్, శంభుల శ్రీకాంత్‌గౌడ్ తదితరులు

## ఇపిటిఆర్ఐని ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** గచ్చిబౌలిలోని రాష్ట్ర పర్యావరణ పరిరక్షణ, శిక్షణ సంస్థ (ఈపీటీఆర్ఐ)ని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రపంచంలో గుర్తింపు తెచ్చుకునే సంస్థ సమస్యల నిలయంగా మార డంపై సురేఖ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ సంస్థని గాడిలో పెట్టాలని... తగిన అవసరాలు ఏంటో సమగ్రంగా తమకు నివేదిక అందజేయాలని ఈపీటీఆర్ఐ సంస్థ డైరెక్టర్ జనరల్ అహమద్ నదీంకి ఆదేశాలు జారీ చేశారు. ఉద్యోగస్తుల సమస్యలను అడిగి తెలుసుకొని తక్షణ పరిష్కార మార్గాలను అన్వేషించాలని సూచించారు. స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థకి గవర్నమెంట్ సంస్థల ద్వారా ప్రైవేట్‌కి ఇచ్చే పనులని ఈపీటీఆర్ఐకి నామినేషన్ పద్దతిలో ఇచ్చేందుకుచర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో దరఖాస్తులు అందజేస్తున్న దృశ్యం

## ప్రజావాణికి అందిన దరఖాస్తులు 1,233

**హైదరాబాద్ (బేగంపేట) ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 1,233దరఖాస్తులు అందాయి.పంచాయితీ రాజ్ మరియూ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 96 దరఖాస్తులు, విద్యుత్‌శాఖకు సంబంధించి 76 దరఖాస్తులు, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 36 దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణీకి సంబంధించి 01దరఖాస్తులు ఇందిరమ్మ ఇండ్ల కోసం 974 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 50దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.జి.చిన్నారెడ్డి పాల్గొని దరఖాస్తు దారుల నుంచి దరఖాస్తులు స్వీకరించి వారి సమస్యలను అధికారులతో మాట్లాడారు.

## ఎసిబి వలలో గచ్చిబౌలి ఎడిఇ

### ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు కోసం రూ.50వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** విద్యుత్ శాఖలో మరో అవినీతి తిమింగలం ఎసిబి అధికారులకు చిక్కింది. నిర్మాణం పూర్తి చేసుకున్న ఓ అపార్టుమెంటుకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేసేందుకు రూ. 75వేల లంచం డిమాండ్ చేసి, అందులో రూ. 50వేలు తీసుకుంటుండగా గచ్చిబౌలి ఎడిఇ ఎసిబి అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. శుక్రవారం ఎడిఒ కార్యాలయం మీద దాడులు చేసిన ఎసిబి అధికారులు లంచం తీసు కుంటుండగా సతీష్‌ను పట్టుకున్నారు. ఎసిబి అధికారుల కథనం ప్రకారం.. టిజి ట్రాన్స్‌కో సైబర్‌సిటీ సర్కిల్ పరిధిలో కొట్టె సతీష్(43) గచ్చిబౌలి అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. కాగా డివిజన్‌లో ఓ కొత్త అపార్టుమెంటు కోసం ట్రాన్స్‌ఫార్మర్, సిటి మీటరర్ కోసం యజమాని దరఖాస్తు చేసుకున్నాడు. ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేసేందుకు సతీష్ అపార్టుమమెంటు యజమాని వద్ద 75వేల రూపాయల లంచం డిమాండ్ చేశాడు. దీంతో భవన యజమాని మొదటి విడతలో 25వేల రూపాయలు సతీష్‌కు ఇచ్చాడు. మిగిలిన 50 వేల కోసం సతీష్ అపార్టు మెంటు యజమానిని ఒత్తిడి చేయడంతో ఏసిబి అధికారులను ఆ శ్రయిం చాడు. వారి సూచనతో శుక్రవారం మధ్యాహ్నం భవన యజమాని 50వేల రూపాయలను గచ్చిబౌలి ఏడిఈ కార్యాలయంలో ఏడిఈ సతీష్‌కు ఇచ్చాడు. అక్కడే ఉన్న ఏసిపి అధికారులు రెడ్‌హ్యాం డెడ్‌గా ఏడిఈ సతీష్‌ను పట్టుకునా న్నరు. అనం తరం నాంపల్లిలోని ఏసిబి కోర్టులో హాజరుపరిచారు.



లంచం డబ్బుతో ఎసిబి అధికారులకు చిక్కిన ఎడిఇ సతీష్

# వర్షాకాలంలో దెబ్బతిన్న రోడ్లకు వేగంగా మరమ్మతులు

### పాత్‌హోల్ ఫిల్లింగ్ మెకనైజ్డ్ మిషనరీతో గుంతలు పూడ్చండి

### ఆర్అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** వర్షాకాలంలో తీవ్రంగా దెబ్బతిన్న రహదారుల మరమ్మతు వేగం పెంచాలని ఆర్అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఆర్ అండ్ బి రోడ్ల రిపేర్లు, హ్యామ్ రోడ్ల ఎంపికపై ఎస్ఇలతో శుక్రవారం విడియో కాన్ఫరెన్స్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిర్వహించారు. వానలకు దెబ్బతిన్న రోడ్ల ప్యాచ్‌వర్క్ పాత్‌హోల్ ఫీలింగ్ మెకనైజ్డ్ మిషనరీ ఉపయోగించి వేగంగా గుంతలు పూడ్చేలా పనులు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. వర్షాకాలంలో దెబ్బతిన్న, దశాబ్దాలుగా మరమ్మతుకు నోచుకోని రహదారులకు ఎస్టిమేట్ సిద్ధంచేసి షార్ట్‌టెండర్ పిలిచి పనులు ప్రారంభించాలని మంత్రి కోరారు. 82 నియోజకవర్గాలలలో 1690.26 కిమీ నిడివితో రోడ్లు మరమ్మతు చేయాలని అధికారులకు సూచించారు.

హ్యామ్ రోడ్ల ఎంపికలో ప్రభుత్వం ఎంపిక చేసిన కన్సల్టెన్సీతో పాటు జిల్లా కలెక్టర్ తో సమన్వయం చేసుకొని స్థానిక ప్రజాప్రతినిధులు ఎస్ఇ, ఇఇలతో పాటు ఇతర అధికారులు కలిసి హ్యామ్ రోడ్లను గుర్తించాలని సూచించారు. తీవ్రంగా దెబ్బతిని ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారి ప్రమాదాలకు కారణం అవుతున్న రహదాలను మాత్రమే హ్యామ్‌లో ఎంపిక చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల రహదారులకు ప్రాధాన్యం ఇవ్వండని అన్నారు. హైబ్రీడ్ అన్యూటీమోడ్‌లో రాష్ట్రంలో రోడ్ల నిర్మాణాన్ని వేగం పెంచాల్సిన అవసరం ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వివరించారు. రాష్ట్రంలోని మూడు రకాల రోడ్లను వర్గీకరించి వాటి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మట్టి రోడ్లను గుర్తించి వాటి అభివృద్ధికి ప్రణాళికలు వేయాలని ఆయన సూచించారు. అటవీ అనుమతులతో మట్టిరోడ్లుగా ఉన్న రహదారులకు భవిష్యత్‌లో బిటి రోడ్లుగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధంచేయాలని సూచించారు. ప్రభుత్వం 40శాతం, ప్రైవేటు 60శాతం పెట్టుబడితో రోడ్లు నిర్మాణం చేసి టోల్ వసూలు చేసుకొనే పద్దతినిహైబ్రీడ్ అన్యూటీ మోడ్ రోడ్ల నిర్మాణం అని ఆయన వివరించారు. రోడ్ల నిర్మాణంలో డివైడర్లు, లైటింగ్, రోడ్ విస్తరణ పేవ్‌డే షోల్డర్స్ ఏర్పాటులో ప్రభుత్వ మార్గదర్శ కాలు పాటించాలని మంత్రి చెప్పారు. 15యేళ్లపాటు హ్యామ్ రోడ్డు తీసుకున్న సంస్థ పూర్తిగా మెయింటెనెన్స్ చేయాల్సి ఉంటుందని అని తెలిపారు. నాణ్యతా ప్రమాణాల విషయంలో ఇంజనీర్ల రాజీపడొద్దని అన్నారు. మట్టిరోడ్లు ఎన్ని ఉన్నాయో వాటిని గుర్తించి మంజూరులు హ్యామ్ పద్దతిలో ఇవ్వాలని సూచించారు. ప్రజాధనంతో నిర్మించే రహదారులలో నాణ్యత లేకపోతే పనులు రద్దుచేయాలని కోరారు. గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలో రహదారులకు రిపేర్లు జరగకపోవడం వల్ల ఇప్పుడు అనేక రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రివ్యూలో స్పెషల్ సెక్రటరీ దాసరిహరిచందన, సిఇలు తిరుమల, మోహన్‌నాయక్, ఎస్ఇలు,ఇఇలు పాల్గొన్నారు.



అధికారులతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

# ఇందిరమ్మ ఇళ్లకు నిధులు సిద్ధం

### పునాది పూర్తయితే రూ.1 లక్ష జమ చేస్తున్న ప్రభుత్వం

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇంటి పథకం లబ్ధిదారులకు నిధులు అందిచేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది, మొదటి దశలో లబ్ధిదా రులను గుర్తించి వారు పనులు మొదలుపెట్టి పునాది వరకు పూర్తిచేస్తే వారి ఖాతాలో రూ.1 లక్ష జమ చేస్తారు. ఇందు కోసం ప్రభుత్వం ముందస్తుగానే నిధులను సిద్ధం చేసింది. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. గత నెల 21న ఈ స్కీమ్‌ను లాంఛనంగా ప్రారంభించి ప్రతి మండలం పరిధిలోని ఓ గ్రామంలో లబ్ధిదారులను గుర్తించారు. మొత్తం 562 పంచాయతీల్లో 71,482 మంది లబ్ధిదారులు మొదటి విడుతలో ఎంపికయ్యారు. వీరందరికి ప్రొసీడింగ్స్ కాపీలు అందించినట్లు తెలిసింది. వీరు పనులు ప్రారంభించి పునాది వరకు పూర్తి చేస్తే తొలి విడత కింద ఖాతాలో రూ.1 లక్షల వరకు జమ అవుతాయి. మొత్తం నాలుగు విడతల్లో రూ. 5 లక్షలను లబ్ధిదారునికి అందిస్తారు. వాటిలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంవైఏ) వాటా కూడా ఉంటుంది.

అయితే మొదటి విడుత కింద ఇవ్వాలని నిర్ణయించిన లక్ష రూపాయాలను రాష్ట్రప్రభుత్వమే పూర్తిగా ఇవ్వనుంది. పునాది వరకు పూర్తి చేస్తే నిర్మాణ పనలనుకు సంబంధించి పను లను అధికారులు పరిశీలిస్తారు. ఫొటోలు దింపి అప్‌లోడ్ చేస్తారు. ఆ తర్వాత లబ్ధిదారుడి ఖాతాలో డబ్బులను జమ చేస్తారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.1,000 కోట్లను నిధులను వీటి కోసం ప్రత్యేకంగా కేటాయించింది. ఇప్పటి వరకు పరిశీలించిన వాటిని మూడు కేటిగిరీలుగా విభజించి ఎల్ 1, 2, 3 విభాగాలుగా విభజించి ప్రాధాన్యత ప్రభాకరం లబ్ధిదారులను ఖారారు చేస్తున్నారు. ఎల్ 1 జాబితాలో ఉన్నవారికి మొదటి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ యేడాది రాష్ట్ర వ్యాపంగా ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్నారు.

**అందుబాటులోకి వచ్చిన ఇందిరమ్మ ఇల్లు మొబైల్ యాప్**

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ స్థితిని సులభంగా తెలుసుకునేందుకు ప్రత్యేక మొబైల్ యాప్‌ను సిద్ధం చేసింది. ఈ మొబైల్‌తో ఇందిరమ్మ ఇళ్ల స్టేటస్ సులువుగా తెలుసుకోవచ్చు. ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నవారు తమ దరఖాస్తు ఏ స్టేజ్‌లో ఉంది? ఇంటి కోసం సర్వే నిర్వహించారా లేదా? ఇల్లు మంజూరైందా? లేదా? మంజూరైన ఇల్లు ఎల్1, ఎల్2, ఎల్3 జాబితాలో ఉందా? ఏ కారణం చేత ఇల్లు మంజూరు కాలేదు? వంటి వివరాలను తెలుసుకునేలా ఈ యాప్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ యాప్‌లో ఆధార్ నెంబర్, మొబైల్ నెంబర్, రేషన్ కార్డు నెంబరుతో అన్ని వివరాలు తెలుసుకోవచ్చు.

## మిర్చికి కనీస మద్దతు ధర రూ.25 వేలు అమలుచేయాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మిర్చికి కనీస మద్దతు ధర రూ. 25000 అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతులు పండించిన మిర్చికి ధర దారుణంగా పడిపోతుందని.. క్వింటాల్‌కు రూ25,000 ఉండాల్సిన పరిస్థితి నుండి రూ.12,000లకు తగ్గించి వ్యాపారులు రైతులకు గిట్టుబాటు లేకుండా చేస్తున్నారని.. ఫలితంగా మిర్చి రైతుల ఆత్మహత్యలు ప్రారంభమయ్యాయని జాన్ వెస్లీ ఆందోళన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకోగా.. ఒక రైతు గుండెపోటుతో మరణించారని తెలిపారు. మిర్చి బోర్డును ఏర్పాటు చేసి మద్దతు ధర నిర్ణయించేలా ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేయాలని.. మార్క్‌ఫెడ్ ద్వారా మిర్చి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంటకాలంలో వ్యాపారులు మార్కెట్లల్లో ధరలు తగ్గించడం, రైతుల నుండి సరుకు వ్యాపారులకు చేరిన తర్వాత ధరలను రెట్టింపు చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో మిరప పంట క్వింటాల్‌కు కనీస మద్దతు ధర రూ.15,000లు ఇస్తామని ప్రకటించారు. మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకొని క్వింటాల్‌కు రూ.25,000లు ధర ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు

## మండల్ సిఫార్సు మేరకు ముస్లింలకు రిజర్వేషన్లు

### కార్పొరేటర్ స్థాయి దాటని కేంద్రమంత్రి బండి సంజయ్

### మినరల్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవర్తి అనిల్‌కుమార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మండల్ సిఫార్సు మేరకు హిందువులకు, ముస్లిం వెనకబడిన వర్గాలకు రిజర్వేషన్లు ఇస్తుంటే కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యతిరేకించడం తగదని మినరల్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవర్తి అనీల్‌కుమార్ అన్నారు. గాంధీభవన్ మినరల్స్ కార్పొ రేషన్ చైర్మన్ ఈరవర్తి అనిల్ మాట్లాడుతూ.. కేంద్రమంత్రి బండి సంజయ్ ఇప్పటికీ కార్పొరేటర్ అనుకోని బాధ్యతారాహిత్యంగా ద్వేషపూరిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆవేదన చెందారు. జాగ్రత్తగా మాట్లాడాలని హితవు చెప్పారు. హైదరాబాద్ వరదల సమయంలో బండి పోతే బండి కారు పోతే కారు అంటూ అమలుకు సాధ్యంకానీ హామీలతో ప్రజలను సంజయ్ మభ్యపెట్టారని ఎద్దేవా చేశారు. ముస్లింలను బీసీలలో చేర్చితే చూస్తూ ఊరుకోం అని బండి సంజయ్ హెచ్చరికలు చేయడం లౌకిక విధానాలకు వ్యతిరేకమని అన్నారు. ముస్లిం, క్రిస్టియన్ లకు వ్యతిరేకంగా మాట్లాడే ముందు మేధావులతో చర్చించి మాట్లాడాలి కదా? అని ఆయన ప్రశ్నించారు. బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ కులం ఎందుకు గుణం ముఖ్యమని కుల గణన వద్దు అంటున్నాడని ఆరోపించారు. గణన లేకుండా రిజర్వేషన్ పెంపు ఎలా సాధ్యం అని ప్రశ్నించారు. కుల గణన చేయాలా వద్దా అని బండి సంజయ్‌కి నా సవాల్ అనిల్ విసిరారు. బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసిరా పోరాటం చేద్దాం అంటూ పిలుపునిచ్చారు.

## న్యాయ ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు

### బిసి రిజర్వేషన్లపై బిసి కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** బీసీ కుల గణన అనంతరం బీసీ డెడికేషన్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా 42 శాతానికి మించి రిజర్వేషన్లు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఉన్న లక్ష్యమని బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ భవిష్యత్తులో న్యాయపరంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలతో సిఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రయత్నాలను స్వాగతి స్తున్నామన్నారు. బీసీల కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ మహా యజ్ఞానికి అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. బీసీల కోసం అప్పుడు కాంగ్రెస్ పార్టీ చేసిన పోరాటాన్ని మాజీ సీఎం కేసీఆర్ పట్టించుకోలేదని, నేడు అదే పార్టీ ఎమ్మెల్సీ కవిత బీసీ రిజర్వేషన్ల కోసం రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహించడం బీసీ సమాజం గమనిస్తున్నదన్నారు. అధికారంలో ఉన్న సమయంలో బీసీలకు అన్యాయం చేసిన పార్టీ నేడు బిసిల కోసం పోరాటం చేస్తాం అనడం అవకాశవాద రాజకీయాలకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సకల వసతులతో ఇంటిగ్రేటెడ్ గురుకులాల నిర్మాణాలు చేపట్టిందని ఇవి దేశానికే ఒక రోల్ మోడల్‌గా నిలుస్తాయని అన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న నూతి శ్రీకాంత్‌గౌడ్

# పచ్చని భవిష్యత్తు వైపు భారత్

### అదే 'సక్షం' ప్రధాన లక్ష్యం : గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**హైదరాబాద్ (నాంపల్లి), ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం సహజ వాయుదు మంత్రిత్వశాఖ చమురు గ్యాస్ ప్రభుత్వ రంగ సంస్థలు సంయుక్తంగా స్థానిక అధికారులు, విద్యాసంస్థలు, పరిశ్రమలు, కీలక వాటాదారుల సహకారంతో ప్రతీ యేటా నిర్వహిస్తున్న సక్షం (సంరక్షణ క్షమత మహోత్సవ పక్షోత్సవాలు భారతదేశాన్ని పచ్చని భవిష్యత్తువైపు నడిపించడమే ప్రధాన లక్ష్యంగా రూపొందించడం అభినందనీయమని గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. ఇది ఇంధన సంరక్షణను ప్రోత్సహించడం, ఇంధన వినియోగ పొదుపు పద్ధ తులపై అవగాహన పెంచడానికి నిర్వహించడం ఉప యుక్తమన్నారు. నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలో శుక్ర వారం నుండి 28వరకు సక్షం-2025 సంరక్షణ క్షమత మహోత్సవం-2025 పేర 15 రోజులపాటు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ముఖ్యఅతిథిగా వచ్చిన కేంద్ర చమురు సహజ వాయు సంస్థల రాష్ట్ర అధిపతులు అనిల్‌కుమార్, పియూష్ మిట్టల్, బెన్నీ థామస్, నితిన్ సేలుకర్, దేవకాంత్‌సిన్హా, యతేం ద్రపాల్ సింగ్, తెలుగు విశ్వవిద్యాలయ ఉపాధ్య క్షుడు ఆచార్య వి.నిత్యానందరావు, దాన కిషోర్ తదితరులతో కలిసి జ్యోతి వెలిగించి మహోత్సవాలను లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. ఇంధన ప్రాముఖ్యత, పొదుపు, పర్యావరణ పరిరక్షణ ఎంతో అవసరమని, ఇవి భారతదేశ జిడిపిపై ఎంతో ప్రభావాన్ని చూపుతాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సక్షం 2025 లోగోను ఆవిష్కరించి బెలూన్లను లాంఛనంగా విడుదల చేశారు. ఈ సంవత్సరం థీమ్ : గ్రీన్, క్లీన్ ఎనర్జీ ద్వారా క్లీన్ ఎన్వి రాన్‌మెంట్ (హరిత్ ఉర్జాసే స్వచ్ఛ్ పర్యావరణ్) పునరా త్పాదక ఇంధన వనరులు, పర్యావరణ స్థిరత్వం, ఇంధన సమర్ధవంతమైన పరివర్తనను నొక్కివక్కాణిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయా సంస్థల అధిపతులు మాట్లాడుతూ పెట్రోలియం పొదుపు, పరిరక్షణ అత్యవసర అవసరాన్ని విశదీకరించారు. ఇంధన వినియోగంలో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా మూడవ అతిపెద్దది, అత్యధిక పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతులపై ఆధారపడి ఉండడంతో ఇంధన పొదుపు, పరిరక్షణ చర్యలు, పునరుత్పాక ఇంధన స్వీకరణ, స్వచ్ఛమైన ఇంధన ఆవశ్యకతను సవివరపరిచారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు మెమెంటోలు, ప్రశంసాపత్రాలను గవర్నరు తదితర అతిథుల చేతులమీదుగా అందించి అభినందించారు.





'సక్షం' 2025 లోగోను ఆవిష్కరిస్తున్న గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ, నిత్యానందరావు, దానకిషోర్, సంస్థల అధిపతులు

# ప్రజల రవాణా సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలి

### రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలి

### ఆర్‌టిఎ (నాన్ ఆఫీసియల్) సభ్యుల సమావేశంలో మంత్రి పొన్నం

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజల రవాణా పరమైన సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని.. అలాగే రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలని కొత్తగా నియమితులైన ఆర్‌టీఏ(నాన్ ఆఫీసియల్) సభ్యులకు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. కొత్తగా నియమితులైన ఆర్‌టీఏ అధికారులకు మంత్రి అభినందనలు తెలిపి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా నియమైకమైన వారితో సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో రవాణా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, జెటిసిలు శివ లింగయ్య, చంద్రశేఖర్ గౌడ్‌తోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఇప్పటి వరకు 24 మందికి ఆర్‌టీఏ సభ్యులుగా అధికారిక నియామక పత్రాలు వచ్చాయని, మిగిలిన వారికి కూడా త్వరలోనే అధికారిక ఉత్తర్వులు వస్తాయని తెలిపారు. జిల్లాల్లో స్థానిక నాయకత్వం సలహా సూచనల మేరకు నేరుగా వారి వద్దకే నియామక పత్రాలు వచ్చాయని మంత్రి తెలిపారు. కొత్తగా నియామకైన వారు రవాణా శాఖ గౌరవాన్ని అభివృద్ధిని.. ప్రజల సౌకర్యార్థం రవాణా సేవల్లో వారికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రస్తుతం రవాణా శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలు ట్రాఫిక్ అవేర్‌నెస్ కార్యక్రమాలు తదితర అంశాలను రవాణా వాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ మంత్రికి వివరించారు. రాష్ట్రంలో మొదటిసారి యూనిసెఫ్ సహకారంతో నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో గవర్నర్ చేతుల మీదుగా చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ప్రారంభించామమని మంత్రి తెలిపారు. రోడ్డు సేఫ్టీ మీద జిల్లాల్లో రోడ్డు ప్రమాదాలు నివారించడానికి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

రాజకీయాల్లో ఏదైనా బాధ్యత వచ్చినప్పుడు ప్రజలు జ్ఞాపకం ఉంచుకునేలా పని చేయాలన్నారు. రవాణా శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో చిల్డ్రన్ రోడ్ సేఫ్టీ అవేర్నెస్ పార్కులు ఏర్పాటు చేయాలని సూచించారు. 63 రవాణా శాఖ కార్యాలయాల్లో 31 కార్యాలయాలకు భవనాలు కట్టాల్సి ఉందని.. 8 ప్రాంతాల్లో రవాణా శాఖ కార్యాలయాలకు స్థలాలు ఉన్నాయని .. ఇతర కార్యాలయాల్లో స్థలాల కోసం జిల్లా కలెక్టర్, స్థానిక శాసన సభ్యులతో సమన్వయం చేసుకుంటూ ల్యాండ్ కేటాయించేలా చొరవ తీసుకోవాలని సూచించారు. సభ్యులు రవాణా శాఖ గౌరవాన్ని పెంచేలా పని చేయాలన్నారు.

# పరీక్షల నిర్వహణలో సిసి కెమెరాల ఏర్పాటు

### సంస్కరణలకు కొత్త ప్రమాణం

### ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల తీరును పర్యవేక్షించిన విద్యాకమిషన్

### ఇంటర్ బోర్డు కార్యదర్శిని ప్రశంసించిన చైర్మన్ ఆకునూరి మురళీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణలో సీసీ కెమెరాల ఏర్పాటు అనేది పరీక్షల సంస్కరణలకు కొత్త ప్రమాణంగా నిలుస్తుందని తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ ప్రశంసించారు. ఇంటర్‌బోర్డు ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ కోసం నాంపల్లిలోని బోర్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్‌ను విద్యా కమిషన్ ఛైర్మన్, సభ్యులు శుక్రవారం పరిశీలించారు. అధునాతన సీసీటీవీ నిఘా వ్యవస్థతో పరీక్షలను పారదర్శకతతో నిర్వహించడంలో తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు కొత్త బెంచ్‌మార్క్‌ను నెలకొల్పిందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్, రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో అత్యాధునిక సీసీటీవీ నిఘా వ్యవస్థను అమలు చేయడం ద్వారా పరీక్షా ప్రక్రియలో పారదర్శకత, సమగ్రతతోపాటు భద్రతను నిర్ధారించడానికి వీలవుతుందన్నారు. కమాండ్ కంట్రోల్ వ్యవస్థ పనితీరును తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వర్ రావు, జ్యోత్స్న రెడ్డిలు ఇంటర్ బోర్డు కార్యాలయంలో పరిశీలించారు.

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కళాశాలల్లో ఏర్పాటు చేయబడిన 8,000 కంటే ఎక్కువ హైరిజల్యూషన్ కెమెరాలతో అనుసంధానించబడిన కమాండ్ కంట్రోల్ సిస్టమ్‌ను బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య విద్యా కమిషన్ చైర్మన్‌కి వివరించారు. ఈ వ్యవస్థ పరీక్షల నిర్వహణను పర్యవేక్షించడానికి, మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించడానికి అలాగే ఎటువంటి అక్రమాలు జరగకుండా నివారించడానికి వీలు కలుగుతుందన్నారు. పరీక్షల నిర్వహణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇంటర్ బోర్డు అమలు చేయడాన్ని ఆకునూరి మురళీ ప్రశంసించారు. ఇది విద్యా రంగంలో ఒక మైలురాయిగా, పరీక్ష సంస్కరణలకు కొత్త ప్రమాణంగా నిలుస్తుందన్నారు.

ములుగు జిల్లాలోని ఒక ప్రభుత్వ కళాశాల ప్రత్యక్ష నిఘా ఫుటేజ్‌ను సమీక్షిస్తూ, పరీక్షా ప్రక్రియను సజావుగా అమలు చేయడం, పర్యవేక్షణ బృందం యొక్క సామర్థ్యాన్ని ఆయన ప్రశంసించారు.

## ఆదాయ, ఉపాధి వనరుగా పర్యాటకం

**సెమీఅర్బన్, రూరల్ జోన్లలో ఆ రంగానికి ప్రోత్సాహకాలు**

**అటవీ, ఐటి, టిజిఐఐసి, మెడికల్, స్పోర్ట్స్ విభాగాలతో సమన్వయం చేసుకోవాలి**

**పర్యాటక శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 14:** రాష్ట్రానికి ఆదాయం సమకూర్చడమే కాకుండా ఎక్కడికక్కడ యువతకు ఉపాధి కల్పించే వనరుగా పర్యాటక శాఖ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పర్యాటకులను ఆకర్షించే వనరులు మనకు ఎన్నో ఉన్నా, గతంలో ప్రచారంపైన శ్రద్ధ చూపకపోవడం.. వినూత్న పద్ధతిలో ఆలోచించకపోవడంతో ఈ రంగంలో ఆశించిన ప్రగతి కనిపించలేదన్నారు. తెలంగాణ ఘన చరిత్రను వర్తమానానికి అనుసంధానిస్తూ.. భవిష్యత్తు బాటలు వేసేలా పర్యాటక శాఖను తీర్చి దిద్దాలని సీఎం సూచించారు. పర్యాటక శాఖపై ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టే వారికి ప్రోత్సాహకాలు కల్పించాలని సీఎం తెలిపారు. నాగార్జునసాగర్ బ్యాక్ వాటర్‌లో బోట్ హౌస్ అందుబాటులో ఉంచాలని, డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు తెలంగాణను వేదికగా మార్చాలని సీఎం సూచించారు. ఆలయాలు, పులుల అభయారణ్యాలకు పర్యాటకంలో ప్రత్యేక ప్రాధాన్యం ఉండని... ఆ దిశగా దృష్టిసారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. భువనగిరి కోట రోప్‌వే పనులపైనా సీఎం ఆరా తీశారు. పర్యాటక శాఖ పాలసీకి తుది రూపు ఇచ్చే సమయంలో అటవీ, ఐటీ, విద్యుత్, టీజీ ఐఐసీ, వైద్య, క్రీడల శాఖలతో సమన్వయం చేసుకోవాలని, ఒక శాఖ విధానాలు మరో శాఖ విధానాలకు ఆటంకంగా ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు తెలియజేశారు. అడ్వెంచర్ స్పోర్ట్స్‌కు పర్యాటక శాఖలో ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం అన్నారు.

# అగ్రికల్చర్ పంపుసెట్లకు మీటర్లు పెట్టం

**రాష్ట్రంలో 21,339 మెగావాట్ల విద్యుదుత్పత్తి**

**గ్రీన్ పవర్‌కు ప్రోత్సాహం**

**రాజస్థాన్ సోలార్ కోసం యత్నాలు**

**విద్యుత్‌పై డిప్యూటీ సీఎం భట్టి ప్రెజెంటేషన్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** తెలంగాణలో వ్యవసాయ పంపుసెట్లకు ఎట్టి పరిస్థితుల్లో మీటర్లు పెట్టబోమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ పరిస్థితులపై ప్రజా భవన్‌లో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఏడాది పాలనలో ఎలాంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా చేశామని తెలిపారు. రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకుని విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ శాఖ ఏర్పాట్లు చేస్తోందని అన్నారు. గత ఆరు సంవత్సరాల్లో పీక్ డిమాండ్ 2022-23లో 15370 మెగావాట్లు వచ్చిందని, దీనికే గత ప్రభుత్వం ఆహా, ఓహో అని గొప్పలు చెప్పుకుందని ఎద్దేవా చేశారు. 2023-24 మార్చి 8న 15623 మెగావాట్ల డిమాండ్ వచ్చింది. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేనంత డిమాండ్ 2025 ఫిబ్రవరి 10న 15998 మెగావాట్లు వచ్చిందని తెలిపారు. ఇంత డిమాండ్ వచ్చినా ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేశామని వెల్లడించారు. విద్యుత్ అధికారులు ఎక్కడా హడావుడి చేయకుండా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించారని చెప్పారు. రాష్ట్రంలో 21,339 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని చెప్పారు. సరాసరి ప్రతి ఏటా 8 శాతం విద్యుత్ డిమాండ్ పెరుగుతూ వస్తోందని వివరించారు. 2030 వరకు విద్యుత్ డిమాండ్ 24215 మెగావాట్ల డిమాండ్ వచ్చినా ఇబ్బంది లేదని తేల్చిచెప్పారు. 2035 నాటికి 31809 మెగావాట్ల విద్యుత్ పీక్ డిమాండ్ వచ్చినా అందుకు తగినటువంటి ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో పది సంవత్సరాల్లో నూతన విద్యుత్ పాలసీ లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ఇప్పుడు ఆ ఇబ్బందులు అధిగమించామని పేర్కొన్నారు. గ్రీన్ పవర్‌ను ఎంకరేజ్ చేస్తున్నామని తెలిపారు. సింగరేణి నుంచి థర్మల్ పవర్ ను పెంచుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా నైని కోల్ బ్లాక్ దగ్గర ఒక థర్మల్ ప్లాంట్ పెట్టాలని ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలియచేశారు. నైని బ్లాక్ కు సంబంధించిన అన్ని అనుమతులు తీసుకున్నామని, ఈ ప్లాంట్‌తో కోల్ ట్రాన్స్ మినిట్ తక్కువ ధరకు ట్రాన్స్ మినిట్ చేయొచ్చని చెప్పారు. హిమాచల్‌ప్రదేశ్‌లో హైడల్ పవర్ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి చర్చలు జరిపామని, ఈ అంశాన్ని క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. 2022 నుంచి రెండేళ్లు యాదాద్రి థర్మల్



విద్యుత్ ప్లాంట్ పనులు ఆగిపోయాయన్నారు. తాము అధికారంలోకి వచ్చే నాటికి పర్యావరణ అనుమతులు లేక పనుల నిలిచిపోయినట్లు తెలిపారు. రాజస్థాన్ ప్రభుత్వంతో మాట్లాడి సోలార్ పవర్ కోసం ప్రయత్నాలు చేస్తున్నాము. ఆ ప్రభుత్వంతో 1600 మెగావాట్ల థర్మల్, 1500 మెగావాట్ల సోలార్ ప్లాంట్ మొత్తం 3100 మెగావాట్లకు ప్రయత్నాలు చేస్తున్నామని పేర్కొన్నారు. క్యాబినెట్ లో చర్చించి నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. జైపూర్ లోఉన్న సింగరేణి పవర్ ప్లాంట్ ను విస్తరిస్తామని, రామగుండం థర్మల్ ప్లాంట్ స్థానంలో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. కాగా 2025 జనవరి 11న నూతన విద్యుత్ పాలసీని రూపొందించాము. 2030 నాటికి విండ్ పవర్ 2400 మెగావాట్లు, థర్మల్ 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తామని వివరించారు.

రాష్ట్రంలో వ్యవసాయ పంపుసెట్ల కోసం సబ్సిడీ రూ.13,269 కోట్లు విద్యుత్ శాఖకు ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు విద్యుత్ సంపూర్ణంగా అందించగలిగామని, ట్రాన్స్ కో, డిస్కామ్స్ బాగా పని చేశాయని తెలిపారు.

**రైతు, నేత సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం**

రైతులు, చేనేత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. హైదరాబాద్ సచివాలయంలో ప్రీ బడ్జెట్‌లో భాగంగా శుక్రవారం జరిగిన వ్యవసాయ, చేనేత శాఖలకు సంబంధించిన ప్రతిపాదనలపై చర్చించారు. ఆ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రైతు వెన్నుముక. సాగు ఆధారిత రాష్ట్రం తదితర అంశాలన్నింటినీ దృష్టిలో పెట్టుకుని వ్యవసాయ రంగానికి గత రాష్ట్ర బడ్జెట్లో పెద్ద మొత్తంలో కేటాయింపులు చేశామని వివరించారు. ఆ విధానాన్ని 2025-26 అంచనా బడ్జెట్‌లో కూడా కొనసాగిస్తామని స్పష్టం చేశ్నారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా రైతులకు పెట్టుబడి సాయంగా అందిస్తున్న రైతు భరోసా పథకాన్ని కొనసాగిస్తామని, అందుకు అనుగుణంగా ఆ మేరకు బడ్జెట్లో ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు.

## నెక్స్ట్ జనరేషన్ కస్టమర్లకు ఎల్ఐసిచే మార్కెటింగ్ టెక్ ప్లాట్‌ఫాం ప్రారంభం

**హైదరాబాద్,ఫిబ్రవరి 14,ప్రభావార్త:** ఎల్ఐసి పవర్ జనరేషన్ తరం వినియోగదారుల కోసం డిఐవిఇ అనే మార్కెటింగ్ టెక్ ఫ్లాట్‌ఫామ్‌ను ప్రారంభించింది. ఎల్ఐసి సిఇఒ ఎండి సిద్ధార్థ మహంతి మాట్లాడుతూ మార్కెటింగ్ టెక్నాలజీ (మార్టెక్) ప్లాట్‌ఫాం, ప్రాజెక్ట్ డైవ్ లైక్ ప్రతిష్టాత్మక, డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ ఇనిషియేటివ్‌లో మొదటి ప్రధాన మైలురాయిని సూచించారు. డిఐవిఇ భీమా పరిశ్రమలో గ్లోబల్ డిజిటల్ ఛాంపియన్ అవ్వడం, ప్రపంచ స్థాయి సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుతుందని తెలిపారు. డిజిటల్ మార్టెక్ ప్లాట్‌ఫాం ప్రారంభించడంతో, ఎల్ఐసి తన ధైర్యమైన కొత్త ప్రయాణంలో మొదటి పెద్ద ముందడుగా మారనున్నది.

డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్, భీమా రంగంలో కస్టమర్ నిశ్చితార్థాన్ని పునర్నిర్వచించనున్నది. డిఐవిఇ వినియోగ దారుల నిశ్చింత కోసం గేమ్ ఛేంజర్ మార్టెక్ ప్లాట్‌ఫాం తెలివైన, బహుళఛానల్ ఎంగేజ్‌మెంట్ సామర్థ్యాన్ని పరిచయం చేస్తుంది, ఇది ప్రారంభమవుతుంది కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరిచే హైపర్‌పర్సనలైజ్డ్, ఎల్లప్పుడూ ఆన్ ప్రచారాలను అమలు చేయడానికి వ్యాపార వృద్ధిని నడపడానికి, ప్రాజెక్ట్ డైవ్ ఇప్పుడు ప్రత్యక్షంగా మొదటి ప్రయత్నం అని ఆయన అన్నారు.

# మా బహిష్కరణ నీవల్ల కాదు

**నీ నిష్క్రమణకు సమయం దగ్గర పడుతోంది : హారీశ్‌రావు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఫిబ్రవరి 14:** మా బహిష్కరణ నీ వల్ల కాదు.. నీ నిష్క్రమణకు సమయం దగ్గర పడుతుంది.కుల సర్వే ఉత్త ఎన్నికల గిమ్మిక్కే. ఫెయిల్యూర్ మ్యాజిక్కే అంటూ సిఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హారీశ్‌రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పనిచేతగాక.. పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నడని ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ సమాజంలో కేసీఆర్‌కు జీవించే హక్కు లేదని రేవంత్ అన్నారు. సమాజంలో జీవించే హక్కు ఎవరికి లేదో ప్రజలను అడుగుదామా? నీ నియోజకవర్గం కొడంగల్.. లేక నీ సోంతూరు కొండారెడ్డిపల్లిలో అడుగుదామా ? రేవంత్ రెడ్డి నీకు వచ్చే ధైర్యం ఉందా? అంటూ సవాల్ విసిరారు. తెలంగాణ సమాజం మొత్తం రేవంత్ రెడ్డికి ఛీ కొడుతోంది. దుమ్మెత్తిపోస్తుంది. ఎలుక తోలు తెచ్చి ఎన్నాళ్ళు ఉతికినా నలుపు నలుపే కానీ తెలుపు కాదు అనే సామెతను అక్షరాల చాటుకుని రేవంత్ రెడ్డి.. తన దిగజారుడుతానాన్ని మరోమారు ప్రదర్శించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ మీద నీకున్న కోపాన్ని కేసీఆర్ మీద చూపిస్తే ఎట్లా రేవంత్. ముఖ్యమంత్రిగా ఎవ్వరూ గుర్తించడం లేదని ఉనికి చాటుకోవడానికి కేసీఆర్ పై ప్రేలాపనలా?అని ప్రశ్నించారు. కేసీఆర్‌ను తిడితే ఒక్క రోజు హెడ్ లైన్స్ లో ఉంటావేమో కానీ.. తెలంగాణ చరిత్ర గతిని మార్చిన కేసీఆర్ స్థానమే ప్రజల హ్రదయాల్లో పదిలం అని తెలుసుకో అని అన్నారు. రేవంత్‌రెడ్డి ఇదే భాషను కొనసాగించాలనుకుంటే ఆయన జనజీవన స్రవంతిలో ఉండటానికి అర్హుడు కాదు. తెలంగాణని ఆవిష్కరించిన కెసిఆర్‌ను బహిష్కరిస్తావా? సూర్యుడి మీద ఉమ్మేస్తే ఏమవుతుందో తెలుసు కదా?అని అన్నారు. నాడైనా నేడైనా తెలంగాణ ద్రోహుల భాషే రేవంత్ భాష. అందుకే తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌ను పెద్ద చిన్న అనే గౌరవం లేకుండా దుర్భాషలాడుతున్నారు.

సీఎం లేకితనాన్ని, చిల్లర మనస్తత్వాన్ని తెలంగాణ సమాజం ఇప్పటికే అర్థం చేసుకుంది. ప్రజాస్వామ్య పంథా లోనే ప్రజలు రేవంత్‌కు దిమ్మదిరిగే సమాధానం ఇస్తరు.కులగణన పేరు మీద కుటిల రాజకీయం చేస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. నీ సర్వే సరైంది కాదని, నీ పార్టీ నాయకులే తూర్పార పడుతున్నారు. నువ్వు కులగణన చేయలేదు.. గాడిద గుడ్డు చేయలేదని నీ పార్టీ ఎమ్మెల్సీనే అంటున్నడు. నువ్వు నిజంగా సత్తా ఉన్న నాయకుడు అయితే ముందు మీ పార్టీలో ఉన్న నాయకులు అందర్నీ ఒప్పించు. కుల సర్వేలో ఖచ్చితమైన గణాంకాలు వచ్చాయని చెప్పించు.

ఒకవైపు నీ సర్వే కరెక్ట్ అంటావు మరోవైపు మరోసారి సర్వే అంటావు అన్నారు. ప్రశాంత తెలంగాణలో ఫ్యాక్షన్ వాతావరణాన్ని సృష్టించే నీ ప్రయత్నాలు ఎప్పటికీ సఫలం కావు. నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుంది. నీ నోరే నీ రాజకీయ జీవితానికి ఉరిగా మారబోతుందని హారీశ్‌రావు వ్యాఖ్యానించారు.



## 50 కోట్లు దాటిన కుంభమేళా భక్తులు

**శుక్రవారం ఒక్కరోజే 92 లక్షల మంది రాక**

**మహాకుంభ్‌నగర్, ఫిబ్రవరి 14:** ప్రయాగరాజ్‌లో కొనసాగుతున్న మహా కుంభ్‌మేళాకు అనూహ్యరీతిలో భక్తకోటి వస్తోంది. శుక్రవారం సాయంత్రానికి 50 కోట్లమందికిపైగా భక్తులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించినట్లు యూపి ప్రభుత్వం వెల్లడించింది. మానవ చరిత్రలో ఏమతపరమైన సాంస్కృతిక లేదా సామాజిక కార్యక్రమంలో ఈస్థాయిలోజనం పాల్గొనలేదని తెలిపింది. శుక్రవారం ఒక్కరోజే సాయంత్రం ఆరుగంటలవరకూ 92 లక్షలమంది భక్తులుపుణ్యస్నానాలు ఆచరించారని దీనితో ఇప్పటివరకూ వచ్చినవారి సంఖ్య 50 కోట్లు దాటిందనియుపి ప్రభుత్వం ప్రకటించింది. భారత్,చైనామినహా అన్నిదేశాలజనాభాను ఈసంఖ్య దాటేసినట్లు విశ్లేషించింది. అమెరికా, రష్యా, ఇండోనేసియా, బ్రెజిల్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ జనాభాలకంటే ఎక్కువని వివరించింది. మౌని అమావాస్యరోజే సుమారు 8 కోట్లమందిప్రయాగరాజ్‌కు వచ్చినట్లుయూపి ప్రభుత్వం వెల్లడించింది. అదేరోజు తెల్లవారుజామున జరిగిన తొక్కిసలాటలో 30 మందిప్రాణాలు కోల్పోగా మరో 60 మంది గాయపడ్డారు. మరో 12 రోజులపాటు ఈ మహాకుంభమేళా కొనసాగనున్నది. మరింతగా భక్తులు రావచ్చని భద్రతా ఏర్పాట్లను యుపి ప్రభుత్వం పెంచింది.

## అంగన్‌వాడీల్లో పౌష్టికాహారానికి అదనపు నిధులు

**మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రతిపాదనలు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** తెలంగాణలో అంగన్వాడీ సెంటర్లకు ప్రధానంగా పౌష్టికాహారారానికి సంబంధించి అదనపు నిధులు మంజూరు విషయంలో కేంద్రంపై రాష్ట్రం ఆశలు పెట్టుకుంది. తద్వారా రాష్ట్రంలోని పిల్లలకు పౌష్టికాహారం వంటి వాటిని అంద చేయాలని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ భావిస్తోంది. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల కోసం అల్పాహార పథకాన్ని అమలు చేసేందుకు అవసరమైన బడ్జెట్ ప్రతిపాదనలను ఇప్పటికే కేంద్రానికి సమర్పించిన అధికారులు అందుకు అదనపు నిధలపై ఎదురు చూస్తున్నారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలతో పాటు, అంగన్ వాడీ చిన్నారులకు అల్పహార పథక అవసరం, అలాగే తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో ప్రస్తుతం ఉన్న మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేయడం వంటి అంశాలపై ఇటీవలే కేంద్రానికి ప్రతిపాదనలు అందచేశారు.

కాగా ప్రస్తుతం రాష్ట్రంలో 35,700 అంగన్వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయి. వీటిలో 3 నుంచి 6 సంవత్సరాల వయస్సు గల 8.6 లక్షల మంది పిల్లలకు సప్లిమెంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రాం ద్వారా పూర్తి వేడి భోజనంతో పాటు గుడ్డు, స్నాక్స్ చిన్నారులకు అందజేస్తున్నారు. అయితే వివిధ కారణాల వల్ల కరోనా తర్వాత పలువురు చిన్నారులు పోషకార లోపంతో భాదపడుతున్నారని, ఆ కారణంగానే అంగన్వాడీ చిన్నారుల పోషణను మెరుగు పరిచేందుకు అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ప్రతిపాదిత అల్పాహార పథకం అమలు చేస్తే చిన్నారులు ప్రతిరోజూ అదనపు పోషకాహారం అందుకుంటారని, దీంతో పాటు చిన్నారులు ప్రీస్కూళ్లకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా ప్రోత్సహించినట్లు అవుతుందని అధికారులు చెబుతున్నారు. ఈ పథకం వల్ల 8.6 లక్షల మంది అంగన్ వాడీ చిన్నారులు ప్రయోజనం పొందుతారని అంచనా. ఒక్కో చిన్నారికి రోజుకు అల్పాహారం కోసం రూ.8 ఖర్చు అయ్యే అవకాశాలున్నాయని తెలిపారు. అంటే ఈ పథకం అమలు చేయాలంటే ఏడాదికి రూ.206 కోట్లు ఖర్చు అవుతాయని లెక్కకట్టారు.

# నిర్దేశిత సమయంలో నిర్మాణాలు పూర్తి చేయాలి

**స్థల సేకరణ.. అనుమతులపై సీనియర్ అధికారులు దృష్టి సారించాలి**

**కలెక్టర్లు క్షేత్రస్థాయి పరిశీలనలు చేపట్టాలి**

**యంగ్ ఇండియా ఇంటెగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లపై సిఎం సమీక్ష**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఫిబ్రవరి 14:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఐసీసీసీలో విద్యా శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాలపై ముఖ్యమంత్రి అధికారులను ప్రశ్నించారు. కొడంగల్, మధిర, హుజూర్‌నగర్ ల్లోని స్కూళ్ల నిర్మాణానికి టెండర్లు పూర్తయ్యాయని, మార్చి 20వ తేదీన పనులు ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు. మిగతా నియోజకవర్గాల్లో భూ సేకరణ, అనుమతుల ప్రక్రియను ఉమ్మడి జిల్లాలకు కేటాయించిన సీనియర్ అధికారులు చూడాలని సీఎం ఆదేశించారు. నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాలకు రాకపోకలు అనువుగా ఉండే ప్రదేశాన్ని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి ఎంచుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్లు క్షేత్ర స్థాయి పర్యటన చేసి స్థలాల ఎంపికలో జాగ్రత్త వహించాలని సీఎం అన్నారు. భూ సేకరణ, స్థలాల ఎంపిక ప్రతి రెండు రోజులకోకసారి సమీక్షించాలని, పది రోజుల్లోపే దీనిపై నివేదిక ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని సీఎం ఆదేశించారు. ఇప్పటికే స్థల సేకరణ పూర్తయిన నియోజకవర్గాల్లో యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

**నిర్మాణాలు వర్సిటీ స్థాయిలో ఉండాలి**

వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో బోధన, బోధనేతర అవసరాల కోసం చేపట్టే నిర్మాణాలు యూనివర్సిటీల స్థాయిలోనే ఉండాలని... ఈ విషయంలో ఏమాత్రం రాజీపడొద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని గదులు, ల్యాబ్‌లు, ప్లేగ్రౌండ్, ఇతర నిర్మాణాలు చేపట్టాలని సీఎం అన్నారు. యూనివర్సిటీ నిర్మాణాలకు సంబంధించి నిధుల వ్యయానికి ప్రభుత్వం వెనుకాడదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. యూనివర్సిటీ ప్రాంగణంలోని చారిత్రక, పురాతన కట్టడాలను పరిరక్షించాలని, వాటికి అవసరమైన మరమ్మతుల విషయంలో పురావస్తు శాఖ అధికారులతో చర్చించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. నిర్మాణ ఆకృతులకు సంబంధించి పలు మార్పులను ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమీక్షలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్‌రాజ్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్య ధనంజయ్ పాల్గొన్నారు.

## ప్రేమికుల దినోత్సవం నాడు.. యువతిపై యాసిడ్ దాడి

**అన్నమయ్య జిల్లాలో దారుణఘటన**

**పోలీసుల అదుపులో నిందితుడు**

**ఘటనపై ఎపి ముఖ్యమంత్రి ఆరా**

**మదనపల్లె/గుర్రంకొండ, ఫిబ్రవరి 14 ప్రభాత వార్త :** ప్రేమికుల దినోత్సవం రోజు అన్నమ య్యజిల్లా గుర్రంకొండలో అమానుషం ఘటన చోటు చేసుకొంది. మదనపల్లెకు చెందిన యువ కుడు గణేష్ గుర్రంకొండకు చెందిన యువతిపై యాసిడ్ దాడికి పాల్పడి కత్తితో దాడిచేసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖా మంత్రి నారాలోకేష్‌లు స్పందించి నిందితునిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. యాసిడ్ దాడిలో గాయపడ్డ యువతి (23) మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రిలో చికిత్సలు పొందుతుంటే శుక్రవారం రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి, జిల్లా ఎస్‌పి విద్యాసాగర్‌నాయుడు, ఎమ్మెల్యే షాజహాన్ బాషాలు పరామర్శించారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసుల కథనం మేరకు గుర్రంకొండ మండలం నడింఖండ్రిగ పంచా యితీ ప్యారంపల్లెకు చెందిన జనార్థన్, రెడ్డమ్మ దంపతుల కుమార్తె (23) డిగ్రీ పూర్తి చేసి మద నపల్లెలో ఓ ప్రైవేటు బ్యూటీపార్లర్‌లో పని చేస్తోంది. ఆమెకు పీలేరుకు చెందిన యువకుడి తో ఈనెల 7న వివాహ నిశ్చితార్థం చేశారు. ఏప్రిల్ 29న వివాహం చేయాలని కుటుంబ సభ్యులు నిర్ణయించారు. అయితే మదనపల్లె పట్టణం అమ్మచెరువుమిట్టకు చెందిన టిడిపి నాయకులు ఎస్.మురళీ కుమారుడు గణేష్ తనను ప్రేమించాలంటూ ఆమె వెంట ఏడా దన్నరగా తిరుగుతున్నట్లు వెల్లడించారు. దీనికి ఆమె అంగీకరించలేదు. ఈ క్రమంలో ఆమెకు వివాహం నిశ్చయం అయ్యిందని తెలుసుకొన్న గణేష్ శుక్రవారం ఉదయం ఆమె స్వగృహానికి వెళ్ళి ఇంటిలో ఒంటరిగా ఉన్న యువతిపై యాసిడ్ పోసి, కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. యువతి గట్టిగా కేకలు వేయడంతో స్థానికులు అక్కడికి చేరుకొన్నారు. అక్కడ నుంచి గణేష్ పారిపోయారు. వెంటనే ఆమె కుటుంబసభ్యులు యాసిడ్‌దాడిలో గాయపడ్డ యువతిని మదనపల్లెజిల్లా ఆసుపత్రికి తరలించారు. మొఖం ఎక్కువగా కాలిపోవడంతో మెరుగైనవైద్యం కోసం బెంగుళూరుకు తరలించారు. విషయం తెలుసుకొన్న జిల్లా ఎస్‌పి, అడిషనల్ ఎస్‌పి వెంకటాద్రి, మదనపల్లె డిఎస్‌పి కొండయ్య, సిఐలు, ఎస్ఐలు ఆసుపత్రి వద్దకు చేరుకొన్నారు.



యాసిడ్ దాడికి పాల్పడిన గణేష్ (ఫైల్)


**వాంగ్మూలాన్ని రికార్డు చేసిన న్యాయమూర్తి :**

యాసిడ్ దాడిలో గాయపడి మదనపల్లె ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్న యువతి వాంగ్మూల్లాన్ని మదనపల్లె కోర్టు న్యాయమూర్తి రికార్డు చేశారు.

**యాసిడ్ ఘటనపై ఎపి ముఖ్యమంత్రి ఆరా :**

యాసిడ్ దాడి జరిగిన విషయం తెలుసుకొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరా తీసి యువతికి మెరుగైన వైద్యం అందించాలని అందుకు అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. రాష్ట్ర హోంమంత్రి అనిత ఆమె కుటుంబసభ్యులతో ఫోన్‌లో మాట్లాడి ప్రభుత్వం అండగా ఉంటుందని, నిందితున్ని కఠినంగా శిక్షిస్తామని సూచించారు. మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు ఆసుపత్రి వద్ద కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ యాసిడ్‌దాడికి పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని, దాడికి గురైన మహిళకు ప్రభుత్వం అరవున అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. యాసిడ్ దాడులను సహించేది లేదని కేవలం 15నిమిషాల్లో నిందితుడిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు.

# యువత రాజకీయాల్లోకి వస్తేనే దేశాభివృద్ధికి బాటలు



**ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి**

**యువజన కాంగ్రెస్ నాయకులు ప్రజాసమస్యలపై అవగాహన పెంచుకోవాలి**

**రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రమాణస్వీకారోత్సవంలో సిఎం రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:** యువత రాజకీయాల్లోకి వస్తేనే త్వరితగతిన దేశాభివృద్ధికి బాటలు పడుతాయని రాహుల్‌గాంధీ స్పూర్తితో ప్రతి ఒక్క యువత శాస్త్రీయదృక్పథంతో కులమత రహిత సమాజ నిర్మాణం కోసం పాటుపడేందుకు ముందుకు రావాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవం అంబరాన్ని అంటాయి.రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పలు కార్పొరేషన్‌ల చైర్మన్ లు నియోజకవర్గ ఇన్చార్జిలు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జిలు హాజరైనారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఉన్న అగ్ర రాజకీయ నేతలంతా యూత్ కాంగ్రెస్ నుంచే వచ్చారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ సైతం యూత్ కాంగ్రెస్ నుంచి వచ్చిన వారేనని రేవంత్ రెడ్డి చెప్పారు.హనుమంతరావు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు చంద్రబాబు, కేసీఆర్ యూత్ కాంగ్రెస్‌లో పని చేశారని ముఖ్యమంత్రి రేవంత్ గుర్తు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా అక్కడ్నుంచే వచ్చారని పేర్కొన్నారు. రాజకీయాలకు యూత్ కాంగ్రెస్ అనేది మొదటిమెట్టని ఆయన చెప్పుకొచ్చారు. పదవులు వచ్చినా, రాకపోయినా కాంగ్రెస్ శ్రేణులు మాత్రం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూనే ఉండాలని సూచించారు."తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. పేదల ఆత్మగౌరవం కోసం ఇళ్లు కట్టిస్తున్నాం. డబుల్ బెడ్‌రూమ్ పేరుతో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను మోసం చేశారు. ఆయన మోసం చేశారు కాబట్టే ప్రజలు మనకు అధికారం ఇచ్చారు. స్థానిక సంస్థల్లో యూత్ కాంగ్రెస్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. పార్టీ కోసం పనిచేసే వారికే పదవులు ఇస్తాం. ఫ్లెక్సీలు కట్టి దండాలు పెట్టేవారికి పదవులు రావు. ఢిల్లీ నుంచి కాదు గల్లీ నుంచి వచ్చిన వారికే పదవులు ఇస్తాం. దేశంలోనే ఎవరూ చేయనంత రుణమాఫీ తెలంగాణ రైతాంగానికి చేశాం.భూమి లేని వారికీ రూ.12 వేలు ఇస్తున్నాం. 55 వేల ఉద్యోగాలు భర్తీ చేసి చూపించాం. ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. ప్రభుత్వ సంక్షేమ పథకాలను యూత్ కాంగ్రెస్ నేతలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఎన్నికల్లో డబ్బుతో ఎవరూ గెలవలేరు. మేము ప్రజాభిమానంతో గెలిచాం. డబ్బులే గెలిపిస్తాయంటే కేసీఆర్‌కు 100 సీట్లు వచ్చి ఉండేవి. కొడితే గట్టిగా కొడతామని కేసీఆర్ అంటున్నారు. కేసీఆర్‌ను కొట్టాలంటే కేటీఆర్, కవిత, హరీశ్‌నే కొట్టాలి. కేసీఆర్‌ను కేటీఆర్ ఓడించారు, కేజ్రీవాల్‌ను కవిత ఓడించింది. కల్వకుంట్ల కుటుంబం అవినీతి చూసే ప్రజలు బుద్ధి చెప్పారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళండని కోరారు. కులగణపై ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలు తిప్పి కొట్టాలని కోరారు.యువజన కాంగ్రెస్ నాయకులు ప్రజాసమస్యలపై అవగాహన పెంచుకోవాలని దిశనిర్ధేశించారు. యువత గ్రామాలకు తరలండని ఆయన పిలుపు నిచ్చారు. గ్రామీణుల సమస్యలు అధ్యయనం చేసి వారి అభివృద్ధికి యువత ప్రభుత్వంకు సలహాలు సూచనలు ఇవ్వడమే కాకుండా కాంగ్రెస్ లౌకిక భావాజాలం ప్రజల్లో వ్యాప్తి చెందేలా చేయాలని సూచించారు. మొదట జక్కిడి శివ చరణ్ రెడ్డి అమరవీరుల స్థూపానికి నివాళులర్పించినారు . అనంతరం అమరవీరుల స్థూపం నుండి గాంధీ భవన్ వరకు ఆటాపాటలతో తెలంగాణలోని వివిధ సంస్కృతిక సంప్రదాయాలతో కవి కళాకారులతో యువజన కాంగ్రెస్ నాయకులు,శ్రేణులు. భారీ ర్యాలీ నిర్వహించినారు.జక్కిడి శివ చరణ్ రెడ్డి అనే నేను అని ఆయన ప్రమాణస్వీకారం మొదలు పెట్టగానే యువజన కాంగ్రెస్ శ్రేణులు జయ జయ ధ్వానాలతో హోరెత్తించారు శివచరణ్‌రెడ్డి ప్రమాణస్వీకారం అనంతరం ఇందిరా భవన్ లో యువ జన కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయాన్ని ప్రారంభిం చారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా పదవి బాధ్యతలు స్వీకరించిన జక్కిడి శివచరణ్‌రెడ్డి. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వేల సంఖ్యలలో యువ జన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు హాజరయ్యారు.

# ఆడియన్స్‌కి 'తండేల్' థాంక్స్

## అక్కినేని నాగచైతన్య

యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి మ్యూజికల్ బ్లాక్ బస్టర్ 'తండేల్'. చందూ మొండేటి దర్శకత్వంలో మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతాఆర్ట్స్ బ్యానర్‌పై ఫ్యాషనేట్ ప్రొడ్యూసర్ బన్నీవాసు ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. భారీ అంచనాలతో ఫిబ్రవరి 7న ప్రపంచ వ్యాప్తంగా విడుదలై ఈ చిత్రం అన్ని చోట్ల దుల్లగొట్టే రెస్పాన్స్‌తో బ్లాక్ బస్టర్ సక్సెస్‌ని సొంతం చేసుకుంది. ప్రేక్షకులు, అభిమానులు, విమర్శకులు సినిమాపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించిన 'తండేల్' హౌస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా 'తండేల్' టీం బ్లాక్ బస్టర్



లవ్ సునామీ థాంక్ యూ మీట్ నిర్వహించారు. శ్రీకాకుళంలోని కోడిరామ్మూర్తి స్టేడియంలో జరిగిన ఈ వేడుకకు భారీ సంఖ్యలో అభిమానులు హాజరయ్యారు. ఈ వేడుకలో నాగాచైతన్య, సాయిపల్లవి స్టేజ్ పై డ్యాన్స్ చేయడం ప్రేక్షకులని విశేషంగా అలరించింది. థాంక్ యూ మీట్ లో హీరో అక్కినేని నాగ చైతన్య మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. 'తండేల్' సినిమా ప్రయాణం శ్రీకాకుళంతోనే మొదలైయింది. ఇక్కడికి రావడం చాలా ఆనందంగా వుంది. చందు, కార్తిక్ ఐడియా చెప్పినప్పుడు మొదట ఇక్కడికే వచ్చాను. మీతో మాట్లాడిన తర్వాత తండేల్ రాజు క్యారెక్టర్‌కి ఒక డిజైన్ దొరికింది. ఈ రోజు ఆ క్యారెక్టర్‌కి అందరూ కాంప్లిమెంట్స్ ఇస్తున్నారంటే అది మీ వల్లే. మీ అందరికీ థాంక్. శ్రీకాకుళం ఓ అద్భుతం. నాకు శ్రీకాకుళం యాస చాలా ఇష్టం. దద్దా చెప్పాను కదా ఈపాలి యేట దుల్లగొట్టేద్దామని. మన తండేల్ సినిమా ఇక రాజులమ్మ జాతరే. సాయి పల్లవికి థాంక్ యూ. వాసు, అరవింద్ లేకపోతే ఈ జర్నీ వుండేది కాదు. ఈ ఈవెంట్‌ని జాగ్రత్తగా ఆర్గనైజ్ చేసిన పోలీసువారికి, సహకరించిన అందరికీ థాంక్ యూ సో మచ్. థాంక్ యూ శ్రీకాకుళం. లవ్ యూ ఆల్ అన్నారు. హీరోయిన్‌సాయిపల్లవి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మీ అందరినీ చూస్తుంటే చాలా ఆనందంగా వుంది. ఈకథ ఇక్కడే మొదలైయింది. సక్సెస్ మీట్ మీ అందరినీ కలవడం ఆనందంగా వుంది. మీ లైఫ్‌ని స్క్రీన్‌పై తీసుకురావడానికి పర్మిషన్ ఇచ్చిన మీ అందరికి థాంక్ యూ. ఇది చాలా స్ఫూర్తివంతమైన కథ. ఈ సినిమా చేయడం నాకు ఓ భాగ్యం. ఇలాంటి కథ నేనుచేస్తానని నమ్మినందుకు దర్శక నిర్మాతలు థాంక్‌యూ. ఈ సినిమా మీ అందరికీ నచ్చడం నాకు చాలా సంతోషాన్ని ఇచ్చింది. చైతు చాలా హార్డ్ వర్క్ చేశారు. ఈ సినిమాపై ఆయన చాలా నమ్మకం పెట్టారు. మా టీం అందరూ చాలా నమ్మకం పెట్టుకున్నాం. నిర్మాత బన్నీ వాసు మాట్లాడుతూ, థాంక్ యూ శ్రీకాకుళం. ఈ జనం చూసి షాక్ అవుతున్నాను. ఈ కథ ఒక్కడే పుట్టింది. డి మత్స్యలేశ్యం ప్రజలందరికీ థాంక్ యూ. డైరెక్టర్ చందూ మొండేటి మాట్లాడుతూ, సిక్కోలు జనాలు దుల్లగొడతారని విన్నాను.ఇప్పుడు చూస్తున్నాను. కథ ఇక్కడే ఆజ్యం పోసుకుంది. ఉత్తరాంధ్ర మీద సినిమా తీస్తే అన్ని దిక్కులు దద్దరిల్లిపోతాయని ఇప్పుడు నాకు అర్థమైంది.

# 'అరి వీర భయంకర' ప్రారంభం

యూనివర్సల్ క్రియేటివ్ స్టూడియోస్, శ్రీకర్ మూవీ మేకర్స్ బ్యానర్స్ పై శేషు బాబు. సీహెచ్, కాసుల రామకృష్ణ నిర్మిస్తున్న సినిమా "అరి వీర భయంకర". ఈ చిత్రానికి కిషన్ ప్రసాద్ దర్శకత్వం వహిస్తున్నారు. అక్సా ఖాన్, వైదిక, ఐశ్వర్య, కనిక మోంగ్యా, అర్చనా రాయ్, డెబొర, అమిత శ్రీ, శృతి రాజ్, సోమదత్త, నాగ మహేశ్ తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో "అరి వీర భయంకర" సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభ మైంది. ఈ కార్యక్రమంలో నిర్మాత శేషు బాబు. సీహెచ్. మాట్లాడుతూ, పూజా కార్యక్రమాలతో మా అరి వీర భయంకర సినిమా ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. మా యూనివర్సల్ క్రియేట్ స్టూడియోస్, రామకృష్ణ శ్రీకర్ మూవీ మేకర్స్‌తో కలిసి సినిమాను నిర్మిస్తున్నాం. దర్శకత్వ శాఖలో అపార అనుభవం ఉన్న కిషన్ దర్శకత్వంలో మూవీ నిర్మించడం సంతోషంగా ఉంది. రెండేళ్లుగా ఈ ప్రాజెక్ట్ మీద వర్క్ చేస్తున్నాం. మీ అందరి సపోర్ట్‌తో త్వరలోనే చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం అన్నారు. నటుడు నాగ మహేశ్ మాట్లాడుతూ, అరి వీర భయంకర సినిమాలో ఓ మంచి పాత్రలో నటిస్తున్నాను. ఈ చిత్రంలో నటించే అవకాశం ఇచ్చిన దర్శకులు కిషన్‌కి థ్యాంక్స్. డెడికేషన్ ఉన్న మంచి టీమ్ ఈ మూవీకి పనిచేస్తున్నారు. ప్రేక్షకులకు నచ్చే అన్ని ఎలిమెంట్స్ ఈ మూవీలో ఉన్నాయి. ఒక మంచి చిత్రంతో త్వరలోనే మీ ముందుకు వస్తాం అన్నారు. హీరోయిన్ డెబొర మాట్లాడుతూ, నేను మోడలింగ్ చేస్తుంటాను. ఈ చిత్రంతో హీరోయిన్‌గా మీకు పరిచయం కావడం సంతోషంగా ఉంది. అరి వీర భయంకర మూవీలో అవకాశం ఇచ్చిన డైరెక్టర్, ప్రొడ్యూసర్స్‌కు థ్యాంక్స్. ఒక డెడికేటెడ్ టీమ్‌తో వర్క్ చేస్తున్నాను. మా మూవీ మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నా అన్నారు. హీరోయిన్ వైదిక మాట్లాడుతూ, నేను తెలుగులో నటిస్తున్న మూడో చిత్రమిది. డైరెక్టర్ కిషన్ అరి వీర భయంకర సినిమా స్క్రిప్ట్ చెప్పినప్పుడు ఈ మూవీలో తప్పకుండా నటించాలని అనుకున్నాను. వెంటనే ప్రాజెక్ట్‌కు ఓకే చెప్పాను. లవ్, ఎమోషన్, ఎంటర్ టైన్‌మెంట్ అన్నీ ఉన్న చిత్రమిది. మిమ్మల్ని తప్పకుండా ఆకట్టుకునే చిత్రమవుతుంది అన్నారు. డైలాగ్ రైటర్ పోలూరు ఘటికాచలం మాట్లాడుతూ, అరి వీర భయంకర సినిమా టైటిల్ చూసి యూత్ ఫుల్ మూవీ అనుకుంటున్నారు కానీ ఇది అన్ని వర్గాల ఆడియెన్స్‌కు నచ్చేలా ఉంటుంది. లవ్, ఎంటర్ టైన్‌మెంట్‌తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్‌కు నచ్చే సెంటిమెంట్ ఉంటుంది. ఒక కొత్త కాన్సెప్ట్‌తో ఈ ఏడాది మీ ముందుకురాబోతున్న సినిమా ఇది. మీరంతా సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నా. అన్నారు. హీరోయిన్ అర్చనా రాయ్ మాట్లాడుతూ, నేను చాలా మూవీస్ చేశాను. అరి వీర భయంకర సినిమాలో నటించే అవకాశం రావడం సంతోషంగా ఉంది. ఈ చిత్రంలో ప్రతి క్యారెక్టర్ యూనిక్‌గా ఉంటుంది. సినిమా చూస్తున్నంత సేపు గూస్ బంప్స్ వస్తాయి. టాలెంటెడ్ కాస్ట్ అండ్ క్రూ పని చేస్తున్నారు. అరి వీర భయంకర సినిమా సక్సెస్ అవుతుందని ఆశిస్తున్నా అన్నారు. హీరోయిన్ అమిత శ్రీ మాట్లాడుతూ, అరి వీర భయంకర సినిమాలో ఇంపార్టెంట్ క్యారెక్టర్‌లో నటిస్తున్నాను. ఇది నాకు తెలుగులో రెండో మూవీ. వండర్ ఫుల్ టీమ్ ఈ సినిమాకు వర్క్ చేస్తోంది. నాకు ఈ మూవీలో ఆఫర్ ఇచ్చిన దర్శక నిర్మాతలు థ్యాంక్స్. మీ అందరికీ హ్యాపీ వాలెంటైన్స్ డే. అన్నారు. హీరోయిన్ కనిక మోంగ్యా మాట్లాడుతూ, మా అరి వీర భయంకర సినిమా ప్రారంభోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉంది. ఈ సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ కిషన్‌కి ప్రొడ్యూసర్స్ శేషు బాబు, రామకృష్ణకి థ్యాంక్స్. మిమ్మల్ని ఇంప్రెస్ చేసే మంచి స్క్రిప్ట్‌తో ఈ సినిమా చేస్తున్నారు మా డైరెక్టర్. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది అన్నారు. హీరోయిన్ ఐశ్వర్య మాట్లాడుతూ, మా అరి వీర భయంకర మూవీ ప్రారంభోత్సవానికి వచ్చిన మీ అందరికీ థ్యాంక్స్. ఒక సక్సెస్ ఫుల్ సినిమాలో పార్ట్ అవుతున్నందుకు సంతోషంగా ఉంది. న్యూ కాన్సెప్ట్‌తో వస్తున్న ఈ సినిమా తప్పకుండా విజయాన్ని సాధిస్తుంది అన్నారు.



# 'జగన్నాథ్' టీజర్ లాంచ్

భరత్ ఫిలిం ఫ్యాక్టరీ బ్యానర్‌పై భరత్,సంతోష్ దర్శకత్వంలో, పీలం పురుషోత్తం నిర్మాణంలో తెరకెక్కుతున్న మూవీ జగన్నాథ్. రాయలసీమ భరత్, ప్రీతి జంటగా నటిస్తున్న ఈ మూవీ టీజర్‌ను, పోస్టర్‌ను ముఖ్య అతిథిగా పాల్గొన్న రాక్‌స్టార్ మంచు మనోజ్ రిలీజ్ చేశారు. అన్నమయ్య జిల్లాలోని రాయచోటిలో ఘనంగా జరిగిన జగన్నాథ్ మూవీ టీజర్ లాంచ్ వేడుకలో జబర్దస్త్ కామెడియన్స్ అప్పరావు, వినోదిని, గడ్డం నవీన్ పాల్గొని వినోదం పంచారు. ఈ సందర్భంగా మంచు మనోజ్ మాట్లాడుతూ, జగన్నాథ్ మూవీ టీజర్ చాలా అద్భుతంగా ఉంది. తమ్ముడు ఖిరాయలసీమఖి భరత్ చేసిన ఫస్ట్ మూవీ అయినప్పటికీ ఎంతో ప్రొఫెషనల్‌గా చేశాడు. చిత్రయూనిట్‌లో ప్రతిఒక్కరి కష్టం కనిపిస్తోంది. భరత్ ఫ్రెండ్స్ అంతా ముందుకు వచ్చి ఈ సినిమా నిర్మాణంలో పాలుపంచుకోవడం చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. ఈ రోజుల్లో సినిమా తీయడం అంత ఈజీ కాదు. అలాంటి పరిస్థితుల్లో ఎంతో ఫ్యాషన్‌తో ఈ సినిమా తీశారు. కోటి రూపాయలతో తీసిన సినిమా చిన్నది, వెయ్యి కోట్లతో తీసింది పెద్ద సినిమా అనడానికి లేదు. ఏదైనా సినిమానే. కాకపోతే, బాగుందా? బాగా లేదా? అనేదే ఉంటుంది. ఈ సినిమా జగన్నాథ్ మూవీ హిట్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఆల్ ది బెస్ట్ మూవీ టీం అని అన్నారు. హీరో రాయలసీమ భరత్ మాట్లాడుతూ, మంచు మనోజ్ అన్న మంచి మనసున్న వ్యక్తి. జగన్నాథ్ మూవీ వేడుక కోసం ఆయన స్వచ్ఛందంగా వచ్చారు. నిజంగా గ్రేట్ పర్సన్. సినిమాల మీద ఇష్టంతో ఎంతో కష్టపడి ఇండస్ట్రీకి వచ్చాను అన్నారు.



# 'ప్రొడక్షన్ నం 1' సెకండ్ షెడ్యూల్ పూర్తి

తన తొలి మూవీ 'మేం ఫేమస్'తో లీడ్ యాక్టర్, దర్శకుడిగానూ మంచి గుర్తింపు తెచ్చుకున్న సుమంత్ ప్రభాస్ హీరోగా తన రెండో మూవీతో రాబోతున్నారు. ఈ కొత్త మూవీ రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ మేడిన్ వెంచర్. ఎంఆర్ ప్రొడక్షన్స్ షార్ట్ ఫిల్మ్‌లతో పాపులరైనా సుభాష్ చంద్ర దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ చిత్రం సెకండ్ షెడ్యూల్ షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ షెడ్యూల్‌లో హైఎనర్జీ సన్నివేశాలు చిత్రీకరించారు. వీటిలో ఫస్ట్ అఫ్ ఇట్స్ కిండ్ ఆటో రేస్ సీక్వెన్స్, ఇంటెన్స్ యాక్షన్ బ్లాక్‌లు ఉన్నాయి, ఇవి థ్రిల్లింగ్ సినిమాటిక్ అనుభవాన్ని ఇస్తాయి. అలాగే సుమంత్ ప్రభాస్, రాజ్‌కుమార్ కసిరెడ్డి, సుదర్శన్, వివా రాఘవ్, రోహిత్ కృష్ణ వర్మలతో కూడిన కామెడీ ట్రాక్‌లను చిత్రీకరించారు. రేలంగి, భీమవరం, సకినేటిపల్లి లంక, అంతర్వేది ఆలయ ప్రాంగణంతో సహ అందమైన లోకేషన్స్‌లో షూటింగ్ జరిగింది. ఈ షెడ్యూల్‌లో అనేక కీలకమైన సన్నివేశాలను చిత్రీకరించారు. సుమంత్ ప్రభాస్, నిధి ప్రదీప్, జగపతి బాబు, లైలా, రాజీవ్ కనకాల, హర్షవర్ధన్ షూటింగ్‌లో పాల్గొన్నారు. ఇప్పుడు టీం మూడవ షెడ్యూల్‌కు సిద్ధమవుతోంది, ఫిబ్రవరి చివరి వారంలో ప్రారంభమై మార్చి మిడ్ టైం వరకు కొనసాగనుంది. ఇందులో పాటలు, ఇతర కీలకమైన సన్నివేశాల చిత్రీకరించనున్నారు. ఈ చిత్రంతో నిధి ప్రదీప్ హీరోయిన్‌గా పరిచయం అవుతోంది. జగపతి బాబు మేజర్ రోల్ పోషిస్తున్న ఈ



చిత్రంలో రాజీవ్ కనకాల,హర్షవర్ధన్, సుదర్శన్, రాజ్‌కుమార్ కసిరెడ్డి, వైవా రాఘవ్, రీను అండ్ రోహిత్ కృష్ణ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సాయి సంతోష్ సినిమాటో గ్రఫీని, నాగ వంశీ కృష్ణ సంగీతం అందిస్తున్నారు, ప్రొడక్షన్ డిజైనర్ ప్రవల్య, ఎడిటర్ అనిల్ కుమార్ పి., నటీనటులు: సుమంత్ ప్రభాస్, నిధి ప్రదీప్, జగపతి బాబు, రాజీవ్ కనకాల, హర్షవర్ధన్, సుదర్శన్, రాజ్ కుమార్ కసిరెడ్డి, వైవా రాఘవ్, రీను, రోహిత్ కృష్ణ తదితరులు. సాంకేతిక సిబ్బంది:
దర్శకత్వం - సుభాష్ చంద్ర, బ్యానర్ - రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్
డీవోపీ - సాయి సంతోష్, సంగీతం - నాగ వంశీ కృష్ణ
ఎడిటర్ - అనిల్ కుమార్ పి, ప్రొడక్షన్ డిజైనర్ - ప్రవల్య, సౌండ్ డిజైనర్ - నాగార్జున తాళ్లపల్లి
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ - మధులిక సంచన లంక, పీఆర్వో - వంశీ శేఖర్
మార్కెటింగ్- ఫస్ట్ షో.

# 'నా లవ్ స్టోరీ' ఫస్ట్ లుక్ పోస్టర్

మహీర క్రియేషన్స్, సుప్రియ ఆర్ట్స్ బ్యానర్లపై దొమ్మరాజు అమరావతి, శ్రీకాంత్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్న నా లవ్ స్టోరీ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను "ఆర్ఎక్స్ 100 చిత్ర దర్శకుడు అజయ్ భూపతి లాంచ్ చేశారు. ఈ నా లవ్ స్టోరీ చిత్రానికి వినయ్ గోను దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సందర్భంగా అజయ్ భూపతి మాట్లాడుతూ, ఈ చిత్ర దర్శకుడు "వినయ్ గోను, నేను ఆర్జీవీ దగ్గర అసిస్టెంట్స్‌గా వర్క్ చేశాం. ఈ వాలెంటైన్స్ డే సందర్భంగా ఈ సినిమా పోస్టర్‌ను లాంచ్ చేయడం నాకు చాలా హ్యాపీగా ఉంది. ఈ పోస్టర్ చాలా యూనిక్‌గా ఉంది. స్టూడెంట్స్ హాస్టల్ బ్యాక్ డ్రాప్ లో జరిగే ఒక కొత్త తరహా ఎమోషనల్ లవ్ స్టోరీగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. దర్శకుడు వినయ్ గోను ఈ సినిమా ద్వారా పెద్ద సక్సెస్ సాధించాలని కోరుకుంటున్నాను" అని దర్శక నిర్మాతలకు, చిత్ర యూనిట్ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ చిత్ర దర్శకుడు వినయ్ గోను మాట్లాడుతూ, "మా పోస్టర్ లాంచ్ చేసిన నా దర్శక మిత్రులు అజయ్ భూపతి గారికి ధన్యవాదాలు" అని చెప్పారు. సంగీత దర్శకుడు చరణ్ అర్జున్ మాట్లాడుతూ, ఏం మాయ చేసావే లాంటి మ్యూజిక్ లవ్ స్టోరీకి సంగీతం అందించాలని ఎప్పటినుంచో అనుకుంటున్న నాకు డైరెక్టర్ వినయ్ అలాంటి అవకాశం దక్కింది ఈ అందమైన ప్రేమ కథకు అద్భుతమైన సంగీతాన్ని అందిస్తానని, మళ్లీ వచ్చే ప్రేమికుల రోజున ఇందులోని పాటలు అందరూ రింగ్ టోన్ పెట్టుకునేలా ఉంటాయన్న నమ్మకం ఉందని అన్నారు. ఈ చిత్రంలో లీడ్ రోల్‌లో నటిస్తున్న మోహిత్ పెద్దాడ మాట్లాడుతూ, ఒక మంచి లవ్ స్టోరీలో నటించే అవకాశం రావడం చాలా ఆనందంగా ఉందని. మా టీమ్‌ని సపోర్ట్ చేసిన అజయ్ భూపతికి కృతజ్ఞతలు తెలియచేసారు.



# 'డార్క్ నైట్' టీజర్ రిలీజ్

పూర్ణ ప్రధాన పాత్రలో పి19 ట్రాన్స మీడియా స్టూడియోస్ పతాకంపై పటోళ్ళ వెంకట్ రెడ్డి సమర్పణలో సురేష్ రెడ్డి కొవ్వూరి నిర్మించిన ఎమోషనల్ థ్రిల్లర్ కథా చిత్రం "డార్క్ నైట్". ఈ చిత్రాన్ని జి.ఆర్.ఆదిత్య దర్శకత్వం వహించారు. పూర్ణ ఆమె సరసన కథ, వీకెండ్ లవ్,పి వి ఎస్ గరుడవేగా, 24 కిస్సెస్, కథ కంచికి మనం ఇంటికి, ప్రేమదేశం, మనమే వంటి చిత్రాలలో నటించిన త్రిగుణ్ (ఆదిత్ అరుణ్), నటించగా విధార్థ్, సుభాశ్రీ రాయగురు, మిగతా ముఖ్య పాత్రలలో నటిస్తున్నారు. ప్రస్తుతం సెన్సార్‌కి సిధమైంది. కాగా దర్శకుడు వి వి వినాయక్ చేతుల మీదుగా చిత్రానికి చెందిన రిలీజ్ ను సోనీ మ్యూజిక్ ద్వార విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా డైనమిక్ డైరెక్టర్ వి వి వినాయక్ మాట్లాడుతూ, సురేష్ రెడ్డి మా ప్రాంతం నుండి వచ్చి నిర్మాతగా తెలుగు సినీ పరిశ్రమకు డార్క్ నైట్ చిత్రంతో పరిచయం అయ్యారు చాలా సంతోషం. ప్రస్తుతం థ్రిల్లర్ కథ చిత్రాలను ప్రేక్షకులు బాగా ఆదరిస్తున్నారు. ముఖ్యంగా యూత్, పి19 ట్రాన్స మీడియా స్టూడియోస్ బ్యానర్‌లో తొలి చిత్రంగా పూర్ణ, త్రిగుణ్ మెయిన్ లీడ్‌గా వస్తున్న డార్క్ నైట్ తప్పక విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ చిత్రం విజయంతో ఆయన మరిన్ని చిత్రాలు తీసి తెలుగు సినీ పరిశ్రమలో ప్రముఖ వ్యక్తిగా నిలబడాలని ఆశిస్తున్నాను" అన్నారు. ఈ సందర్భంగా నిర్మాత సురేష్ రెడ్డి కొవ్వూరి మాట్లాడుతూ, "మా సినిమా టీజర్ విడుదల చేసినందుకు డైనమిక్ డైరెక్టర్ వి వి వినాయక్ గారికి ధన్యవాదాలు. తెలుగులో ఎమోషనల్ థ్రిల్లర్‌గా వచ్చిన అవును 1, అండ్ అవును 2 చిత్రాలలో పూర్ణ నటన అద్భుతంగా ఉంటుంది, ఆ చిత్రాలతోనే ఆమెకు తెలుగులో మంచి గుర్తింపు వచ్చింది. ఆ చిత్రాలకు అతీతంగా డార్క్ నైట్‌లో ఆమె నటన హైలెట్‌గా నిలుస్తుంది.



# బాలీవుడ్ రొమాంటిక్ మూవీలో శ్రీలీల

టాలీవుడ్‌లో పెళ్లి సందడి సినిమాతో మంచి గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ శ్రీలీల. ప్రస్తుతం టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్స్ జాబితాలో ముందు వరుసలో ఉంది అనడంలో సందేహం లేదు. టాలీవుడ్‌లో యంగ్ స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా సినిమాలు చేస్తున్న శ్రీలీల ఇటీవలే తమిళ్‌లో శివ కార్తికేయన్ హీరోగా రూపొందుతున్న పరాశక్తి



సినిమాలో హీరోయిన్‌గా ఎంపిక అయ్యింది. కోలీవుడ్‌లో మొదటి సారి నటించబోతున్న ఈ అమ్మడు త్వరలోనే హిందీలోనూ ఈ అమ్మడు ఒక సినిమాను చేయబోతుంది. ఆ సినిమాకు సంబంధించిన ప్రకటన త్వరలోనే వచ్చే అవకాశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. బాలీవుడ్‌లో రొమాంటిక్ మ్యూజికల్ ఆషికి ఫ్రాంచైజీకి మంచి క్రేజ్ ఉంది. ఇప్పటివరకు వచ్చిన రెండు పార్ట్‌లు మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఇటీవల ఆషికి 3 సినిమాను ప్రకటించారు. కార్తీక్ ఆర్యన్ హీరోగా అనురాగ్ బసు దర్శకత్వంలో ఆషికి 3 సినిమా రూపొందబోతుంది. ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్ పూర్తి అయ్యి షూటింగ్ ప్రారంభం అయిందనే వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాలో హీరోయిన్‌గా యానిమల్ బ్యూటీ త్రిప్తి డిమ్రీని ఎంపిక చేయడం జరిగింది. కానీ ఇప్పటి వరకు ఆమె చేసిన పాత్రలన్నీ బోల్డ్ పాత్రలే కావడంతో ఆషికి 3కి ఆ ఇమేజ్ తప్పుగా వెళ్తుందేమో అనే ఉద్దేశ్యంతో తప్పని సరి పరిస్థితుల్లో త్రిప్తి డిమ్రీని తొలగించారని సమాచారం.

# 'డ్యాన్స్ ఐకాన్2-వైల్డ్ ఫైర్' సీక్రెట్ స్క్రీనింగ్

డ్యాన్స్ లవర్స్‌ను మెస్మరైజ్ చేసిన డ్యాన్స్ ఐకాన్ సీజన్ 1కు కొనసాగింపుగా "డ్యాన్స్ ఐకాన్ సీజన్ 2 వైల్డ్ ఫైర్" ఈనెల 14వ తేదీ నుంచి ఆహా ఓటీటీలో ప్రీమియర్‌కు రెడీ అవుతోంది. ఈ షోకు ఓంకార్, హీరోయిన్ ఫరియా అబ్దుల్లా, శేఖర్ మాస్టర్ హోస్ట్‌లుగా వ్యవహరిస్తున్నారు. డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా కంటెస్టెంట్స్ పాల్గొంటున్నారు. హిప్ హాప్, క్లాసికల్, కాంటెంపరరీ స్టైల్స్‌లో డ్యాన్స్ పర్ ఫార్మెన్స్ ఆకట్టుకోనున్నాయి. పంచభూతాల్లాంటి ఐదుగురు కంటెస్టెంట్స్ తమ పర్ ఫార్మెన్స్ లతో మెస్మరైజ్ చేయబోతున్నారు. ఈ రోజు మీడియా మిత్రులకు "డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్" 20 నిమిషాల సీక్రెట్ స్క్రీనింగ్ చేశారు. సాధారణంగా మూవీస్‌కు ప్రివ్యూ, ప్రీమియర్స్ వేస్తుంటారు. అలాంటిది ఫస్ట్ టైమ్ ఒక డ్యాన్స్ రియాల్టీ షోకు సీక్రెట్ స్క్రీనింగ్ చేసి ట్రెండ్ క్రియేట్ చేసింది ఆహా ఓటీటీ. సీక్రెట్ స్క్రీనింగ్ అనంతరం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హోస్ట్ ఓంకార్ మాట్లాడుతూ, "డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్" సీక్రెట్ స్క్రీనింగ్ ద్వారా షో ఎలా ఉండబోతుంది అనేది మీ అందరికీ తెలిసి ఉంటుంది. సాధారణంగా తెలుగు నుంచి కంటెస్టెంట్స్‌ను సెలెక్ట్ చేస్తుంటాం. కానీ ఈసారి దేశవ్యాప్తంగా కంటెస్టెంట్స్ ఆడిషన్ చేసి అందులో నుంచి పంచభూతాల్లాంటి ఐదుగురు వండర్ ఫుల్ కంటెస్టెంట్స్‌ను తీసుకున్నాం. వారికి పోటీ ఇచ్చే సత్తా ఉన్న తెలుగు కంటెస్టెంట్స్‌ను ఇప్పుడు సెలెక్ట్ చేయబోతున్నాం. "డ్యాన్స్ ఐకాన్ 1" విన్నర్ మన తెలుగు వాళ్లే. మరింత టఫ్ కాంపిటేషన్‌లో మన వాళ్ల టాలెంట్ చూపించాలనే ఇలా చేస్తున్నాం. మీరు చేసిన 60 సెకన్ల డ్యాన్స్ వీడియో మాకు పంపిస్తే అది చూసి ఎంట్రీలను తీసుకుంటాం. మూడు నెలల పాటు "డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్" షోను ప్రేక్షకులను ఎంజాయ్ చేయబోతున్నారు. ఎవ్రీ సెకండ్ వీక్ ఒక్కొక్కరు ఎలిమినేట్ అవుతుంటారు. కంటెస్టెంట్స్ తో పాటు మెంటార్స్ కూడా ఎలిమినేట్ అవుతారు. అలాగే వైల్డ్ కార్డ్ ఎంట్రీస్ ఉంటాయి. వారు ఎవరు అనేది సస్పెన్స్ క్రియేట్ చేస్తుంది. ప్రతి శుక్రవారం 7 గంటలకు షో స్టార్ట్ అవుతుంది. షో కంప్లీట్ అయ్యాక ప్రేక్షకుల నుంచి పోల్ నిర్వహిస్తాం. 100 పాయింట్స్ లోపు ప్రేక్షకులు తమకు నచ్చినన్ని పాయింట్స్ ఇవ్వొచ్చు. ఆదివారం వరకు ఈ ఓటింగ్ కొనసాగుతుంది.






# కొత్త ఇసి నియామకానికి కమిటీ భేటీ!

## వచ్చేవారం రాజీవ్ కుమార్ పదవీకాలం పూర్తి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ మంగళవారం తన బాధ్యతలనుంచి వైదొలుగుతుండటంతో కొత్త ఎన్నికల కమిషనర్ నియామకానికి సెర్చ్‌కమిటీ సమావేశం అవుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన కేంద్ర న్యాయశాఖమంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్, కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీలు సభ్యులుగా ఉన్న కమిటీ కొత్త ఎన్నికల ప్రధాన కమిషనర్‌ను ఎంపికచేస్తుంది. సుప్రీం కోర్టులో ఇప్పటికే ఈ నియామకాలకు సంబంధించి పిటిషన్లు దాఖలయ్యాయి. సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకాలపై వచ్చిన కొత్త చట్టానికి వ్యతిరేకంగా పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ ప్రక్రియలో కేంద్ర ప్రభుత్వమే అత్యధిక ఆధిపత్యంతో ఉంటుందని దీనివల్ల పారదర్శకత కొరవడుతుందని చెపుతూ ఈ పిటిషన్లు దాఖలు చేసారు. ఎన్నికల సంఘంలో నియామకాలపై దాఖలయిన ఈ పిటిషన్లను సుప్రీంకోర్టు ఈనెల 19న విచారణచేపట్టనున్నది. ప్రస్తుత ఎన్నికల చీఫ్ కమిషనర్ రాజీవ్‌కుమార్ మంగళవారం పదవినుంచి దిగిపోతున్నారు. దీనితో రానున్న ఎన్నికల కొత్త ఛీఫ్ బీహార్ అసెంబ్లీ, వచ్చే ఏడాదిజరిగే బెంగాల్, తమిళనాడు ఆ తర్వాత వచ్చే అస్సాం, కేరళ అసెంబ్లీల ఎన్నికలను పర్యవేక్షిస్తారు. సెలక్షన్‌కమిటీ ఇప్పటికే ఈ ప్రక్రియను ప్రారంభించినట్లు సమాచారం. రాజీవ్ కుమార్ 2022 మేనెలలో నియమితుల య్యారు. అప్పటినుంచి అనేక అసెంబ్లీ, పార్ల మెంటుఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసారు. జమ్ముకాశ్మీర్ తొలి అసెంబ్లీ ఎన్నికలను కూడా గత ఏడాది ఏప్రిల్ జూన్‌లో పూర్తిచేసారు. అలాగే రాష్ట్రపతి ఎన్నికను కూడా 2022, 2023లో నిర్వహించారు. కర్ణాటక, తెలంగాణఎన్నికలతోపాటు మధ్యప్రదేశ్; రాజస్థాన్ ఎన్నికలు కూడా ఆయన ఆధ్వర్యంలోనే పూర్తి అయ్యాయి. గతవారంలోజరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలతో ఆయన పదవీకాలంపూర్తయింది. జనవరిలోనే ఢిల్లీ ఎన్నికల తేదీలు ప్రకటిసూనత రాజీవ్‌కుమార్ పదవినుంచి వెళ్లిన తర్వాత హిమాలయాల్లో కొంతకాలం విశ్రాంతి తీసుకోవా




లనిపిస్తోందని అన్నారు. రాజీవ్‌కుమార్ హయాం లో ఆయనపై అనేక ఫిర్యాదులు వెల్లు వెత్తాయి. ఎక్కువగా కాంగ్రెస్‌పరంగానే వచ్చాయి. ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీపార్టీ కూడా భారీ ఎత్తున విమర్శలు చేసింది. విపక్షాలు నిరంతరం సిఇసి అధికార బిజెపివైపే సానుకూలంగా వ్యవహరిస్తున్నారని, అలాగే ఈవిఎంల పని తీరుపైనా విమర్శలు చేసారు. వీటిని హ్యాక్‌చేసే అవకాశం కూడా ఉందని ఆరోపణలు వచ్చాయి. అలాగే ఓటింగ్‌రోజువిడుదలచేసిన పోలింగ్ డేటాపైనా విమర్శలు వచ్చాయి. హర్యాన ఎన్ని కల పరంగా గత ఏడాది ఈ విమర్శలు వచ్చా యి. ఓట్ల లెక్కింపులో వివరాలను ప్రకటిం చడంలో కావాలనే జాప్యం చేసారని ఆరోపిం చారు. రాజీవ్‌కుమార్, కేంద్ర ప్రభుత్వం మధ్య క్విడ్‌ప్రోకో ఉందని కేజ్రీవాల్ భారీగానే ఆరోపిం చారు. వీటన్నింటినీ రాజీవ్‌కుమార్ నిర్ద్వందంగా కొట్టిపారేసారు. ఎన్నికల వ్యవస్థకు సంబంధించి పోల్‌డేటాను ఎవ్వరూ తారుమారుచేయలేరని ఎన్నికల్లో ఎలాంటి తప్పుడు నిర్ణయాలు తీసుకో లేదన్నారు. ఎవరైనా చేయాలని చూసినాసిస్టమ్ అంగీకరించదని అన్నారు. ఈవీఎంలు హ్యాక్ చేయడానికి వీలులేనివని, వీటిపై వచ్చిన ప్రతి ఆరోపణ, ఫిర్యాదును సమగ్రంగా పరిశీలిం చామని ఈ టెక్నాలజీ హ్యాక్‌చేయడం ఎవరితరం కాదని స్వేఛాయుత ఎన్నికల ప్రక్రియకే తాము కట్టుబడి ఉన్నట్లు ఆయన స్పష్టం చేసారు.



## ఎలాన్ మస్క్ పిల్లలకు ప్రధాని మోడీ బహుమతులు

**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** అమెరికా పర్యటనలో భాగంగా దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భారత ప్రధాని నరేంద్ర మోడీ ద్వైపాక్షిక చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత బ్లెయిర్ హౌస్‌లో ప్రపంచ కుబేరుడు, డోజ్ సారథి ఎలాన్ మస్క్‌తోనూ మోడీ భేటీ అయ్యారు. బ్లెయిర్ హౌస్‌లో మస్క్ తన సహజీవన భాగ స్వామి షివోన్ జిలిస్ ముగ్గురు పిల్లలతో మోడ ని కలిశారు. ఈ సందర్భంగా టెస్లా అధినేత పిల్లలకు ప్రధాని కొన్ని పుస్తకాలను బహుమ తులుగా ఇచ్చారు. వీటిలో నోబెల్ బహుమతి గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన 'ది క్రెసెంట్ మూన్', విష్ణుశర్మ రచించిన పంచ తంత్ర, ఆర్‌కె నారాయణ్ పుస్తకాలు ఉన్నాయి. దీనికి సంబంధించిన చిత్రాలను మోడీ సోషల్ మీడియాలో షేర్ చేస్తూ మస్క్ కుటుంబాన్ని కలవడం సంతోషంగా ఉందని అన్నారు. అం దులో మస్క్ పిల్లలు ఈ పుస్తకాలు చదువు తున్నట్లు కనిపించారు. మస్క్‌తో జరిగిన సమా వేశంలో స్పేస్, మొబిలిటీ, టెక్నాలజీ, ఇన్నోవే షన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్థిరమైన అభి వృద్ధి మొదలైన విషయాల్లో భారత్ యుఎస్‌కు చెందిన సంస్థల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడం గురించి చర్చించినట్లు ప్రధాని వెల్ల డించారు. కాగా వీరి సమావేశంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ మస్క్ భారత్‌లో వ్యాపారం చేయాలనుకుంటున్నారని అన్నారు. అయితే అధిక సుంకాల కారణంగా భారత్‌లో వ్యాపారాలు చేయడం కష్టమని పేర్కొన్నారు.

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయంలో ప్రపంచ కుబేరుడు కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ (డిఒజిఇ) శాఖ సార థిగా ట్రంప్ పాలక వర్గంలో కీలక బాధ్యతలు చేపట్టారు. డోజ్ విభాగానికి వివిధ ప్రత్యేక అధికారాలిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై అధ్యక్షుడు తాజాగా సంతకం చేశారు. ఇటీవల కాలంలో ట్రంప్ పాల్గొంటున్న పలు కీలక భేటీల వేళ మస్క్ ఆయన వెంటే కనిపిస్తున్నారు. అయితే, ట్రంప్ ప్రభుత్వంలో మస్క్ జోక్యం ఎక్కువగా ఉంటుందనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.

# నేనూ ప్రేమలో పడ్డా..

## వాలెంటైన్స్‌డే సందర్భంగా తన ప్రేయసిని పరిచయం చేసిన లలిత్ మోడీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ సృష్టికర్త, మాజీ ఛైర్మన్ లలిత్ మోడీ మరోసారి ప్రేమలో పడ్డారు. వాలంటైన్స్ డే సందర్భంగా తన ప్రేయసిని పరిచయం చేస్తూ ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. ఎన్నో ఏళ్ల తమ స్నేహ బంధం ప్రేమగా మారినందుకు సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అదృష్టం ఒక్కసారే వరి స్తుందని అంటారు. నిజమే కానీ నేను మాత్రం రెండుసార్లు అదృష్టవంతుడిని అయ్యా. 25 ఏళ్ల స్నేహం ప్రేమగా మారడమే అందుకు కారణం. మీరు కూడా ఈ అనుభూతిని పొందాలని కోరు కుం టున్నా. మీ అందరికీ ప్రేమికుల దినోత్సవ శుభాకాంక్షలు అని ఆయన పేర్కొన్నారు. స్నేహం నుంచి ప్రేమ వరకూ తమకు సం బంధించిన అపురూప క్షణాలతో రూపొందించిన ఓ స్పెషల్ వీడియోను ఆయన పంచుకున్నారు. అయితే తన ప్రేయసికి సంబంధించిన వివ రాలను మాత్రం బయటపెట్టలేదు. పన్ను ఎగవేత, మనీలాండరింగ్ కేసులో దేశం విడిచి పారిపోయిన లలిత్ మోడీ 2010 నుంచి లం డన్‌లో ఉంటున్నారు. మాజీ విశ్వసుందరి, బాలీ వుడ్ నటి సుస్మితాసేన్‌తో డేటింగ్‌లో ఉన్నట్లు 2022 జులైలో ఆయన ప్రకటించడం సామాజిక మాధ్యమాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఆమెను పెళ్లి చేసుకోలేదని, భవిష్యత్‌లో చేసుకునే అవ కాశముందంటూ అప్పట్లో వ్యాఖ్యానించారు. ఆమెతో దిగిన ఫొటోలు కూడా పంచుకున్నారు. సుస్మితాసేన్ మాత్రం ఈ ప్రేమ వ్యవహారం గురించి ఎక్కడా క్లారిటీ ఇవ్వలేదు. లలిత్ మోడీ ప్రకటన తర్వాత తనపై వచ్చిన విమర్శల గురించి మాత్రమే ఆమె ఓ సందర్భంలో మాట్లా డారు. విమర్శలను నేను పెద్దగా పట్టించుకోను. ఎందుకంటే, ఇది నా జీవితం. నా వ్యక్తిగత జీవి తానికి సంబంధించిన కొన్ని విషయాలు అం దరితో చెప్పాల్సిన అవసరం లేదు అని ఆమె బదులిచ్చారు. 61 ఏళ్ల లలిత్ మోడీకి గతంలో వివాహమైన విషయం తెలిసిందే. ఆయన సతీమణి మినాల్ మోదీ 2018లో క్యాన్సర్‌తో కన్నుమూశారు.

## ప్రేమికుల రోజున అభ్యంతరకంగా కనిపించొద్దు

### పాట్నాలో హిందూశివభవాని కార్యకర్తల హెచ్చరికలు

**పాట్నా, ఫిబ్రవరి 14:** ప్రేమికులరోజు సందర్భంగా పాట్నానగరంలోని పార్కులు, బహిరంగ ప్రదేశాల్లో అభ్యంతరకరరీతిలో కనిపించవద్దని హిందూ శివభవాని సేవ కార్యకర్తలు కర్రలు రాడ్లు చేతబట్టి వివిధ స్థలాల్లో తిరుగుతూ కనిపిం చారు. వలండేన్స్‌డేను పార్కుల్లోను, బహిరంగ ప్రాంతాల్లో నిర్వహించవద్దంటూ వారు హెచ్చ రించారు. నగరంలోని వివిధ పార్కుల్లో తిరు గుతూ బహిరంగ ప్రాంతాల్లో అభ్యంతరకర అశ్లీలతను ప్రదర్శించవద్దని వ్యాప్తిచేయవద్దని హెచ్చరికలుజారీచేసారు. యువకులు, యువ తులవద్దకు వెళ్లి పదేపదే హెచ్చరికలుచేయడం కనిపించింది. వలంటైన్స్‌డే అనేది పాశ్చాత్య సంస్కృతి అని హిందూదేశంలో ఎంతమాత్రం కొనసాగనీయబోమని వారు స్పష్టంచేసినట్లు సమాచారం. జైషేమహ్మద్ ఆత్మాహుతి బాంబర్ కారణంగా సిఆర్‌పిఎఫ్ కాన్వాయ్‌లోని 40 మంది సజీవదహనం అయ్యారని వారి స్మృతి వనాన్ని సందర్శించాలని సూచించారు. మేం ప్రేమికులకు వ్యతిరేకం కాదని, అశ్లీలతకు వ్యతి రేకమని, ప్రేమపేరుతో అశ్లీలతను ఎంతమాత్రం సహించేదిలేదని వారు చెపుతుండటం కని పించింది. యుపిలోని మొరాదాబాద్‌లోకూడా భజరంగ్‌దళ్, భారతీయ సూఫీ ఫౌండేషన్‌లు కూడా వలంటేన్‌డే పాశ్చాత్య సంస్కృతికి నిదర్శనమని భారత్‌లో ఇలాంటి వాటికి తావు లేదని ఖండించాయి. వాటిని అమలుచేయ నీయమని ఖరాఖండిగా చెప్పాయి. భజరంగ్‌దళ్ నాయకులు 12 బృందాలను ఏర్పాటుచేసి నగ రంలో పెట్రోలింగ్ నిర్వహించాయి. 20 అద నపు బృందాలు కూడా ఇరుగుపొరుగు జిల్లాల్లో తనిఖీలు చేయడం ప్రారంభించాయి. భారతీయ సూఫీ ఫౌండేషన్ వలైంటేన్స్‌డే వేడుకలను వ్యతి రేకించింది. ఇలాంటి వాటివల్ల పిల్లలు పాడవు తారని పేర్కొంది.

# నేరస్తులతో అంటకాగిన ఆర్జేడీ సర్కార్

## లాలూ ప్రసాద్ యాదవ్‌పై బావమరిది ఆరోపణలు

**పాట్నా, ఫిబ్రవరి 14:** ఆర్జేడి అధినేత లల్లూప్రసాద్ యాదవ్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో నేర స్తులకు ఆశ్రయం ఇచ్చారని ఆయన స్వీయ బావ మరిది సుభాష్ యాదవ్ సంచలన ఆరోపణలు చేసారు. కిడ్నాపర్లు, నేరస్తులతో సీఎం అధికార నివాసంలో ఒప్పందాలు చేసుకునేవారని ఆరో పించారు. వచ్చే అక్టోబరు నవంబరులో అసెంబ్లీ ఎన్నికలకు వెళుతున్న తరుణంలో సాక్షాత్తూ తన బావ, ఆర్జేడి అధినేత అయిన లల్లూప్రసాద్‌పై సుభాష్‌యాదవ్ ఆరోపణలు చేయడాన్ని రాజకీ యపార్టీలు విస్మయం వ్యక్తంచేస్తున్నాయి. బీహార్ లో వచ్చే ఎన్నికల తర్వాత తాము ఎట్టి పరిస్థి తుల్లోను బిజెపిని ప్రభుత్వం ఏర్పాటు చేయనీయబోమని లల్లూ యాదవ్ ప్రకటించిన తర్వాత ఆయన బావమరిది ఈ వ్యాఖ్యలు చేయడం పార్టీవర్గాల్లో చర్చనీయాంశం అయింది. రబ్రీదేవి ప్రభుత్వంలో ఆర్థికమంత్రిగా పనిచేసిన తన సమీప బంధువు శంకర్‌ప్రసాద్ టేక్రీవాల్‌ను కిడ్నాప్‌చేసిన సంఘటనను ఈసందర్భంగా సుభాష్‌యాదవ్‌ప్రస్తావించారు. 2001లో కతిహార్‌నుంచి ఆయన్ను కిడ్నాప్ చేసారని, లాలూ విధేయుడు ప్రేమ్‌చంద్‌గుప్తా ఇందుకు సంబంధించి కిడ్నాపర్లతో డీల్ కుదిర్చి కిడ్నా పర్‌ల చెరనుంచి నాటి ఆర్థికమంత్రిని విడిపిం చారని గుర్తు చేసారు. నాలుగు సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన టేక్రీవాల్ ఈ ఉదంతంతో రాజీ నామాచేసారని అన్నారు. అవినీతి, కిడ్నాపు



లతోనే లాలూ, రబ్రీల హయాం నడిచిందని మాజీ ఎంపి కూడా అయిన సుభాష్ ఆరో పించారు. మాజీ సివాన్ ఎంపి మహ్మద్ షాబు ద్దీన్ ఆనాటి ఫోర్బ్స్‌గంజ్ ఎమ్మెల్యే జకీర్ హుస్సేన్‌ఖాన్‌ను ఎంతో వత్తిడితెచ్చారని టేక్రీ వాల్ బంధువును కిడ్నాపర్లనుంచి విడిపిం చేందుకు ఎంతో శ్రమపడ్డారన్నారు. లల్లూజీ ఇందులో మధ్యవర్తిగా వ్యవహరించారని, ప్రేమ్‌చంద్‌గుప్తా కిడ్నాపర్లతో డీల్ ఖరారు చేసారని ఆరోపించారు. వ్యక్తిగత కక్షతోనే సుభాష్ ఇలా ఆరోపణలు చేస్తున్నారని ఆర్జేడి ప్రతినిధి మృత్యుంజయ్ తివారి ఈ ఆరోపణలను కొట్టిపారేసారు. సుభాష్ ఏంచేసారనేది అందరికీ తెలిసిందేనని, సుభాష్‌తోపాటు ఆయన పెద్దన్న అనిరుద్ధప్రసాద్ యాదవ్ అలియాస్ సాధు యాదవ్‌లు అనేక అవకతవకలకు పాల్పడి నేర స్తులతో అంటకాగారని ఆరోపించారు. రానున్న ఎన్నికలకు సుభాష్ కుమారుడు చిరాగ్ పాస్వాన్ పార్టీనుంచి టికెట్ ఆశిస్తున్నారని అందుకనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.

# కేంద్ర మంత్రి నేతృత్వంలో రైతునేతలతో చర్చలు

## వేదిక ఛండీఘర్‌లోని ఎంజి పబ్లిక్ అడ్మినిస్టేషన్

**ఛండీఘర్, ఫిబ్రవరి 14:** పంటలకు గిట్టు బాటు ధరలు కల్పించాలని, కనీస మద్దతుధరలకు చట్ట బద్దత కల్పించాలని కోరుతూ నిరవధిక నిరసన తెలుపుతున్న రైతు సంఘాల నాయకులతో కేంద్ర మంత్రి ప్రహ్లాద్‌జోషి చర్చలు జరప నున్నారు. ఇందుకు సంబంధించి ఈరోజే వారిని సంప్రదించే ఏర్పాట్లుచేస్తున్నట్లు తెలిపారు. 28 మంది ప్రతినిధులున్న రైతునాయకులు ఈ సమావేశంలో పాల్గొంటారు. ప్రహ్లాద్‌జోషితో పాటు పంజాబ్ వ్యవసాయ మంత్రి గుర్మీత్‌సింగ్ ఖుద్దియాన్ కూడా ఈ చర్చల్లో పాల్గొంటారు. ఛండీఘర్‌లోని మహాత్మాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ సంస్థలో ఈ చర్చల జరుగుతాయి. ఏడాదికాలంగా నిరవధిక నిరసన తెలుపుతున్న రైతులు తమ పంటలకు కనీస మద్దతుధరను ఇవ్వాలని, అందుకుచట్టబద్ధత కల్పించాలని కోరుతూ వస్తున్నారు. సంయుకనత కిసాన్‌మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా సంఘాలకు సంబంధించిన 28 మంది సభ్యుల ప్రతినిధిబృందం ఈచర్చల్లో పాల్గొంటున్నది. రైతునేత జగ్‌జీత్‌సింగ్ ధల్లేవాల్ నిరవధికదీక్షను కొనసాగించిన సంగతి తెలిసిందే. తాను కూడా ఈ చర్చల్లో పాల్గొంటానని, ఖన్నౌరి సరిహద్దునుంచి ఆయన్నుకూడా చర్చల వేదికకు అంబులెన్స్‌లో తీసుకువెళతామని నాయకులు చెప్పారు. గత ఏడాది నవంబరు 26వ తేదీనుంచి కూడా కన్నౌరి సరిహద్దులో దల్లేవాల్ నిరవధిక నిరాహారదీక్షలో ఉన్న సంగతి తెలిసిందే. రైతునాయకులు సర్వన్‌సింగ్ పందేర్, అభిమన్యు కోహార్; కాకాసింగ్ కోట్రా, సుఖ్‌జీత్ సింగ్;పిఆర్ పాండియన్, అరుణ్‌సిన్హా, లఖ్విం దర్ సింగ్, జస్విందర్ లాంగోవాల్, ఎంఎస్ రాయ్, నంద్‌కుమార్, బల్వంత్‌సింగ్ బెహ్రాంకే, ఇందర్‌జీత్‌సింగ్ కోట్‌బుద్దాలు పాల్గొంటున్నట్లు తెలిపారు. గతనల 18వ తేదీ కేంద్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జాయింట్ కార్యదర్శి ప్రియారంజన్ ఆద్వర్యంలోని ప్రతినిధిబృందం రైతు నాయకులను చర్చలకు ఆహ్వానించింది. కేంద్ర మంత్రులు అర్జున్ ముండా, పియూష్ గోయల్; నిత్యానంద్‌రాయ్‌లు గత ఏడాది ఫిబ్రవరి 18వ తేదీ రైతునేతలతో చర్చలుజరిపిన సంగతి తెలిసిందే. ఐదేళ్లపాటు ప్రభుత్వ



ఏజెన్సీలు పత్తి, పప్పుదినుసులు, మొక్కజొన్న వంటి పంటలను కొనుగోలు చేస్తాయన్న ఆఫర్ ను రైతులు తిరస్కరించారు. పంటలకు కనీస మద్దతుధరను చట్టబద్ధం చేయాలని రుణమాఫీ, రైతులు, వ్యవసాయ కూలీలకు పింఛన్ ఇవ్వాలని, విద్యుత్ ట్యారిఫ్‌లు వ్యవసాయానికి పెంచవద్దని, 2021 లఖింపూర్‌ఖేరిహింసలోని బాధితులకు న్యాయం చేయాలని, ఆందోళన చేసిన వారిపై నమోదు చేసిన కేసులు ఎత్తివే యాలని ప్రధాన డిమాండ్లుగా రైతునేతలు చెపు తున్నారు. 2013 భూసేకరణచట్టాన్ని పునరు ద్ధరించి ఆందోళనలో చనిపోయిన రైతులు, రైతు కార్మిక కుటుంబాలకు పరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



## ర్యాగింగ్ సీనియర్లపై బహిష్కరణవేటు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** కేరళ ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో సీనియర్ విద్యార్థులు రాగింగ్‌కు పాల్పడిన ఉదంతంపై ప్రభుత్వం తీవ్రంగా పరి గణించింది. ప్రస్తుతం ఈ సంఘటనపై విచారణ జరుగుతోంది. ఈలోపు కళాశాల యాజమాన్యం ఈ ఐదుగురు విద్యార్థులను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే జాతీయ మానవహ క్కుల కమిషన్ రాష్ట్రపోలీస్ నుంచి పదిరోజుల్లో నివేదిక ఇవ్వాలని కోరింది. ఐదుగురు మూడో సంవత్సరం విద్యార్థులను ఇప్పటికే పోలీసులు అరెస్టుచేసారు. మొదటి సంవత్సరం విద్యా ర్థులను తీవ్ర స్థాయిలో ర్యాగింగ్‌కు పాల్పడ్డారన్న ఆరోపణలపై వీరిని అరెస్టు చేసారు. రాహుల్ రాజ్, ఎన్ఎస్‌జీవ, ఎన్‌పి వివేక్, రిగిల్ జీత్, సామ్యూల్ జాన్సన్‌లు జూనియర్లపై ర్యాగింగ్‌కు పాల్పడినట్లురుజువు కావడంతో వీరిని అరెస్టు చేసారు. జూనియర్లను మంచాలకు కట్టివేసి వారి మర్మావయవాలపై డంబెల్స్ వేలాడదీసి పైశాచి కానందం పొందే వారని, కంపాస్ సాయంతో వారికి గాట్లుపెట్టి ఆనందించేవారని జూనియర్లు వాపోయారు. మూడునెలలనుంచి ఈ అకృ త్యాలు కొనసాగుతున్నట్లు వారు ఆరోపించారు. సీనియర్లు రెగ్యులర్‌గా జూనియర్లనుంచి సొమ్ము లు గుంజుతూ వస్తున్నారని కూడా పోలీసులకు సమాచారం అందింది. కేరళ ఉన్నత విద్యాశాఖ మంత్రి ఆర్ బిందు మాట్లాడుతూ నిందితులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టంచేసారు. నింది తులతో తమకు ఎలాంటిసంబంధాలు లేవని తమపై వచ్చిన ఆరోపణలు అర్థరహితమని విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ స్పష్టంచేసింది. అరెస్టుచేసిన విద్యార్థులపై ర్యాగింగ్ నిషేధ చట్టం, భారతీయ న్యాయసంహిత బిఎన్ఎస్ 2023 పరిధిలో వివిధ సెక్షన్లకింద కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

### భారత్-యుఎస్ సంయుక్త ప్రకటనలో సీమాంతర ఉగ్రవాదం

## అది పూర్తిగా ఏకపక్షం : పాక్ గగ్గోలు



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 14:** సీమాంతర ఉగ్ర వాదంపై భారత్-అమెరికా సంయుక్త ప్రకటన ఏకపక్షమంటూ దాయాది దేశం పాకిస్థాన్ గగ్గోలు మొదలుపెట్టింది. ట్రంప్-మోడీ విడు దలు చేసిన సంయుక్త ప్రకటనలో సీమాంతర ఉగ్రవాదానికి తన భూభాగం వాడుకోకుండా పాక్ చూసుకోవాలని పేర్కొన్నారు. అయితే ఈ ప్రకటనతో పొరుగు దేశం ఒక్కసారిగా ఉలిక్కి పడింది. ఆ దేశ విదేశాంగ శాఖ స్పందిస్తూ ఇది పూర్తిగా ఏకపక్షంగా ఉందని ఆరోపించింది. ముంబయి దాడుల కుట్రదారు తహవూర్ రాణా అప్పగింతకు ట్రంప్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. 'తహవూర్ రాణా అప్పగింతకు నా కార్యవర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రపంచంలో అత్యంత భయంకరమైన వ్యక్తుల్లో అతడు కూడా ఒకడు. భారత్‌లో విచారణ ఎదుర్కోవాలి' అని ట్రంప్ పేర్కొన్నారు. ఆ తర్వాత సంయుక్త ప్రక టనలో పాక్ ఉగ్రవాదాన్ని తప్పుపట్టారు. దీనిపై ఇస్లామాబాద్‌లోని పాక్ విదేశాంగ శాఖ ప్రతినిధి స్పందించారు. భారత్ ప్రాయోజిత సీమాంతర ఉగ్రవాదాన్ని విస్మరించారంటూ ఆరోపించారు. 'ఇది పూర్తిగా ఏకపక్షం. తప్పుదోవ పట్టించేది. దౌత్య నిబంధనలకు పూర్తి విరుద్ధం. పాక్ త్యాగాలను లెక్కలోకి తీసుకోకుండా దీనిలో చేర్చారు. ఇలాంటివి భారత్ ప్రాయోజిత సీమాం తర ఉగ్రవాదాన్ని ఏమాత్రం కప్పిపెట్టలేవు' అని పాక్ ప్రతినిధి ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో రక్షణపరంగా భారత్‌కు టెక్నాలజీ, ఆయుధాల సరఫరాపై కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు ప్రాంతీయ సమ తుల్యతను దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. భారత్‌కు ఎఫ్-35 విమానాలు సహా పలు ఆయుధాలు విక్రయించేందుకు ఆసక్తిగా ఉన్నట్లు శుక్రవారం ట్రంప్ ప్రకటించిన సంగతి విదితమే.

# రాకెట్ల ఘన ఇంధన దశల కోసం ఇస్రో ముందడుగు

### 10 టన్నుల సాలిడ్ ప్రొపల్లెంట్ మిక్సర్ అభివృద్ధి

### స్వదేశీ పరిజ్ఞానంలో సత్తాచాటిన శాస్త్రవేత్తలు

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** రాకెట్ల తయారీలో ఘన ఇంధన దశల కోసం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ 10 టన్నుల ఇంధన సామర్థ్యంతో మిక్సర్ ప్లాంట్‌ను అభివృద్ధి చేసింది. రాకెట్ జీరో దశలోని స్ట్రాపాన్లు, మొదటి దశలోని ఘన ఇంధన మోటార్లకు ఇంధనం సరఫరా చేసేందుకు ఈ భారీ ప్రొపల్లెంట్ మిక్సర్ ఉపయోగపడనుంది. ఒకేసారి ఎక్కువ రాకెట్ల తయారీ సమయంలో ఈ ఘట్టం కీలకం కానుంది. అంతరిక్షంలో ఆత్మ నిర్భరతలో భాగంగా భారత అంతరిక్ష శాఖ బెంగళూరులోని సెంట్రల్ మానుఫ్యాక్చరింగ్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ (ఎంటిఐ) భారత ప్రభుత్వ భారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని ఒక ప్రధాన పరిశోధన మరియు అభివృద్ధి సంస్థతో కలిసి ఈ ఘన ఇంధన ఎర్టికల్ ప్లానిటరీ మిక్సర్‌ను అభివృద్ధి చేసింది. ఇస్రో ఛైర్మన్ వి.నా రాయణన్ దీన్ని శ్రీహరికోటలోని సతీష్‌థవన్



ఇస్రో అభివృద్ధి చేసిన 10 టన్నుల సామర్థ్యం కలిగిన సాలిడ్ ప్రొపల్లెంట్ మిక్సర్, ఇస్రో ఛైర్మన్ నారాయణన్ చేతులు మీదుగా మోడల్ అందుకుంటున్న షార్ డైరెక్టర్ రాజరాజన్

స్పేస్ సెంటర్‌కు డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ ద్వారా అందజేశారు. 10 టన్నుల నిలువు మిక్సర్ 5.4 మీటర్లు కాగా, వెడల్పు 3.3 మీటర్లు, ఎత్తు 8.7 మీటర్లతో సుమారు 150 టన్నుల బరువు కలిగి ఉంటుంది. రాకెట్ల తయారీ, ప్రయోగాలలో ఇది శాస్త్రవేత్తలకు బాగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సాలిడ్ మోటార్ ఉత్పత్తిలో ఎర్టికల్ మిక్సర్ కీలకమైన పరికరాల్లో ఒకటిగా శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. రాకెట్‌లోని మోటార్లకు ఈ ఘన ఇంధన దశ వెన్నుముకగా ఉంటుందని వారు తెలిపారు. దీని ఉత్పత్తికి అత్యంత సున్నితమైన మరియు ప్రమాదకరమైన పదార్థాలను కలపడం అవసరమని తెలిపారు. దీనికి సంబంధించి పరిశ్రమల సహకారం, ఫ్యాక్టరీ స్థాయి అంగీకార పరీక్షలను విజయవంతంగా పూర్తి చేశామని, ఈ అధిక సామర్థ్య మిక్సర్ భారీ సాలిడ్ మోటార్ల ఉత్పత్తికి ఉత్పాదకత, నాణ్యత, మెరుగుదలకు ఇది కారణ మవుతుందన్నారు. దీనివలన ఒకే బ్యాచ్‌లో సాలిడ్ ప్రొపల్లెంట్ పదార్థాలను అధిక సామర్థ్యంతో కలపడం, నాణ్యత స్థిరత్వం పని తీరు కోసం ఖచ్చితత్వం మరియు నియంత్రణ, అత్యంత ప్రమాదకరమైన పదార్థాలను నిర్వ హించ డానికి భద్రత, విశ్వసనీయతలను ఇస్రో మెరుగుపరిచిందని ఈ సందర్భంగా శాస్త్రవేత్తలను పలువురు అభినందించారు.


## చెర్నోబిల్ అణుప్లాంట్‌పై రష్యా దాడి: ఉక్రెయిన్ ఆరోపణ

**కీవ్, ఫిబ్రవరి 14:** ఒకప్పుడు అణు సంక్షోభానికి కారణమైన చెర్నోబిల్ న్యూక్లియర్ ప్లాంట్‌పై రష్యా డ్రోన్లతో దాడి చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ మేరకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఎక్స్‌లో ఓ పోస్టు చేశారు. కాకపోతే అక్కడ రేడియేషన్ స్థాయిలో పెద్దగా మార్పు లేదని స్టేట్ ఎమర్జెన్సీ సర్వీస్ పేర్కొన్నట్లు వెల్ల డించారు. 'చెర్నోబిల్‌లో దెబ్బతిన్న నాలుగో రియాక్టర్ నుంచి వెలువడే రేడియేషన్ వ్యాపిం చకుండా ప్రపంచాన్ని కాపాడుతున్న షెల్టర్‌పై డ్రోన్‌తో రష్యా దాడిచేసింది. ఈ ఘటనలో కాంక్రీట్ షెల్టర్ కొద్దిగా దెబ్బతిన్నది. మంటలను ఆర్పేశారు. రేడియేషన్ స్థాయి పెరగలేదు. అక్కడి పరిస్థితిని నిరంతరం గమనిస్తున్నాం. అంచనాల ప్రకారం ఆ షెల్టర్ చెప్పుకోదగ్గ స్థాయి లోనే దెబ్బతిన్నది' అని ఆ పోస్టులో జెలెన్‌స్కీ వెల్లడించారు. పుతిన్ చర్చలకు సిద్ధం కాలేద నడా నికి ఈ దాడులే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. మరోవైపు అంతర్జాతీయ అణుశక్తి సంస్థ కూడా ఎక్స్ వేదికగా స్పందించింది. నాలుగో రియాక్టర్ ఉన్న న్యూ సేఫ్ కన్ఫైన్ మెంట్‌పై పేలుడు చోటు చేసుకున్నట్లు వెల్ల డించింది. ఉక్రెయిన్‌లోని బెలారస్ సరిహద్దుల్లో ఈ రియాక్టర్ ఉంది. దీనిలో 1986లో భారీ పేలుడు జరిగింది. ఇక్కడి రేడియేషన్‌తో కూడిన అణుమేఘాలు సోవియట్ యూనియన్, ఐరోపాలోని పలు ప్రాంతాల్లో వ్యాపించాయి. ఆ తర్వాత ఎంతో శ్రమించి స్టీల్, కాంక్రీట్‌తో దీనిని మూసివేశారు. ఉక్రెయిన్ సంక్షోభంపై జర్మనీలో మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్ మొదలు కావడానికి కొన్ని గంటల ముందు ఈ దాడి చోటు చేసుకోవడం గమనార్హం.

## డ్రాప్‌బాక్స్ నిబంధనలు కఠినతరం చేసిన అమెరికా

### 12 నెలల్లో గడువు తీరిన వీసాలు మాత్రమే ఇంటర్వ్యూలేకుండా రెన్యువల్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** అమెరికా వీసా రెన్యువల్ చేయాలనుకునే వారికి చేదు వార్త. వీసాల పున రుద్ధరణ కోసం తీసుకొచ్చిన డ్రాప్‌బాక్స్ నిబంధనలు అగ్రరాజ్యం కఠినతరం చేసినట్లు తెలుస్తోంది. ఇకపై ఈ విధానం కింద గత 12 నెలల్లో గడువుతీరిన వీసాలను మాత్రమే ఇంటర్వ్యూ లేకుండా రెన్యువల్ చేసుకునే అవకాశం ఉంటుంది. అంతకుముందు 48 నెలల కాలానికి ఈ సదుపాయం అందుబాటులో ఉండేది. తాజా నిబంధనలను తక్షణమే అమల్లోకి తెచ్చినట్లు సమాచారం. దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడనప్పటికీ ఇప్పటికే వీసా అప్లికేషన్ కేంద్రాల్లో కొత్త రూల్స్‌ను అమలు చేస్తున్నట్లు పలు మీడియా కథనాలు వెలు వడ్డాయి. తాజా నిబంధనలతో హెచ్1 బి సహా బి/2వంటి నాన్‌ఇమిగ్రెంట్ వీసాదారుల దర ఖాస్తులపై తీవ్ర ప్రభావం పడనుంది. వీరు వీసా రెన్యువల్ కోసం సుదీర్ఘకాలం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొనే అవకాశం ఉంది. ఇప్పటివరకు ఉన్న నిబంధన ప్రకారం గత 48 నెలల్లో వీసా గడువు ముగిసిన వారు రెన్యువల్ కోసం డ్రాప్ బాక్స్ విధానంలో దరఖాస్తు చేసుకునే వీలుం డేది. అలాంటి వారికి ఇంటర్వ్యూఎలాంటి ఇం టర్వ్యూ ఉండదు. ఇప్పుడీ నిబంధనను మారు స్తూ గత 12 నెలల్లో వీసా గడువు ముగిసిన వారికి మాత్రమే డ్రాప్‌బాక్స్‌లో రెన్యువల్ చేసేందుకు అనుమతి కల్పిస్తున్నారు. అంటే వీసా గడువు తీరి సంవత్సరం దాటినవారు రెన్యువల్ కోసం




మళ్లీ వ్యక్తిగతంగా ఇంటర్వ్యూలకు హాజర వ్వాల్సిందే! వాస్తవానికి కొవిడ్ ముందు వరకు ఇం టర్వ్యూ లేకుండా వీసా పునరుద్ధరణ కోసం ఈ 12 నెలల నిబంధనే అమల్లో ఉండేది. ఆ తర్వాత వీసా మంజూరు, రెన్యువల్‌కు పడు తున్న సమయాన్ని దృష్టిలో పెట్టుకుని 2022 లో ఈ డ్రాప్‌బాక్స్ విధానాన్ని అమల్లోకి తెచ్చారు. అప్పటి నుండి గత 48 నెలల్లో గడువు పూర్తయిన వారు కూడా ఇంటర్వ్యూ లేకుండా రెన్యువల్‌కు దరఖాస్తు చేసుకునే వీలు కల్పించారు. ఇప్పుడు ట్రంప్ సర్కార్ దీన్ని మళ్లీ పాత పద్ధతికి తీసుకొచ్చింది. తాజా మార్పులతో భారత దరఖాస్తుదారులకు వీసా రెన్యువల్ మరింత ఆలస్యం కానుంది.

# ఛాంపియన్‌షిప్ కోసం.. టీమిండియాలో

# హై రిస్క్ స్పిన్నర్లు

## డేంజరస్ ఫాస్ట్ బౌలర్ బుమ్రా దూరం

## సెలెక్టర్ల వివాదాస్పద నిర్ణయాలు




**న్యూఢిల్లీ:** త్వరలో ప్రారంభమయ్యే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత క్రికెట్ జట్టు కూర్పులో వివాదాస్పద నిర్ణయాలు చోటు చేసుకున్నాయి. ప్రకటించిన జట్టులో ఐదుగురు స్పిన్నర్లు ఉండటం, జస్ప్రీత్ బుమ్రా లేకపోవడం చర్చనీయాంశమైంది. దుబాయ్ పిచ్‌లకు అనుగుణంగా ఫాస్ట్ బౌలర్లను ఎంచుకోవడం సాధారణం అయినప్పటికీ, ఈ నిర్ణయం భారత జట్టుకు ఉపయోగపడుతుందా అనేది ప్రశ్నార్థకం. హర్షిత్ రాణా, యశస్వి జైస్వాల్ వంటి ఆటగాళ్ల ఎంపిక కూడా విమర్శలకు దారితీసింది. రిస్క్ ఎంత ఎక్కువగా ఉంటే ఫలితం అంత బాగుంటుందనేది కోచ్ గౌతమ్ గంభీర్ తత్వం. కానీ, డేంజరస్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా గాయం కారణంగా ఛాంపియన్స్ ట్రోఫీకిదూరమైన తర్వాత ఈ వ్యూహం భారత్‌కు ఏమేరకు ఉపయోగపడుతుందనేది సందేహమే. ఎందుకంటే భారత స్క్వాడ్‌లో 15 మందిని ఎంపిక చేసేటప్పుడు చాలా రిస్క్ తీసుకున్నారు. దుబాయ్ వెళ్లే జట్టులో ఐదుగురు స్పిన్నర్లు రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తిఉన్నారు. జస్ప్రీత్ బుమ్రా స్థానంలో హర్షిత్ రాణా జట్టులోకి రాగా, అనుభవ జ్ఞుడైన మహ్మద్ సిరాజ్‌తో పాటు, యువ బ్యాట్స్ మన్ యశస్వి జైస్వాల్, ఆల్ రౌండర్ శివందుబేకు జట్టులో చోటుదక్కింది. భారత మ్యాచ్‌లు దుబాయ్‌లో జరగనున్నాయి. ఇక్కడ ఫాస్ట్ బౌలర్లు సాధారణంగా వన్డే క్రికెట్‌లో ఎక్కువ విజయాలు సాధించారు. 2009 నుంచి దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో 58 వన్డేలు జరిగాయి. వీటిలో ఫాస్ట్ బౌలర్లు ఐదు కంటే తక్కువ ఎకానమీ రేటుతో 466 వికెట్లు పడగొట్టారు. స్పిన్నర్లు 334 వికెట్లు పడగొట్టారు. వీరి ఎకానమీ రేటు 4.2గా నిలిచింది. దుబాయ్‌లోని పిచ్ షార్జా కంటే బౌలర్లకు ఎక్కువగా సహాయపడుతుంది. ఇక్కడ ఫాస్ట్ బౌలర్లు విజయం సాధిస్తున్నారు. అందుకే పాకిస్తాన్ జట్టులో ఎక్కువ మంది ఫాస్ట్ బౌలర్లను ఎంపిక చేసుకుంది. అయినప్పటికీ ఇక్కడ ఎక్కువ మ్యాచ్‌లు ఆడాల్సిన అవసరం లేదు.

ఐదుగురు స్పిన్నర్లను తీసుకునే వ్యూహం కూడా అర్థం చేసుకోలేనిదిగా ఉందని అంటున్నారు. అయితే, చక్రవర్తి అద్భుతమైన ఫామ్ కారణంగా ఎంపికయ్యాడు. అతను 2021 టీ20 ప్రపంచ కప్‌లో ఇదే మైదానంలో విఫలమైన సంగతి గమనంలో ఉంచుకోకపోవడం విశేషం. ఛాంపియన్స్ ట్రోఫీ లీగ్ దశలో భారత్ బంగ్లాదేశ్, పాకిస్తాన్, న్యూజిలాండ్ జట్లతో ఆడనుంది. చక్రవర్తి ఇంతకు ముందు ఈ జట్లతో ఆడలేదు. జడేజా, అక్షర్ ఆడటం దాదాపు ఖాయం. చక్రవర్తి ఆడితే కుల్దీప్ జట్టుకు దూరంగా ఉండాల్సి రావొచ్చు.

జస్ప్రీత్ బుమ్రా ఔట్ అయినప్పుడు మహ్మద్ సిరాజ్ స్థానంలో హర్షిత్ రాణాను ఎంచుకోవడానికి గల కారణం కూడా అర్థం చేసుకోలేనిది. సిరాజ్ పాత బంతితో అంత ప్రభావవంతంగా ఆడకపోవడంతో అతడిని పక్కన పెట్టామని కెప్టెన్ రోహిత్ శర్మ చెబుతున్నాడు. యశస్వి జైస్వాల్‌ను ఎందుకు దూరంగా ఉంచారో కూడా స్పష్టంగా లేదు. విరాట్ కోహ్లి తిరిగి వచ్చిన తర్వాత, యశస్వి జైస్వాల్ రెండవ మ్యాచ్ నుంచి తప్పుకున్నాడు.



## జాతీయ క్రీడల్లో.. తెలంగాణకు

# 2 కాంస్య పతకాలు

## రాష్ట్ర ఖాతాలో 18 పతకాలు

**న్యూఢిల్లీ:** జాతీయ క్రీడల్లో గురువారం తెలంగాణ రాష్ట్రానికి రెండు పతకాలు లభించాయి. నెట్బాల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్లో తెలంగాణ జట్టుకు కాంస్య పతకం దక్కగా, షూటింగ్ మిక్స్డ్ స్కీట్ టీమ్ ఈవెంట్లో బత్తుల మునేక్-రష్మీ రాథోడ్ జోడీకాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది. డెహ్రాడూన్‌లో జరుగుతున్న జాతీయ క్రీడల్లో భాగంగా నెట్‌బాల్‌లో తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ జట్ల మధ్య జరిగిన కాంస్య పతకం మ్యాచ్ 31-31 పాయింట్లతో డ్రాగా ముగిసింది. దాంతో రెండు జట్లకు కాంస్య పతకాలు ఖరారయ్యాయి. తెలంగాణ నెట్‌బాల్ జట్టు తరఫున బోడ విక్రమ్ రెడ్డి, అబ్దుల్ ఖాన్, అబ్దుల్ షరీఫ్, మొహమ్మద్ ఖాజాయుద్దీన్, శ్రవణ్ కుమార్, రఘునందన్, పులి రితికరెడ్డి, గేయశ్రీ, శ్రుతి, గోపీ చంద్రిక, ముద్దం కీర్తన, సంహిత ప్రాతినిధ్యం వహించారు. అలాగే షూటింగ్ మిక్స్డ్ స్కీట్ ఫైనల్లో ఆరు జోడీలు పోటీపడ్డాయి. 138 పాయింట్లతో ఇషాన్ సింగ్-రైజా ధిల్లాన్ (హరియాణా) జంట స్వర్ణం దక్కించుకోగా, భవతేజ్ సింగ్-గనీమత్ సెఖో న్ (పంజాబ్) ద్వయం రజతం సంపాదించింది. 133 పాయింట్లతో మునేక్-రష్మీ జంటకు కాంస్యం లభించింది. కాగా ఇప్పటి వరకూ తెలంగాణ 18 పతకాలతో (3 స్వర్ణాలు, 3 రజతాలు, 12 కాంస్యాలు) 26వ స్థానంలో ఉంది. ఆంధ్రప్రదేశ్ 14 పతకాలతో (7 స్వర్ణాలు, 1 రజతం, 6 కాంస్యాలు) 18వ స్థానంలో కొనసాగుతోంది.

## ఓపెన్ టెన్నిస్ టోర్నీలో ..
## క్వార్టర్ ఫైనల్లోకి రిత్విక్ జోడీ



**న్యూఢిల్లీ:** డెల్‌రే బీచ్ ఓపెన్ ఏటీపీ-250 టెన్నిస్ టోర్నీలో హైదరాబాద్‌కు చెందిన బొల్లిపల్లి రిత్విక్ పురుషుల డబుల్స్ విభాగంలో క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. అమెరికాలోని ఫ్లోరిడాలో జరిగిన ఈ టోర్నీ తొలి రౌండ్లో రిత్విక్ చౌదరీ (భారత్)-నికోలస్ బారింటోస్ (కొలంబియా) ద్వయం 7-6 (7/4),7-6 (7/5)తో రొంబోలి- జొర్మాన్ (బ్రెజిల్) జంటపై గెలిచింది.

1 గంట 40 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో రిత్విక్-బారింటోస్ జోడీ మూడు ఏస్లు సంధించి, మూడు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. రెండు సెట్లలో టైబ్రేక్‌లో రిత్విక్-బారింటోస్ ద్వయం పైచేయి సాధించింది. ఇదే టోర్నీలో ఆడుతున్న శ్రీరామ్ బాలాజీ (భారత్)- మిగెల్ రేయస్ వరేలా (మెక్సికో) జంట కూడా క్వార్టర్ ఫైనల్లోకి ప్రశించింది.

## వన్డే సిరీస్‌లో... ఆస్ట్రేలియాకు ఘోర అవమానం




### శ్రీలంక చేతిలో 2-0తో చిత్తు

**న్యూఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు వరల్డ్ ఛాంపియన్స్ ఆస్ట్రేలియాకు ఘోర అవమానం జరిగింది. శ్రీలంకతో జరిగిన రెండు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో ఆసీస్ 0-2 తేడాతో చిత్తుగా ఓడింది. శుక్రవారం జరిగిన రెండో వన్డేలో ఆసీస్ 174 పరుగుల భారీ తేడాతో పరాజయంపాలైంది. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు గాయాలతో సతమతమవుతున్న ఆసీస్‌ను ఈ పరాజయం మరింత కృంగదీసింది. కొలొంబోవేదికగా జరిగిన రెండో వన్డేలో శ్రీలంక టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఇన్నింగ్స్ ప్రారంభంలోనే శ్రీలంక ఓపెనర్ పథుమ్ నిస్సంక (6) వికెట్ కోల్పోయింది. అయితేనిషాన్ మధుష్క (51), కుసాల్ మెండిస్ (101) రెండో వికెట్‌కు 98 పరుగులు జోడించి లంక ఇన్నింగ్స్‌కు జీవం పోశారు. మధుష్క ఔటైన అనంతరం కుసాల్ మెండిస్, కెప్టెన్ అసలంక (78 నాటౌట్) సహకారంతో ఇన్నింగ్‌ను నిర్మించాడు. మెండిస్, అసలంక నాలుగో వికెట్‌కు 94 పరుగులు జోడించి తమ జట్టును భారీస్కోర్ దిశగా తీసుకెళ్లారు. ఇన్నింగ్స్ చివర్లో అసలంకతో కలిసి జనిత్ లియనాగే (32 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. ఫలితంగా శ్రీలంక నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 281 పరుగులు చేసింది. ఆసీస్ బౌలర్లలో ద్వార్షుయిష్, ఆరోన్ హార్డీ, సీన్ అబాట్, ఆడమ్ జంపా తలో వికెట్ పడగొట్టారు. అనంతరం 282 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఆస్ట్రేలియా వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయి ఆదిలోనే ఓటమిని ఖరారు చేసుకుంది. తొలుత ఆసీస్‌ను అశిత ఫెర్నాండో (4-0-23-3) ఇబ్బందిపెట్టాడు. ఆతర్వాత దునిత్ వెల్లలగే (7.2-0-35-4), వనిందు హసరంగ (7-2-23-3) ఆసీస్ భరతం పట్టారు. లంక బౌలర్ల ధాటికి ఆసీస్ 100 పరుగులు చేయడం కూడా అసాధ్యమనిపించింది. మొత్తానికి ఆసీస్ 24.2 ఓవర్లలో 107 పరుగులు చేసి ఆలౌటైంది. ఆసీస్ ఇన్నింగ్స్‌లో స్టీవ్ స్మిత్ (29) టాప్ స్కోరర్ కాగా, జోస్ ఇంగ్లిస్ (22), ట్రవిట్రస్ హెడ్ (18) మాత్రమే రెండంకెల స్కోర్లు చేయగలిగారు.

## ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో..
# సెమీఫైనల్ బెర్త్ కోసం పోరు



**న్యూఢిల్లీ:** ఆసియా మిక్స్‌డ్‌టీమ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో భారత జట్టు కాంస్య పతకాన్ని నిలబెట్టు కునేందుకు విజయం దూరంలో నిలిచింది. క్వార్టర్ ఫైనల్లో జపాన్ జట్టుతో భారత్ తలపడుతుంది. ఈ మ్యాచ్‌లో భారత్ గెలిస్తే సెమీ ఫైనల్లోకి ప్రవేశించి కనీసం కాంస్య పతకాన్ని ఖాయం చేసుకుంటుంది. కింగ్డావో (చైనా)లో జరిగిన గ్రూప్ డి చివరి లీగ్ మ్యాచ్‌లో భారత్ 2-3తో దక్షిణ కొరియా జట్టు చేతిలో పోరాడి ఓడిపోయింది. తొలి మ్యాచ్‌లో ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో ద్వయం 21-11, 12-21, 15-21తో కిడాంగ్ జు-జియోంగ్ నా యున్ (కొరియా) జంట చేతిలో పరాజయం పాలయింది. రెండో మ్యాచ్‌లో మాళవిక బన్సోద్ 9-21, 10-21తో సిమ్ యు జిన్ చేతిలో పరాజయం పాలైంది. దాంతో భారత్ 0-2తో వెనుకబడింది. మూడో మ్యాచ్‌ల సతీశ్ కుమార్ కరుణాకరన్ 17-21, 21-18, 21-19తో చో జియోన్‌యోప్‌పై గెలుపొందాడు. ఇక నాలుగో మ్యాచ్‌లో పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ ద్వయం 19-21, 21-16, 21-11తో కిమ్ ఇన్ జి-కిమ్ యు జుంగ్ జంటను ఓడించడంతో స్కోరు 2-2తో సమమైంది. నిర్ణాయక ఐదో మ్యాచ్‌లో సాత్విక్ సాయిరాజ్-అర్జున్ జంట 14-21, 21-23తో జిన్ యోంగ్-నా సుంగ్ సెయోంగ్ జోడీ చేతిలో ఓడిపోవడంతో భారత ఓటమి ఖరారైంది.

# క్వాలిటీ పవర్ ఐపిఒ షురూ


**ముంబై, ఫిబ్రవరి 14:** హై వోల్టేజ్ ఎలక్ట్రిక్ డివైజెస్ అండ్ పవర్ సొల్యూషన్స్ సంబంధిత ఉత్పత్తులను తయారు చేసే క్వాలిటీ పవర్ ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్స్ ఐపిఒ శుక్రవారం సబ్‌స్క్రిప్షన్ కోసం ప్రారంభమైంది. వచ్చే వారు ఫిబ్రవరి 18న మూసివేయబడుతుంది. రూ.858.70 కోట్ల ఐపిఒలో రూ.225 కోట్ల విలువైన కొత్త షేర్లు జారీ చేస్తుంది. అదనంగా ఇప్పటికే ఉన్న 1.49 కోట్ల షేర్లు కూడా అమ్మకానికి అందుబాటులో ఉంటాయి. ఐపిఒ ద్వారా సేకరించిన డబ్బును వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తామని క్వాలిటీ పవర్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ భరణీధరన్ పాండియన్ తెలిపారు. కొంత డబ్బు మెహ్రూ ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ ఇంజినీర్స్ కంపెనీని కొనుగోలు చేయడానికి ఉపయోగించనుంది. కొంత మొత్తాన్ని కొత్త ప్లాంట్ అలాగే మెషినరీ కొనుగోలు చేయడానికి ఉపయోగిస్తారు. ఆ కంపెనీ మరికొన్ని కంపెనీలను కొనుగోలు చేసి కొత్త వర్క్ ప్రారంభించాలని కూడా యోచిస్తోందని, అయితే ఈ డబ్బును అందులో కూడా పెట్టుబడి పెట్టడం విశేషం. కంపెనీ షేరు ధరను రూ.401 నుంచి రూ.425 వరకు నిర్ణయించింది. పెట్టుబడిదారులు కనీసం 26 షేర్లకు బిడ్ చేయవచ్చు. శుక్రవారం ఐపిఒ ప్రారంభానికి ముందు క్వాలిటీ పవర్ ఐపిఒ గ్రే మార్కెట్ ప్రీమియం దాదాపు రూ.14 కోట్ చేసింది. ఇది ఐపిఒ ధర కంటే 3.29శాతం ఎక్కువ. ఈ ఐపిఒలో పెట్టుబడి పెట్టడం దీర్ఘకాలికంగా ప్రయోజనకరంగా ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు.




క్వాలిటీ పవర్ ఎలక్ట్రికల్ ఎక్విప్ మెంట్స్ 2001లో స్థాపించబడింది. ఈకంపెనీ అధిక-వోల్టేజ్ విద్యుత్ ఉత్పత్తులు, విద్యుత్ నాణ్యత వ్యవస్థలను తయారు చేస్తుంది. దీనికి ప్రపంచవ్యాప్తంగా కస్టమర్లు ఉన్నారు. ప్రస్తుతం కంపెనీ ప్రపంచంలోని 100కిపైగా దేశాలకు ఎగుమతి చేస్తుందని పాండియన్ చెప్పారు. వీటిలో అమెరికా, చైనా వంటి దేశాలు కూడా ఉన్నాయి. నిజానికి ఈ కంపెనీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న కస్టమర్లకు ఇంధన రంగంలో కీలకమైన పరికరాలు, సాంకేతికతను అందించే భారతీయ కంపెనీ. ఈ కంపెనీ విద్యుత్ గ్రిడ్ కనెక్టివిటీ అండ్ ఎనర్జీ ట్రాన్స్ఫర్మేష కోసం అధిక వోల్టేజ్ విద్యుత్ పరికరాలు ఇంకా పరిష్కారాలను అందిస్తుంది.

## జియోలో డిస్నీ హాట్‌స్టార్ విలీనం


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** రిలయన్స్‌కు చెందిన వయాకామ్ 18, స్టార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ విలీన ప్రక్రియ పూర్తయిన విషయం విదితమే. 'జియో స్టార్' పేరిట ఈ జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేయగా, ఇప్పుడు వీటి ఓటిటి అందుబాటులో ఉన్నట్లు తెలిపింది. 3 లక్షల గంటల ఎంటర్‌టైన్‌మెంట్, లైవ్ స్పోర్ట్స్ కవరేజీ, 50 కోట్ల మందికిపైగా యూజర్లతో ఇక నుంచి జియోహాట్‌స్టార్ మరింత కొత్తగా ప్రేక్షకుల ను అలరించనుంది. ప్రస్తుతం ఉన్న జియో సినిమా, డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ సబ్‌స్క్రైబర్లు సజావుగా కొత్త సేవలను కొనసాగించుకోవచ్చు. జియోహాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్‌ను ఎంచుకోవచ్చు అని ప్లాట్‌ఫామ్‌లైన జియో సినిమా, డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌ను కూడా ఒకే వేదిక పైకి తీసుకొచ్చారు. జియో హాట్‌స్టార్ పేరుతో కంపెనీ తమ ప్రకటనలో రాసుకొచ్చింది. జియో సినిమా, డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ విలీనం అవుతాయన్న వార్తలు బయటకు వచ్చినప్పటి నుంచి అనేక నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. జియో హాట్‌స్టార్ పేరుతో కొత్త ఓటిటి ప్లాట్‌ఫామ్ అవతరించబోతోందని వార్తలు రావడం, ఆ డొమైన్ తనదేనంటూ ఓ యాప్ డెవలపర్ ముందుకు రావడం, తన చదువు కయ్యే ఖర్చు రిలయన్సే భరించాలంటూ పేర్కొనడం అందరికీ తెలిసిందే. ఓ దశలో తక్కువ మొత్తానికే రిలయన్స్‌కు ఇస్తానని పేర్కొని ఒక్కసారిగా ఆ వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఆపై యుఎఇకి చెందిన ఇద్దరు చిన్నారులు తెరపైకి రావడం, ఈ డొమైన్‌ను ఉచితంగా ఇస్తామని ప్రకటించడం చర్చనీయాంశమయ్యాయి.




శుక్రవారం ఈ సంయుక్త సేవలను ప్రారంభించారు. ఈ విషయాన్ని కంపెనీ ఓ ప్రకటనలో వెల్లడించింది. రూ.149 నుంచే సబ్‌స్క్రిప్షన్ ప్లాన్స్

## వచ్చే వారమే ఐఫోన్ ఎస్ఇ 4..

**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** ఐఫోన్‌ఎస్‌ఇ సిరీస్‌లో నాలుగోతరం మొబైల్ కోసం టెక్ ప్రియులు చాలాకాలంగా ఎదురు చూస్తున్నారు. రెగ్యులర్ మోడళ్ల కంటే అందుబాటులో ధర ఉండడమే దీనికి కారణం. అయితే త్వరలోనే ఆపిల్ నుంచి కొత్త ప్రొడక్ట్ మార్కెట్లోకి లాంచ్ అవ్వడానికి సిద్ధమవుతోంది. ఈ విషయాన్ని ఆపిల్ సిఇఒ టిమ్ కుక్ 'ఎక్స్' వేదికగా స్వయంగా వెల్లడించారు. ఫిబ్రవరి 19న ఆపిల్ నుంచి ఎస్4 మార్కెట్లోకి ఎంట్రీ ఇవ్వనున్నట్లు టిమ్‌కుక్ తెలిపారు. వెండి వర్ణంలో మెరిసిపోతున్న ఆపిల్ లోగోను షేర్ చేశారు. ఏ ప్రొడక్ట్‌ను తీసుకురానున్నారనే విషయాన్ని మాత్రం వెల్లడించనప్పటికీ, ఆపిల్ తన నాలుగోతరం ఎస్ఇ మోడల్‌ను తీసుకురానున్నట్లు మార్కెట్లో చాలాకాలంగా రూమర్స్ ఉన్నాయి. 'మా ఫ్యామిలీలోకి మరో కొత్త మెంబర్ రాబోతున్నారు' అని ఆయన పేర్కొనడం బట్టి ఎస్4అయి ఉంటుందని టెక్ వర్గాలు చెబుతున్నాయి. ఆపిల్ ఐఫోన్లలో ఎస్ఇ సిరీస్‌లకు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది.




2022లో చివరగా ఆపిల్ తన ఎస్ఇ మొబైల్‌ను తీసుకొచ్చింది. దాదాపు మూడేళ్ల తర్వాత ఎస్ఇ సిరీస్‌లో కొత్త ఫోన్ వస్తుండడం విశేషం. ఐఫోన్ 14 తరహాలోనే హోమ్ బటన్, టచ్‌ఐడీలేకుండా, ఫేస్ ఐడీ ఫీచర్‌తో ఈ ఫోన్‌ను తీసుకొచ్చే అవకాశంఉందని టెక్ నిపుణులు అంచనా. ఆపిల్ ఇంటెలిజెన్స్, యుఎస్‌బి టైప్-సి పోర్ట్, చిప్‌సెట్‌తోవచ్చే అవకాశముంది. బేస్‌వేరియంట్ ధర రూ.43,900గా ఉండేఅవకాశముంది.

# వాణిజ్యం

## టారిఫ్ భయాలతో సెన్సెక్స్, నిఫ్టీ డౌన్

**ముంబై, ఫిబ్రవరి 14:** దేశీయ స్టాక్ మార్కెట్లు మరోసారి నష్టాల్లో ముగిసాయి. భారత్ సహా ఇతర దేశాలపై రెసిప్రోకల్ టారిఫ్‌లను విధిస్తారనే నిర్ణయాన్ని ట్రంప్ సమర్థించుకోవడం మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపింది. దీంతో వాణిజ్య యుద్ధ భయాల నేపథ్యంలో సూచీలు భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. ఓ దశలో దాదాపు 700 పాయింట్ల మేర నష్టపోగా, నిఫ్టీ కూడా 22,774.85 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 199 పాయింట్లు నష్టపోయి 75,939.21 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 102.15 పాయింట్ల నష్టంతో 22,929.25 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.86.84 వద్ద నిలిచింది. అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎన్‌టిపిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. నెస్లే ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 75.44 డాలర్ల వద్ద కొనసాగింది. భారత్ మిత్ర దేశమైనా పరస్పర పన్నుల విషయంలో వెనక్కి తగ్గబోనని ట్రంప్ సున్నితంగా తేల్చి చెప్పారు. భారత్ సహా ఇతర దేశాలపై పరస్పర పన్నులు తప్పవని ఆయన చేసిన వ్యాఖ్యలు మార్కెట్లపై గట్టి ప్రభావమే చూపాయి. అటు విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు విక్రయాలు కొనసాగుతుండడం మార్కెట్ల పతనానికి కారణమవుతున్నాయి. డాలర్ విలువ, అమెరికా బాండ్ రాబడులు తగ్గితేనే ఈ విక్రయాలు తగ్గే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.



# మార్కెట్లో టాప్ 10 కార్లు ఇవే..

**ముంబై, ఫిబ్రవరి 14:** దేశంలో ఎస్‌యూవీలను కొనుగోలు చేసే వారి సంఖ్య నిరంతరం పెరుగుతోంది. వినియోగదారులు హ్యాచ్‌బ్యాక్ కార్ల ధరకే మెరుగైన ఎస్‌యూవీలు అందుబాటులో ఉంటున్నాయి. ముఖ్యంగా ఎస్‌యూవీలు ఇచ్చే మైలేజ్ కారణంగా వాటి కొనుగోలుకు కొనుగోలుదారులు ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా టాటా మోటార్స్, హ్యుందాయ్, మారుతి సుజుకి, మహీంద్రా అండ్ మహీంద్రా, కియా, టయోటా వంటి అనేక కంపెనీలు నాలుగు మీటర్ల కంటే చిన్న కాంపాక్ట్ ఎస్‌యూవీలను లాంచ్ చేస్తున్నారు. మీరు కొత్త ఎస్‌యూవీ కొనుగోలుకు రూ.8 లక్షల బడ్జెట్ సెట్ చేసుకుంటే మార్కెట్‌లో అందుబాటులో ఉన్న మంచి కార్లపై ఓ లుక్కేద్దాం. టాటా మోటార్స్ మినీ ఎస్‌యూవీ పంచ్ గత సంవత్సరం బెస్ట్ సెల్లింగ్ కారుగా నిలిచింది. టాటా పంచ్ కేవలం రూ.6 లక్షలు (ఎక్స్ షోరూమ్). ఈ కారు మైలేజ్ కూడా లీటర్‌కు దాదాపు 20.09 కి.మీ.గా ఉంటుంది. హ్యుందాయ్ మోటార్ ఇండియాకు సంబంధించిన చౌకైన ఎస్‌యూవీ ఎక్స్‌టర్ ప్రస్తుతం రూ.6.20 లక్షల (ఎక్స్ షోరూమ్)కే కొనుగోలుకు అందుబాటులో ఉంది. ఈ కారు లీటరుకు 19.4 కిలోమీటర్ల మైలేజీని అందిస్తుంది. కియా ఇండియా ఎస్‌యూవీ విభాగంలో అత్యంత ప్రజాదరణ పొందింది. కియా రిలీజ్ చేసిన సోనెట్ ప్రస్తుతం రూ.8 లక్షలు (ఎక్స్ షోరూమ్) నుంచి అందుబాటులో ఉంటుంది. ఈ కారు లీటరుకు 18.4 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. దేశంలోని ఎస్‌యూవీల ప్రియుల ఫస్ట్ ఆప్షన్ టాటా నెక్సాన్. ఈ కారు ప్రారంభ ధర కేవలం రూ.8 లక్షలుగా ఉంది. అలాగే ఈ కారు లీటరుకు 17.44 కిలోమీటర్ల మైలేజీని అందిస్తుంది. స్కోడా ఆటో ఇండియా ఇటీవలే సబ్ ఫోర్ మీటర్ కాంపాక్ట్ ఎస్‌యూవీ కైలోక్‌ను లాంచ్ చేసింది. ఈ కారు ధర రూ.7.89 లక్షలు (ఎక్స్ షోరూమ్), అలాగే మైలేజ్ లీటర్‌కు 19.68 కి.మీ ఇస్తుంది. మహీంద్రా అండ్ మహీంద్రాకు సంబంధించిన చౌకైన ఎస్‌యూవీ 3 ఎక్స్ఓ ధర రూ.7.99 లక్షలుగా ఉంటుంది. ఈ కారు లీటరుకు 18.89 కి.మీ. మైలేజీని అందిస్తుంది. మారుతి సుజుకి ఫ్రాంక్స్ ఇటీవలి నెలల్లో బాగా అమ్ముడవుతున్న కార్లల్లో ఒకటిగా ఉంటుంది. ఈ కారు అద్భుతమైన లుక్స్, అద్భుతమైన ఫీచర్లు. ఫ్రాంక్స్ ఎక్స్ షోరూమ్ ధర రూ.7.52 లక్షల నుంచి అందుబాటులో ఉంది. ఈ కారు లీటరుకు 21.79 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. భారత దేశంలో విక్రయిస్తున్న నిస్సాన్ ఎస్‌యూవీ మాగ్నైట్ తక్కువ ధరకు మంచి మైలేజీతో వస్తుంది. నిస్సాన్ మాగ్నైట్ ఎక్స్ షోరూమ్ ధర రూ. రూ. 6.12 లక్షల నుండి ప్రారంభం అవతుంది. ఈ కారు లీటరుకు 19.4 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. టయోటా కిర్లోస్కర్ మోటార్ ఇండియాకు సంబంధించిన చౌకైన ఎస్‌యూవీ అర్బన్ క్రూయిజర్ టైగర్ ప్రస్తుతం భారతదేశంలో రూ. 7.74 లక్షలకు అందుబాటులో ఉంటుంది. ఈ కారు లీటర్‌కు 21.7 కి.మీ. మైలేజీని అందిస్తుంది. రెనాల్ట్ ఇండియాకు సంబంధించిన ప్రసిద్ధ కాంపాక్ట్ ఎస్‌యూవీ కిగర్ ప్రస్తుతం రూ.6 లక్షల నుంచి ప్రారంభం అవుతుంది. ఈ కారు లీటరుకు 19.17 కి.మీ మైలేజ్ అందిస్తుంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.